SEP 2020 cover:SEP 2020 cover.qxd 9/8/2020 2:25 PM Page 1

లోక్‌సత్తా ఉద్యమ సంస్థ మాస పత్రిక

# జనబలం

ప్రజలే ప్రభువులు

సెప్టెంబర్ 2020 రూ.10/-



## పీహెచ్‌సీల నుంచి ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థకి మళ్లటం మేలు

## విద్యకి వివేకవంతమైన రోడ్‌మ్యాప్




JANAAGRAHA
JANAAGRAHA CENTRE FOR CITIZENSHIP & DEMOCRACY

FDR FOUNDATION FOR DEMOCRATIC REFORMS

## భారతీయ నగరాల్లో ప్రత్యేక వ్యవస్థకు ప్రతిపాదనలు

ఎఫ్‌డీఆర్ వెబినార్ సిరీస్

4 PM IST/6:30 AM EDT

SATURDAY, 11th JULY 2020

**Yamini Aiyar**



President and Chief Executive, Center for Policy Research

**Dr. Junaid Kamal Ahmad**



India Country Director, World Bank

**Dr. Jayaprakash Narayan**



Founder and General Secretary, Foundation for Democratic Reforms

**Swati Ramanathan**



Co-founder, Jana GROUP


**Ramesh Ramanathan**



Co-founder, Jana GROUP

FDR_INDIA
www.fdrindia.org
foundationfordemocraticreforms
Foundation for Democratic Reforms

SEP 2020 cover:SEP 2020 cover.qxd 9/8/2020 2:25 PM Page 2



SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 1

ప్రజలే ప్రభువులు

# జనబలం

లోక్‌సత్తా ఉద్యమ సంస్థ మాసపత్రిక


సంపుటి 23 సంచిక 9

సెప్టెంబర్ 2020

సంపాదకవర్గం

బండారు రామ్మోహనరావు

శిరమని నరేష్

వర్కింగ్ ఎడిటర్

దూసనపూడి సోమసుందర్


## జనబలం చందా రుసుము వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 100.00 |
| మూడు సంవత్సరాలకు చందా | రూ. 290.00 |
| ఐదు సంవత్సరాలకు చందా | రూ. 475.00 |
| జీవితకాలపు చందా | రూ. 1200.00 |

*జనబలంలో ప్రచురితమవుతున్న వ్యాసాలలో రచయిత(త్రు)లు వెలిబుచ్చే అభిప్రాయాలు కేవలం వారి సొంతం. జనబలం సంపాదకవర్గం ఆ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నట్టు కాదు.*

## చందాదారులకు విజ్ఞప్తి

చాలా మంది చందా గడువు ముగిసినా జనబలం పత్రికను మీకు ప్రతీనెలా పంపుతున్నాము.అట్టివారు తప్పక తమ చందాను వెంటనే పునరుద్ధరించుకోగోరుతున్నాము. చందా డబ్బును Foundation for democratic reforms పేరున జనబలం కార్యాలయంనకు పంపగలరు.

## లోపలి పేజీల్లో...


06 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పద్ధతి నుంచి ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థలోకి మళ్లటం మేలు

15 కీలక సంధిదశలో విద్యకు వివేకవంతమైన రోడ్‌మ్యాప్: జేపీ

31 10లక్షల జనాభా దాటిన భారతీయ నగరాల్లో ప్రత్యేక వ్యవస్థకు ప్రతిపాదనలు



కార్యాలయ చిరునామా : తులిప్స్ అపార్ట్‌మెంట్స్ 6-3-655, ప్లాట్ నెం 407, సివిల్ సప్లయిస్ ఆఫీస్ వెనుక, సోమాజిగూడ, హైదరాబాద్-500 082 ఫోన్: 040-23310288

Email: janabalam.loksatta@gmail.com, loksattaudyamasamstha@gmail.com

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 2



## కార్టూన్ కార్నర్








## జనబలంలో ప్రకటన రేట్లు

| | |
|---|---|
| **కలర్‌పేజీ:** | **10,000** |
| **ఇన్‌సైడ్‌పేజీ బ్లాక్ అండ్ వైట్ :** | **5,000** |
| **ఫుల్‌పేజీ బ్లాక్ అండ్ వైట్ :** | **2,000** |
| **సగం పేజీ బ్లాక్ అండ్ వైట్:** | **1,000** |

ప్రకటన రుసుము, ప్రకటనకు సంబంధించిన ఫోటోలు, సమాచారం ప్రతినెలా 20వ తేదీ లోపుగా మాకు అందేలా పంపించగలరు. చందా మొత్తాలను, ప్రకటనల ధర మొత్తాలను చెక్కుగాని, డి.డి. ద్వారా గాని FOUNDATION FOR DEMOCRATIC REFORMS పేర పంపవచ్చును. NEFT సౌకర్యము ద్వారా పంపదలచినవారు SBI PUNJAGUTTA BRANCHలోని SB A/C. No. 52086568057కి IFSC CODE No. SBIN0020072కు పంపి, Transaction I.D. No. మరియు తారీఖు తప్పనిసరిగా తెలియజేయవలెను. నగదు రూపంలో చెల్లించదలచిన వారు లోక్‌సత్తా సంస్థ కేంద్ర కార్యాలయంలో ఇచ్చి రశీదు పొందవలెను

**చిరునామా: సంపాదకుడు, జనబలం, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ మాసపత్రిక,**
*తులిప్స్ అపార్ట్‌మెంట్స్, 6-3-655, ఫ్లాట్ నెం 407, సివిల్ సప్లయిస్ ఆఫీస్ వెనుక,*
*సోమాజిగూడ, హైదరాబాద్-500 082*



SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 3



సంపాదకీయం

# దైవఘటన కాదు! సర్వం స్వయంకృతం!

వర్తమాన ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక జీడీపీ మైనస్ 23.9గా నమోదయినట్లు కేంద్ర గణాంకాల సంస్థ ప్రకటించింది. వాస్తవానికి మైనస్ వృద్ధిరేటు 30 శాతం వరకూ ఉంటుందంటూ పలు రేటింగ్ సంస్థలు పేర్కొంటూ వచ్చాయి. జీడీపీ వృద్ధి రేటు భారీగా పతనం కావడాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 'దైవఘటన'గా అభివర్ణించారు. కరోనా కారణంగా ఏప్రిల్, మే, జూన్ నెలల్లో లాక్‌డౌన్ విధించడంతో జీడీపీ వృద్ధిరేటు తిరోగమించినట్టు ఆమె పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలు అభివృద్ధి చెందిన దేశాలలో కూడా జీడీపీ వృద్ధిరేటు ప్రతికూలంగా నమోదైన సంగతిని ఆమె ఉదహరించారు. ఇరవై లక్షల కోట్లు ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించినప్పటికీ భారతీయ ఆర్థిక వ్యవస్థ ఏమాత్రం కోలుకోలేదన్న వాస్తవాన్ని ఆర్థికమంత్రి ఇంకా గుర్తించలేదు.

కరోనాను దైవఘటనగా ఆర్థికమంత్రి చెప్పినప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలకు కేవలం కరోనాయే కారణమని చెప్పి ఆమె తప్పించుకోజాలరు. వరుసగా ఎనిమిది త్రైమాసికాల గణాంకాలను పరిశీలిస్తే వృద్ధిరేటు పతనమవుతూ వస్తుండటం కన్పిస్తూనే ఉంది. గత రెండేళ్లలో జీడీపీ 7.04 శాతం నుంచి 6.12 శాతానికి, ఆ తర్వాత 5.02 శాతానికి, 3.6 శాతానికి దిగజారడం కంటి ముందు కనిపిస్తూనే ఉంది. ఆర్థికవ్యవస్థ మాంద్యం బారిన పడటానికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత ఆర్థిక చర్యలే కారణం! 2016 నవంబరులో ప్రకటించిన పెద్దనోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థ వెన్నుముకను విరిచేసింది. ఆతర్వాత 'ఒకే దేశం-ఒకే పన్ను' పేరుతో అమలు చేసిన జీఎస్‌టీ పుణ్యాన వ్యాపార, వాణిజ్య రంగాలు కుదేలయిపోయాయి. సహకార సమాఖ్య విధానం వంటి వినసొంపైన మాటలు చెప్పిన నరేంద్రమోదీ ప్రభుత్వం రాష్ట్రాల నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసిన జీఎస్‌టీ సొమ్ము నుంచి రాష్ట్రాల వాటా చెల్లించడానికి మీనమేషాలు లెక్కిస్తున్నది.

కరోనా నేపథ్యంలో తమకు రావలసిన 3 లక్షల కోట్ల రూపాయల రాబడిలో కేవలం 65 వేల కోట్ల రూపాయలు మాత్రమే వసూలయ్యాయని అందువల్ల రాష్ట్రాల వాటాను చెల్లించలేమంటూ ఆర్థికమంత్రి చేతులెత్తేసారు. కరోనా నియంత్రణా చర్యల బాధ్యతలను రాష్ట్రాలపై వదిలేసిన కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేమంటూ తప్పించుకోచూడటంతో రాష్ట్ర ప్రభుత్వాలకు దిక్కు తోచడం లేదు. జీఎస్‌టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం పన్నుల నియంతృత్వాన్ని తెచ్చిపెట్టిందన్న విమర్శ నిజమేనని ఇప్పుడు రుజువయ్యింది. నాలుగు గంటల వ్యవధి ఇచ్చి ప్రకటించిన లాక్‌డౌన్ సామాన్య ప్రజల జీవితాన్ని అతలాకుతం చేసింది. వలస కూలీల బతుకు దుర్భరం అయ్యింది. అన్ని జీవన రంగాలు కుదేలయ్యాయి. దేశంలో సుమారు 12 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి కోల్పోయారు. నెలవారీ వేతనాలు పొందే 1 కోటీ 20 లక్షల మంది వేతన జీవులు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో నిరుద్యోగిత గత 45 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత తీవ్ర స్థాయికి చేరుకున్నది. తాజాఘార్థిక గణాంకాలు చూస్తే తయారీ రంగం వృద్ధి రేటులో 40శాతం క్షీణత నమోదయ్యింది. నిర్మాణరంగం వృద్ధి రేటులో క్షీణత 50 శాతం నమోదయ్యింది. కమ్యూనికేషన్లు రవాణా, హొటళ్లు వంటి వ్యాపారాల్లో 47శాతం క్షీతణ నమోదయ్యింది.

వ్యవసాయరంగంలో వృద్ధిరేటు గుడ్డిలో మెల్ల మాదిరిగా 4 శాతం మెరుగుదల నమోదు చేసింది. పట్టణాల నుండి వలస కూలీలు పెద్ద ఎత్తున స్వగ్రామాలకు తరలి రావడం వల్ల వారి శ్రమ వ్యవసాయ రంగంలో ఎంతో కొంత ప్రవేశించడం వల్ల ఆ మాత్రపు వృద్ధి నమోదయినట్లు భావించవచ్చు. బ్యాంకింగు రంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బడా కార్పొరేటు సంస్థల రుణమాఫీలకు తోడు నిరర్థక ఆస్తుల పెరుగుదల బ్యాంకింగు రంగ సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసాయి. ప్రభుత్వం తగినంత మద్దతు ఇవ్వని పక్షంలో బ్యాంకులు తమ కార్యకలాపాలను కొనసాగించడం కష్టం అయిపోతోంది. పరిశ్రమలు, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు పనిచేస్తే తప్ప ఉపాధి లభించదు. ప్రస్తుత ఆర్థిక మాంద్యం నుండి గట్టెక్కడానికి మార్కెట్‌లో కదలిక రావాల్సి ఉంది. ప్రజలకు ఉపాధి లభించాలి. ప్రజల చేతుల్లోకి నగదు రావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. మార్కెట్‌లో సరుకులు అమ్ముడుకావాలి. అందుకోసం ఏదో ఒక రూపంలో ప్రజల చేతుల్లోకి డబ్బులు వెళ్లే మార్గం చూడాలి. ఆర్థికమంత్రి ప్రకటించిన 20 లక్షల కోట్ల ప్యాకేజీ ద్వారా ప్రజలకు అందిన నగదు సహాయం శూన్యం! రుణ సర్దుబాటు, కొత్త రుణాలకు పరిమితుల సడలింపు వంటి వాటి వల్ల ప్రజలకు అవసరమైన తక్షణ ఉపశమనం ఏమీ లభించలేదు.

ప్రజలకు పౌష్టికాహారం అందించాలంటూ ఉద్బోధ చేసిన ప్రధానమంత్రి గోదాములు తెరిపించి ఆహార ధాన్యాలను విచ్చలవిడిగా దేశంలోని అన్నికుటుంబాలకు అందే ఏర్పాటు చేయాలన్న ఆర్థికవేత్తల సూచనలను పట్టించుకోవడం లేదు. దేశం కరోనా బారినుండి ఎప్పటికి విముక్తి చెందుతుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. 'దైవ ఘటన'పై నిందమోపి మానవ తప్పిదాల నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తే ప్రయోజనం లేదు. మోదీ ప్రభుత్వం విపత్తు ఎదురైన ప్రతిసారీ ప్రచార జిమ్మిక్కులతో పొద్దు పుచ్చడం అలవాటు చేసుకున్నది.

దేశంలో అంతా సవ్యంగానే ఉందన్నట్టుగా నరేంద్రమోదీ ప్రచారదృశ్యాలు నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయి. విషయం వీక్‌గా ఉన్నప్పుడే ప్రచారం పీక్‌కి వెళ్తుందంటూ ప్రధానమంత్రిని ఎద్దేవా చేస్తూ వచ్చిన ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. అలాగే ప్రధానమంత్రి మన్‌కీబాత్‌కి లక్షల కొద్దీ డిస్‌లైక్‌లు నమోదయ్యాయి. ప్రచార వ్యూహంతో ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దలేమన్న సత్యాన్ని పాలకులు గుర్తించాలి.

డి. సోమసుందర్

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 4



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పద్ధతి నుంచి ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థలోకి మళ్లటం మేలు

**బండారు రామ్మోహనరావు, 98660 74027**

"మన వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కరోనా చాటిచెప్పింది"

**ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

"నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ని ఈరోజు ప్రారంభిస్తున్నాం. ఇందులో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి భారతీయునికీ ఒక ఆరోగ్య గుర్తింపు సంఖ్యను ఇస్తాం. ఇది ఆరోగ్య ఖాతాలా పనిచేస్తుంది. ఆరోగ్య పరీక్షలు, జబ్బులు, ఏ డాక్టర్ దగ్గరకు ఎప్పుడు వెళ్లారు, ఏ మందు ఇచ్చారు, ఏ రిపోర్టు వచ్చింది అనే వివరాలన్నీ ఇందులోనే నిక్షిప్తమైపోతాయి"

**74వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై చేసిన ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

"కరోనా అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని, దేశంలో వైద్య సదుపాయాలను పెంచే విషయమై దృష్టి పెట్టాలి. వైద్య రంగంలో భవిష్యత్ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో దూరదృష్టితో ఆలోచించాలి. సమగ్ర వైద్య సదుపాయాల కోసం ప్రణాళిక వేయాలి. కేంద్రం, రాష్ట్రాలు కలిసి అమలు చేయాలి. కరోనా వైరస్ లాంటివి భవిష్యత్‌లో కూడా వచ్చే అవకాశముంది. వైద్యరంగంలో ఏ విపత్కర పరిస్థితి తలెత్తినా సరే తట్టుకునేలా మనం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి".

**కొవిడ్‌పై ప్రధానమంత్రితో సమీక్షా సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్**

మన ప్రజారోగ్య వ్యవస్థ వైఫల్యాల్ని కొవిడ్-19 కించిత్తు కూడా మొహమాటం లేకుండా బట్టబయలు చేయటంతో జాతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ అత్యున్నత బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవాళ్లు లోపాల్ని అంగీకరించి దిద్దుబాటుకు ఉపక్రమించక తప్పని పరిస్థితి.

అయితే మార్పు పేరుతో ఇప్పుడున్న ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి వాటి చుట్టూనే ఖర్చును పెంచితే లాభం లేదు. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ వంటి వాటిని ఆరోగ్య రంగ విప్లవాలుగా చూపించే ధోరణీ సరికాదు. సరైన పునాది లేకపోవటం మన ప్రజారోగ్య వ్యవస్థలో ఉన్న పెద్దవైఫల్యం. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చులో కూడా ఎక్కువ భాగం వృధాగా, ప్రజలు అనారోగ్య సమస్యలతో పేదరికంలో కూరుకుపోయే రీతిలోనే ఉంది. ప్రభుత్వ వ్యయం సవ్యంగా ఉన్నచోట రూపాయికి నాలుగు రూపాయల ప్రయోజనం ప్రజలకు కలుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్యాన్ని బాగుచేయటం ఈవేళ మన విధాననిర్ణేతల ముందున్న అత్యంత ప్రాధాన్యాంశం.

మన ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థే బాగుంటే కరోనా సందర్భంలో మన నేతలకు మరీ కాపీనచౌర్యం జరిగేది కాదు. ప్రజలకు చాలా కష్టాలు, ఖర్చులు తప్పేవి.

ప్రజారోగ్యానికి పునాది అయిన ప్రాథమిక ఆరోగ్యం బాగుపడాలంటే ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్ని ప్రక్షాళన చేసి వాటిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని పెట్టాలనేది చాలామంది డిమాండ్. పూర్వం అయితే ఈ డిమాండ్ హేతుబద్ధంగానే ఉండేది. కానీ గతానుభవాల్ని, ఆ ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో ఇప్పుడున్న అభిప్రాయాల్ని పరిగణలోకి తీసుకుంటే.. వీటిని బాగుచేయటానికి నిధుల్ని వెచ్చించటమంటే కాలయాపన చేయటం, ప్రజాధనాన్ని వృధా చేయటం. వీటిని బాగుచేయటంతో మొదలుపెట్టి ప్రక్షాళన చేసేందుకు ఆరోగ్య రంగానికి 5 శాతమో, 10 శాతమో ఇవ్వాలని అడగటానికి మన భావప్రకటనా స్వేచ్ఛ ఉంది. కానీ మన దేశం ఉన్న పరిస్థితుల్లో 130 కోట్ల జనాభాకు వారి జేబులపై భారం లేని వైద్యసేవలు అందించటానికి మాత్రం ఈ డిమాండ్లు ఉపయోగపడవు. జాతీయాదాయంలో ఇప్పుడు చేస్తున్న 1.3 శాతం ఖర్చును 2 శాతానికి పెంచమని అడగటం ఆచరణ సాధ్యమైన, ప్రయోజనకరమైన డిమాండ్. ఇంత పరిమిత వనరులున్నప్పుడు, వెచ్చించే ప్రతి రూపాయికీ ఫలితాలు కనిపించాలి. అందుకే ప్రాథమిక స్థాయి ఆరోగ్య కేంద్రాలకు భవనాలు కట్టటం, రంగులు వేయటం వంటి పనులకు డబ్బు వృధా చేయకుండా, ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టటం

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 5




మేలు.

ఈ ప్రతిపాదనలో ఫస్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌గా ప్రతి కుటుంబానికీ ఓ డాక్టర్ (జనరల్ ఫిజీషియన్) ఉంటారు. అంటే ఫ్యామిలీ డాక్టరన్న మాట. ఇప్పటిదాకా ప్రజలకు చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చినా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఫస్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కావటం లేదు. సాధారణ జ్వరమొస్తే జనం నేరుగా జిల్లా ఆస్పత్రికి పరిగెడుతున్నారు. వ్యాధి తీరు, నివారణ తదితర అంశాల మీద అవగాహన కలిగిస్తూ వారికి చికిత్స చేసే ఫ్యామిలీ డాక్టర్ ఉంటే వారిలో స్థానిక వైద్యం మీదే విశ్వాసం పెరుగుతుంది. కరోనాలాంటి అంటువ్యాధులు ప్రబలినప్పుడు కూడా త్వరగా కట్టడి చేయటం సాధ్యమవుతుంది. ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ వల్ల ప్రైవేటు వైద్యం కోసం లక్షలు ఖర్చు చేయాల్సిన అవసరం కూడా తప్పుతుంది. ప్రైవేటుకు డిమాండ్ తగ్గుతుందనే అంచనాతోనే ఎంతో మంచి మనసున్న ప్రముఖ వైద్యులు కూడా కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేస్తుండటం వల్ల ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థను బహిరంగంగా సమర్థించటం లేదు. వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారు.

ఇటీవల కరోనా నేపథ్యంలో ప్రజల్లో, రాజకీయ వ్యవస్థలో అవగాహన పెంచేందుకు పలు మీడియా కార్యక్రమాల్లో పాల్గొన్న లోక్‌సత్తా జేపీ ఓ టీవీ ఛానెల్‌లో ఫ్యామిలీ డాక్టర్ ఏర్పాటు పునాదిగా ప్రజలపై ఆర్థిక భారంలేని ప్రజారోగ్య వ్యవస్థ నమూనా గురించి చెబితే.. ఆ చర్చలో పాల్గొన్న ఓ వైద్య ప్రముఖురాలు నిరుత్సాహ పరిచే ప్రయత్నం చేశారు. మన దేశంలో చిన్నపాటి కడుపు నొప్పి వస్తే నాగేశ్వర్ రెడ్డి లాంటి ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ స్పెషలిస్టు దగ్గరికి వెళ్లానుకుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో జనరల్ ఫిజీషియన్‌తో ఫ్యామిలీ డాక్టర్ ఏర్పాటు ఫలితమివ్వదని ఆమె నసిగారు. అమెరికా తరహాలో ఖర్చు ఎక్కువ, ఆరోగ్యం తక్కువ ఉండే ఇన్సూరెన్స్ నమూనా వైపు ఆమె మొగ్గు ఉంది. ఆమేమీ సాధారణ వైద్యురాలు కాదు. 'పద్మ' పురస్కార గ్రహీత. వ్యక్తిగతంగా కూడా సొంత డబ్బుతో సమాజ సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తుంటారు. కానీ ఆమె కార్పొరేట్ వైద్యంలో పనిచేస్తుండటం వల్ల, తమ వ్యాపార ప్రయోజనాలకు నష్టం కాబట్టి ప్రజారోగ్య వ్యవస్థలో సంస్కరణలకు సుముఖత వ్యక్తం చేయలేకపోయారు. వైద్య వృత్తి, సమాజం గురించి క్రియాశీల అవగాహన ఉన్న అలాంటి వైద్యురాలికే సమగ్ర ప్రజారోగ్య వ్యవస్థ పట్ల ఆసక్తి లేదంటే, ఇక ఒక సాధారణ వైద్య ప్రొఫెషనల్ ఎందుకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య విధానాన్ని ప్రక్షాళన చేయాలని కోరుకుంటాడు? ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించాలన్న బాధ్యతను విస్మరించి, సేవాభావాన్ని కాకుండా వ్యాపారభావాన్ని ప్రోత్సహించే విధానాల్ని ప్రభుత్వమే అవలంబించటం వల్ల మన ప్రజారోగ్య వ్యవస్థ ప్రజావ్యతిరేకంగా తయారైంది. ఆ టీవీ చర్చను సమన్వయం చేసిన యాంకరమ్మ కొంతకాలం బ్రిటన్‌లో ఉన్నారని విన్నాను. బ్రిటన్‌లో ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ విజయాలపై కొంత అవగాహన ఉండటం వల్లో ఏమో జేపీ అభిప్రాయానికి ఆమె మాత్రం వెంటనే మద్దతు పలికారు.

బ్రిటన్ దాకా వెళ్లక్కర్లా. ఫ్యామిలీ డాక్టర్ విధానం మన తరతరాల జీవనశైలిలో కూడా భాగం. ఇందుకు ఉదాహరణగా తెలంగాణలోని మా ఊరు ప్రజ్ఞాపూర్ గురించే చెబుతా. మా ఊళ్లో మెరుగు రాజాలు, వారి తమ్ముడు మెరుగు నారాయణ అనే ఇద్దరు వైద్యులు ఉండేవారు. మా ఊరంతటికీ వారే వైద్యం చేసేవారు. మెరుగు రాజాలు గారైతే మొదట్లో ఊరంతా సైకిల్‌పై తిరిగి వైద్యం చేసేవారు. ఆ తర్వాత చిన్నపాటి క్లినిక్ నడిపారు.



ఆయన క్లినిక్‌లో కూర్చుంటే తమ్ముడు నారాయణ పొద్దున ఏడు గంటల నుంచి ఊరంతా తిరిగి వైద్యం చేసేవారు. ఆ తర్వాత ఆయన కొడుకు వైకుంఠం యాభై సంవత్సరాలు వైద్యం చేసి ఈ మధ్యనే కాలధర్మం చెందారు. వారి పిల్లలు ఇద్దరు ఇప్పటి ఆధునిక డాక్టర్లుగా మా ఊళ్లోనే ప్రాక్టీస్ చేస్తున్నారు. అలాగే మా చిన్నప్పుడు మా గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న పాములపర్తి గ్రామం నుండి నెలకోసారి లక్ష్మీపతి అనే ఆయుర్వేద వైద్యుడు వచ్చేవారు. మా ఇంటి చావిట్లో చిన్నపాటి క్లినిక్ తెరిచేవారు. ఆయన వచ్చే రోజు తెలుసుకుని పొలోమంటూ పేషెంట్లు వచ్చేవారు. ఆయన పేషెంట్ చేయి పట్టి నాడి చూసి ఆరోగ్య సమస్యలు ఎక్కడెక్కడ నుంచి వస్తున్నాయో వాళ్ల ముఖంలోకి సూటిగా చూస్తూ గమ్మత్తుగా అడిగేవారు. లక్షణాల్ని బట్టి రోగ నిర్ధారణ చేసి

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 6



మందులిచ్చేవారు. మరీ అత్యవసరమనుకున్నప్పుడు అల్లోపతి మందుల్ని కూడా ఉపయోగించేవారు. ఇక పెదనాన్న రామేశ్వరరావు గారు వైద్యులు కాదుగానీ, హోమియో పరిజ్ఞానాన్ని పెంచుకుని మందు లిస్తుండేవారు. ఈ రకంగా నాడి పట్టి, రోగితో సవిరంగా మాట్లాడి, రోగి చరిత్రను, లక్షణాల్ని బట్టి అల్లోపతి, ఆయుర్వేద, హోమియో సమ్మిళితంగా అందించే జనరల్ వైద్యంతోనే మా ఊళ్లో చాలామంది ఆరోగ్య సమస్యలు పరిష్కారమయ్యేవి. ఎప్పుడోగానీ పట్టణంలోని ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం వచ్చేది కాదు.

అలాగే సీఎల్ నరసింహారావు గారని అల్లోపతి డాక్టర్ మా పక్క గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మూడు నాలుగేళు పనిచేశారు. ఏవైనా దెబ్బలు తగిలినప్పుడు మా బాపూ మమ్మల్ని సైకిల్ మీద ఎక్కించుకుని అక్కడికి తీసుకెళ్తుండేవారు. పొరపాటున కూడా చెప్పరు. తన ముందు స్టూల్ మీద కూర్చునే పేషెంట్‌కు ఆయనిచ్చే ఉపన్యాసంలాంటి సలహా అక్కడ వెయిట్ చేసే మిగతా పేషెంట్లందరికీ పనికొచ్చేలా ఉంటుంది. అంతకుముందు చెప్పిన జాగ్రత్తలు పాటించని పేషెంట్లని చెడామడా తిడతారు. అంతలోనే సర్దుకుని తల్లిలా అనునయిస్తారు.

వ్యాధి నిర్ధారణ, ప్రాథమిక దశలో చికిత్స, మరోసారి వ్యాధి రాకుండా నివారణ.. ప్రాథమిక వైద్యానికి మూలమైన ఈ అంశాలన్నిటినీ ఏ మాత్రం భారం లేకుండా, వైద్యుడంటే దేవుడు అనిపించేలా చేసి చూపిన ఫ్యామిలీ డాక్టర్లు వీరు. కానీ మనం ఏం చేశాం? ఈ పద్ధతిని వదిలేసి ఒక జబ్బుకు పదిమంది డాక్టర్ల వద్దకు వెళ్తూ అప్పులు చేసి మరీ వైద్యం చేయించుకుంటున్నాం. ప్రభుత్వాలు మనకేదో చేస్తున్నట్లు

## లోక్‌సత్తా స్పెషాలిటీయే ఇది!

ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ పునాదిగా సర్కారీ దవాఖానాలను బలోపేతం చేస్తూ ప్రజలకు ఆర్థికభారంలేకుండా ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా ప్రతిపాదించిన ప్రజారోగ్య వ్యవస్థ నమూనాకు తొలుత పలు ప్రైవేటు, కార్పొరేట్ వైద్యుల నుంచే వ్యతిరేకత వచ్చింది. వారి ప్రయోజనాలకు అది విరుద్ధం కాబట్టి వ్యతిరేకించటాన్ని తప్పు పట్టలేం. కానీ దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించే విధానాన్ని ప్రభుత్వం తెస్తానంటే వారు మోకాలడ్డకుండా అనేక కార్పొరేట్ శక్తులను జేపీ ఒప్పించారు (ఆరోగ్య రంగంలో కార్పొరేట్లు అంతలా బలపడటానికి ప్రభుత్వాల విధానాలే కారణం). 2005లో జాతీయ ఆరోగ్య మిషన్ రూపకర్తగా జేపీ ప్రతిపాదించిన ప్రజారోగ్య విధానాన్ని స్థూలంగా దేశంలోని అనేకమంది వైద్య నిపుణులు, రాజకీయ నేతలు, పౌర సమాజ నేతలు, కార్పొరేట్లు అంగీకరించటం వెనుక చాలా కృషి ఉంది. ప్రైవేటు, కార్పొరేట్లకు – ప్రజలకు మధ్య ప్రజారోగ్యంలో ఉన్న విరుద్ధ ప్రయోజనాలను సమన్వయం చేయటంలో జేపీ విజయం సాధించారు. ఒకవైపు దోపిడీ లేకుండా కార్పొరేట్ల వృత్తి నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికత ప్రజలకు ఉపయోగపడేలా, మరోవైపు ఇందులోనే ప్రైవేటు, కార్పొరేట్లకు ప్రోత్సాహకాలుండేలా ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రజారోగ్య విధానాన్ని డిజైన్ చేశారు. నిజానికి లోక్‌సత్తా స్పెషాలిటీయే ఇది. "పరస్పర విరుద్ధ శక్తులను, ప్రయోజనాలనూ సమన్వయం చేయటం ద్వారా అంతిమంగా భారతదేశ ప్రయోజనాలను సాధించటం". లోక్‌సత్తా విధానాలతోపాటు ఈ రాజకీయ సామర్థ్యాన్ని కూడా ప్రభుత్వాలు ఉపయోగించుకోవాలి. ఒక్కసారి ప్రభుత్వం ఇలాంటి ప్రజారోగ్య వ్యవస్థ ఏర్పాటుకు చిత్తశుద్ధితో ముందుకొస్తే, ఇంకా నస పెడుతున్న ప్రైవేటు, కార్పొరేట్ శక్తులు కూడా స్వాగతిస్తాయి.

మా ప్రాంతంలోని మూడు నాలుగు తరాల ప్రజలకు ఆయన ఇప్పటికీ వైద్యం చేస్తున్నారు. మా అమ్మ, నాన్న, మేము, మా పిల్లలు, మా మనవడు మనవరాళ్లు.. ఇలా నాలుగు తరాలుగా ఆయన వైద్యం అందిస్తున్నారు. మా దగ్గర్నుంచి బదిలీ అయ్యాక పలు ఆస్పత్రుల్లో పనిచేసి చివరికి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్‌గా రిటైర్ అయ్యారు. ఇప్పటికీ 85 ఏళ్ల వయసులో ఆదివారం తప్ప పేషెంట్లను చూస్తుంటారు. ఎక్కువగా పరీక్షలు చేయించరు, మందులు రాయరు, 'నాడి' పట్టుకుని చెక్ చేసి తన లెటర్‌హెడ్‌పై ముత్యాల్లాంటి అక్షరాలతో, దూరందూరంగా, మనం చదివితే కూడా అర్థమయ్యేలా ఇంగ్లీషులో మందుల పేర్లు, తెలుగులో వాటిని వాడే విధానం రాస్తారు. తప్పనిసరిగా ఏవైనా పరీక్షలు రాయాల్సి వస్తే ఫలానా డయాగ్నోస్టిక్ సెంటర్‌కి పోవాలని నటిస్తూ ఇన్సూరెన్స్‌ల పేరుతో ప్రైవేటు, కార్పొరేట్ రంగాలకు ప్రజాధనాన్ని దోచిపెడుతున్నాయి. ఇందుకు ప్రైవేటు రంగాన్ని నిందించి ప్రయోజనం లేదు. వారు అంత ఖర్చుపెట్టి అధునాతన వైద్య పరికరాలతో వైద్యం చేస్తున్నప్పుడు వారి దృష్టి ఆదాయం మీదే ఉంటుంది. ప్రజలకు జేబులో నుంచి ఖర్చు లేకుండా నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించే విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేయటం లేదు, అలాంటి ఆరోగ్య విధానాన్ని తెస్తేనే ఓట్లు వేస్తామని ఎన్నికలప్పుడు మనమూ అడగటం లేదు. వెరసి కరోనాలాంటివి వచ్చినప్పుడు నివారించదగ్గ ఆరోగ్య సంక్షోభం. ఇప్పటికైనా అందరికీ ఆరోగ్యాన్ని అందించే ప్రజారోగ్య వ్యవస్థను తీసుకురావాలి, ఇందుకు ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థను పునాది చేయాలి.

ఓ పది మంది డాక్టర్ల ప్యానల్‌ను ఇచ్చి తమకు నచ్చిన

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 7



డాక్టర్‌ను తమ ఫ్యామిలీ ఆరోగ్య పరిరక్షణకు ఎంచుకునే అవకాశాన్ని ప్రజలకు ఇవ్వాలి. ఒక్కో పేషెంట్‌కు కొంత డబ్బు చొప్పున డాక్టర్లకు ప్రభుత్వం చెల్లించాలి. దీనివల్ల ప్రజలను ఆకట్టుకుని ఆదాయం పెంచుకునేందుకు నాణ్యమైన సేవలతో వైద్యులు పోటీ పడతారు. ఫ్యామిలీ డాక్టర్లు గ్రామాల్లోనే ఉండనక్కర్లేదు. పది కిలోమీటర్ల దూరంలో వెంటనే స్పందించేవిధంగా ఉంటే చాలు. 50,000 - 1,00,000 జనాభా గల చిన్న పట్టణాల్లోనైతే ఓ 10 మంది జనరల్ ఫిజీషియన్లు ఇలా ఫ్యామిలీ డాక్టర్లుగా అందుబాటులో ఉండే ఏర్పాటు చేయాలి. ఇందుకోసం చాలామేర ఇప్పుడున్న డాక్టర్లే సరిపోతారు. ఫ్యామిలీ డాక్టర్లు సూచిస్తేనే మెరుగైన వైద్యం కోసం ప్రజలు ద్వితీయ స్థాయి, తృతీయ స్థాయి వైద్యసేవలకు వెళ్లగలుగుతారు.

ప్రాథమిక స్థాయిలోని ఆరోగ్య కేంద్రాల చుట్టూ డబ్బు వెచ్చించే బదులు ఫ్యామిలీ డాక్టర్లుగా ఎంపికైన వారికే క్లినిక్‌లను నడుపుకునే బాధ్యతను అప్పగించటం మేలు.

జేపీతో పాటు సురాజ్య యాత్రలో భాగంగా కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నేను కూడా సందర్శించాను. వాటిలో కొన్నిచోట్ల మంచి ఫలితాలు వస్తున్నాయిగానీ, ఆ సంఖ్య తక్కువ. వాటి చుట్టూ మళ్లీ వ్యయం పెంచటం కన్నా ఫ్యామిలీ డాక్టర్ పద్ధతి ద్వారా మెరుగైన ఫలితాలను సాధించటం మేలు. ప్రాథమిక స్థాయి ఆరోగ్య కేంద్రాలను ఇప్పుడు చేస్తున్నట్లే టీకాలు వేయటం వంటి కార్యక్రమాలకు వాటిని వినియోగించుకోవచ్చు. పైస్థాయిలో మాత్రం బెడ్‌లకు కేటాయింపుల్ని పెంచుతూ ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయటం అవసరం.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంబులెన్సుల్ని విజువల్ ఎఫెక్ట్‌తో ప్రారంభిస్తూ, ఇవి ప్రజలకు మొదటి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌గా ఫ్యామిలీ డాక్టర్ ఫీలింగ్‌నిస్తాయని చెప్పుకొచ్చారు. 'పదవి నుంచి తప్పుకోండి, మీకు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న ఫీలింగ్‌నిస్తాం' అంటే ఒప్పుకుంటారా జగన్ గారూ. ఫ్యామిలీ డాక్టర్ విధానం సంపన్న దేశాల్లో ఉండే విధానమని కూడా జగన్ చెప్పారు. అదేదో భారీ నిధుల వ్యయంతో కూడిన వ్యవహారమన్నట్లు. అది కూడా పొరపాటు అభిప్రాయమే. ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థతో లోక్‌సత్తా ప్రతిపాదించిన సమగ్ర ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేయటానికి మొత్తం దేశవ్యాప్తంగా కేవలం రూ.47,000 కోట్లు ఖర్చవుతాయి. 1948లో రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్రంగా నష్టపోయిన తరుణంలో బ్రిటన్ ఈ విధానాన్ని అమలు చేసిందని మరువకండి. ప్రజాస్వామ్యమంటే ప్రతి బిడ్డకూ ఎదిగే సమానావకాశాలని, దేశాభివృద్ధికి మానవ వనరులు ముఖ్యమని మనం గుర్తిస్తే అందరికీ నాణ్యమైన ఆరోగ్యాన్ని, విద్యను అందించటానికి ఎంతో ప్రాధాన్యతతో వనరులను సమకూరుస్తాం. ఏపీ, తెలంగాణలో కావచ్చు, మొత్తం దేశంలో కావచ్చు.. ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థను ప్రాథమిక స్థాయిలో ప్రవేశపెట్టి అందరికీ నాణ్యమైన వైద్య ఆరోగ్య సేవల్ని ఆర్థికభారం లేకుండా అన్ని దశల్లో అందించటానికి అప్పులు కూడా తేనక్కర్లేదు. ఉన్న వనరుల్లోనే అద్భుతంగా చేయొచ్చు. కావలసిందల్లా.. ప్రజలు కూడా తమలాంటి వారేనని, వారికి సేవ చేయటమే తమ పదవుల పరమార్థమని పాలకులు భావించే ప్రజాస్వామిక సంస్కృతి.

అయితే మా ఊళ్లో, మా చిన్నప్పటి రోజుల్లో వైద్యం చేసిన వారిలో ఎక్కువమందిలా కాకుండా ఈ ఫ్యామిలీ డాక్టర్లు క్వాలిఫై అయివుంటారు. క్వాలిఫైడ్ ఫ్యామిలీ డాక్టర్లకు గ్రామాలలో సపోర్టుగా ఆర్ఎంపీలు వంటి పేర్లతో గుర్తింపు పొందిన అన్‌క్వాలిఫైడ్‌లను కొంత శిక్షణతో ఉపయోగించుకోవచ్చు.

2020 సంవత్సరాన్ని అంతర్జాతీయ నర్సుల, మిడ్‌వైఫ్‌ల సంవత్సరంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. కరోనా కష్టకాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లోని డాక్టర్లతోపాటు వీరు కూడా ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా ప్రజల ప్రాణాల కోసం తమ ప్రాణాల్ని పణంగా పెట్టి పోరాడారు. కానీ అనారోగ్యం వల్లో, ప్రసూతి కోసమో వీరికి వైద్యసేవలు అవసరమైతే ఎటువంటి వైద్య పథకాలూ వర్తించటం లేదు. తక్కువ జీతాల నుంచే బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. నర్సులు, ఇతర సిబ్బంది సేవలను కొంత మెరుగుపరిచి వారికి కూడా గౌరవప్రదమైన పారితోషికాన్నిస్తే, ప్రజలకు వైద్యసేవలు మెరుగవుతాయి.

ఏతావాతా ఒకప్పుడు చాలా గ్రామాల్లో సైతం ఉండే ఆరోగ్య వ్యవస్థనే ఇప్పుడు క్వాలిఫైడ్ ఫ్యామిలీ డాక్టర్లు, శాస్త్రీయ శిక్షణ పొందిన వైద్య సిబ్బందితో, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో, కొంతమందికే కాకుండా అందరికీ, అన్ని చోట్లా అందించాలని అడుగుతున్నాం. అప్పుడు నోటిఫికేషన్ల మీద నోటిఫికేషన్లు ఇచ్చినా ప్రభుత్వరంగంలో పనిచేయటానికి వైద్యులు ముందుకురాని ప్రస్తుత పరిస్థితి మారుతుంది. ఇందుకు లోక్‌సత్తా రూపొందించిన ప్రజారోగ్య వ్యవస్థ నమూనా ఎంతో అనువైనది. ద్వితీయ స్థాయి వైద్యంలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను, ప్రయివేటు భాగస్వామ్యాన్ని ఉపయోగించుకోవచ్చు.

ప్రాథమిక, ద్వితీయ, తృతీయ దశల్లో ఎక్కడ ఎలాంటి ఏర్పాట్లు ఉంటే ప్రభుత్వానికి తక్కువ బడ్జెట్‌తో ప్రజలందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతాయో వివరాలకు ప్రపంచ దేశాల అనుభవాలన్నిటినీ అధ్యయనం చేసి ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా రూపొందించిన ప్రజారోగ్య విధానం నమూనాను ఎఫ్‌డీఆర్‌ఇండియా వెబ్‌సైట్, సోషల్ మీడియా ఖాతాల్లో చూడవచ్చు. ఈ నమూనాను అమలు చేస్తే దేశవ్యాప్తంగా కోటికిపైగా ఉద్యోగాలు కూడా కొత్తగా వస్తాయి. ప్రభుత్వాలు ఈ విధానాన్ని అమలు చేసేదాకా ప్రజలు, పౌర సమాజ నేతలు, మీడియా పోరాటం చేయాలి. దీనికేమీ ఏళ్ల తరబడి ఆగనక్కర్లేదు. వెంటనే కొన్ని నెలల్లోనే ఈ ప్రజారోగ్య విధానం అమలు సాధ్యం.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 8



# పఠించాల్సింది.. ప్రాథమిక ఆరోగ్య మంత్రమే!

జబ్బు నయం చేసుకోవడానికి డబ్బు ఖర్చు చేయడం కంటే.. ఆ జబ్బు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అయినా వస్తే ప్రాథమిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వటం మేలనే ఆలోచనను ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్లాలని నీతిఆయోగ్ సైతం సూచించింది. ఉన్నతస్థాయి వైద్యానికి ప్రాముఖ్యతనిస్తూనే ఈపని చేయాలని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగానికి కేటాయిస్తున్న నిధులను పెంచాల్సిన అవసరముందని, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యానికి నిధుల కేటాయింపులను రెట్టింపు చేయాల్సుందని స్పష్టం చేసింది. ప్రాథమిక వైద్యంలో ప్రస్తుతమందిస్తున్న సేవల సంఖ్యను దాదాపు రెట్టింపు కంటే అధికంగా విస్తరించాలని నిర్దేశించింది. అధిక రక్తపోటు, గుండెపోటు, పక్షవాతం, మధుమేహం, క్యాన్సర్ తదితర జీవనశైలి వ్యాధుల నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. 2022 వరకూ అత్యంత ప్రాధాన్యాంశాల లక్ష్యాలు, ప్రస్తుత పరిస్థితి, సమస్యలను అధిగమించే మార్గాలను సూచిస్తూ 'నవీన భారత్ @ 75' పేరిట కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన వ్యూహపత్రంలో.. 'ప్రజారోగ్య నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్యం బలోపేతం'పై నీతి ఆయోగ్ చెప్పిన కొన్ని అంశాలు, చేసిన సిఫార్సులు:

● ఆరోగ్య సంరక్షణ కోసం చేస్తున్న మొత్తం ఖర్చులో నివారణ కోసం ఖర్చు చేస్తున్నది కేవలం 6.7% కాగా.. అనారోగ్యం పాలయ్యాక ఆస్పత్రుల్లో చికిత్స కోసం ఖర్చు పెట్టేది 51%. మిగిలింది ఔషధాలు, ఇతర ఔషధ పరికరాల కోసం ఖర్చు పెడుతున్నారు. వివిధ వ్యాధుల కారణంగా దాదాపు 55% మంది ప్రజలు అకాల మరణం చెందటమో.. మంచాన పడటమో జరుగుతోంది.

● వైద్యుల కొరతతోపాటు దేశం మొత్తం మీద ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో 13,659 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 3645 మంది రేడియోగ్రాఫర్ల కొరత నెలకొంది.

● ప్రైవేటు సహా ప్రభుత్వ వైద్యకళాశాలల్లో విద్యార్థులు నాసిరకమైన వైద్యశిక్షణ పొందుతున్నారు. వైద్యులు, నర్సుల నిష్పత్తిలో సమతుల్యత లేదు.

**ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ**

ఇటీవల కాలంలో భారత్ ప్రసూతి వైద్యం, మలేరియా వంటి కొన్ని రకాల అంటువ్యాధులపైనా దృష్టి పెడుతున్నా ఇంకా అంటువ్యాధుల మరణాలు కొనసాగుతున్నాయి.

**సిఫార్సులు:**

● ప్రజారోగ్యానికి జీడీపీలో కనీసం 2.5% కేటాయించాలి ● ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి. పౌష్టికాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం.. ప్రధానాంశాలుగా ఉండాలి ● జీవనశైలి వ్యాధులపై విజయం సాధించాలంటే ప్రాథమిక స్థాయి నుంచే నివారణ, అవగాహనపై దృష్టి కేంద్రీకరించాలి ● 20-30 లక్షల జనాభా ఉన్న ప్రతి జిల్లాలోనూ ఒక నర్సింగ్ కళాశాల నెలకొల్పాలి ● 2022-23 నాటికి కనీసం 50% ఆరోగ్య కేంద్రాల్లో, 70% సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, అన్ని జిల్లా ఆస్పత్రుల్లో ఆయుష్ వైద్యసేవలను అందుబాటులోకి తేవాలి ● పాఠశాల దశ నుంచే ఆరోగ్యసూత్రాల ఆచరణ ఉండేలా బోధన సాగాలి ● పొగాకు, మద్యం, సోడా, చక్కెర పానీయాలు తదితర పదార్థాలపై పన్ను పెంచాలి ● హెచ్‌డబ్ల్యూసీల్లో నిర్ధారణ పరీక్షల సంఖ్యను పెంచటంతోపాటు జీవనశైలి వ్యాధులకు సంబంధించిన వైద్యుల సంప్రదింపులు, పునరావాస చికిత్స, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఆఖరి దశలో ఇచ్చే పాలియేటివ్ కేర్ తదితర చికిత్సలను, అవసరమైన ఔషధాలను అందించాలి ● మారుతున్న వైద్యవిజ్ఞానానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సిబ్బందికి శిక్షణను అందించాలి ● ప్రాథమిక స్థాయి వైద్యం నుంచి జిల్లా స్థాయిలోని ఉన్నత వైద్యానికి మధ్య అనుసంధాన వ్యవస్థను పటిష్ఠం చేయాలి ● అన్ని స్థాయిల్లోనూ రోగి సమాచారాన్ని డిజిటలీకరించాలి ● హెచ్‌డబ్ల్యూసీల నిర్వహణకు అవసరమైన నిధులను కార్పొరేట్ సామాజిక బాధ్యత రూపంలో, ప్రవాసాంధ్రుల నుంచి కూడా స్వీకరించాలి ● మారుమూల ప్రాంతాల్లో గిరిజన, కోయ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో భాగంగా కొన్ని చోట్ల సంచార వైద్యశాలలను విస్తృతం చేయాలి ● ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ సర్టిఫికేషన్, షార్ట్ కోర్సులు, ఎక్స్ఛేంజి ప్రోగ్రాములు వంటివి ప్రవేశపెట్టి స్పెషలిస్టు, సూపర్ స్పెషలిస్టు విభాగాల్లో వైద్యులకు శిక్షణ ఇవ్వడాన్ని ప్రోత్సహించాలి ● కనీసం 40 శాతం జిల్లా ఆస్పత్రులను వైద్య కళాశాలలకు అనుబంధంగా కొనసాగించాలి ● విదేశాల్లో వైద్యవృత్తిని కొనసాగించాలనుకునే వైద్యులు మన దేశంలోనే వైద్యసేవలు అందించే విధంగా తగిన వాతావరణాన్ని కల్పించాలి.

"The right way to focus on medical care is prevention. But if prevention is medicalised, it is just being used as another opportunity for the sale. That seems to be a big worry. We will be wasting precious funds on pills rather than prevention. There hasn't been a strong tradition and culture of research in India. Funding, support and training of young researchers are lacking. Comparatively, China is making rapid investment in research"

**- Fiona Godlee, Editor in Chief of the British Medical Journal (BMJ)**

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 9



# ప్రజాకళాకారుడికి జేపీ నివాళి




తెలుగువారు గర్వించదగ్గ ప్రజాకళాకారుడు వంగపండు ప్రసాదరావు మృతి పట్ల లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాలకు అవసరమైన కొన్ని ఆచరణసాధ్య మౌలిక మార్పులపై ప్రజల్లో చైతన్యం తేవటంతోపాటు పార్టీలన్నిటినీ ఏకతాటిపై తెచ్చే లక్ష్యంతో పక్షపాత రాజకీయాలకతీతంగా లోక్‌సత్తా చేపట్టిన సురాజ్య ఉద్యమానికి వంగపండు తన గళాన్ని అందించారన్నారు. ఆ తర్వాత కూడా ఎప్పుడు అఖిలపక్ష సమావేశాల్ని నిర్వహించినా సామాజిక ఉద్యమకారునిగా హాజరై మద్దతిచ్చేవారన్నారు. జనంబాణీలోనే అద్భుత సృజన నిండిన తన పాటలు, ఆటలు, నాటకాలు లేవనెత్తిన వెనుకబాటుతనం, ఆర్థిక, కుల వివక్ష, దోపిడీ రాజకీయాలు వంటి దీర్ఘకాల సమస్యలకు లోక్‌సత్తా భావజాలం శాశ్వత పరిష్కారం చూపగలదని మనస్ఫూర్తిగా విశ్వసించారన్నారు. యువత తమ జీవితాల్ని చూసుకుంటూనే వంగపండు స్ఫూర్తితో సామాజిక నాయకులుగా ఎదగాలని జేపీ అన్నారు.

## లోక్‌సత్తా అందించిన పౌర సేవల బిల్లుకనుగుణంగా చట్టం చేయండి.. ప్రజలకు రోజువారీ అవినీతి నుంచి విముక్తి కలిగించండి: సీఎం జగన్‌కు లేఖ

లంచం తీసుకుంటూ పట్టుబడినవారిపై వేగంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టం ప్రవేశపెడతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రకటనను సూత్రప్రాయంగా స్వాగతిస్తున్నామని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు మాదాసు భానుప్రసాద్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు రోజువారీ సేవల్లో లంచాలు, వేధింపులు, జాప్యాలు లేకుండా ఉంటే అది చాలా పెద్ద మార్పునకు దారితీస్తుందని, కాలక్రమంలో రాజకీయ అవినీతిని కూడా నిరోధించే సానుకూల పరిస్థితులు నెలకొంటాయని అన్నారు. అందుకే అవినీతి అంతానికి కట్టుబడి ఉంటామని ఎన్నికల్లో గెలిచిన వెంటనే వైఎస్ జగన్ ప్రకటించినప్పుడు లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రభుత్వ కార్యాలయాల్లో 'హక్కుగా పౌర సేవల' చట్టం నమూనాను అందించారని (జూన్ 27, 2019న) గుర్తుచేశారు. జేపీ సభ్యుడిగా ఉన్న రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా లంచాలు, అవినీతి నిరోధానికి సమగ్ర నివేదికను అందించిందని, చిత్తశుద్ధితో వీటిని అమలు చేస్తే జగన్ చొరవను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం గుర్తుంచుకుంటుందని అన్నారు. ఈ మేరకు భానుప్రసాద్ సీఎం జగన్‌కు లేఖ రాశారు. "ముఖ్యమంత్రి గారూ! మీ ప్రమాణ స్వీకార సభలో లంచాలు అనే పదాన్ని 13 సార్లు, అవినీతి అనే పదాన్ని 8 సార్లు ప్రస్తావించి వాటిని నిర్మూలిస్తామన్నారు. కానీ ఇప్పుడు 15 నెలలు అయినాక చూస్తే, లంచాలు పెరిగాయే తప్ప తగ్గటం లేదు. మా నియోజకవర్గం నుంచే కొన్ని ఉదాహరణలు చెబుతాను. గుంటూరు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఒక హెడ్‌కానిస్టేబుల్ పేకాటరాయుళ్ల నుంచి రూ.40,000 లంచం తీసుకుంటూ (ఆగస్టు 27, 2020న) ఏసీబీకి చిక్కాడు. స్థానిక ఎమ్మెల్యే వద్ద పనిచేసే ఓ వ్యక్తి ప్రభుత్వ కార్యాలయంలో పని నిమిత్తం వెళితే లంచం ఇవ్వాల్సిందేనని ప్రభుత్వోద్యోగి డిమాండ్ చేశారు. ఆయనకు ఎమ్మెల్యే వద్ద పరపతి ఉండటంతో విషయం రచ్చయిందిగానీ, సామాన్య పౌరులు గుడ్ల నీరు కుక్కుకుని లంచం ఇస్తేనే పని అవుతోంది. తాను బెల్టు షాపు వ్యాపారం మానేశాను అన్నా వినకుండా, నువ్వు రేపు మద్యం అమ్ముతావు కాబట్టి ఇవ్వాళ లంచం ఇవ్వాల్సిందే అని ఓ వ్యక్తి నుంచి లంచాన్ని డిమాండ్ చేసిన కానిస్టేబుల్ దుర్మార్గం చరవాణి సాక్షిగా బట్టబయలైంది. దొంగబిల్లులు లాలూచీలు, పోస్టింగుల కోసం స్థానిక ప్రజాప్రతినిధులకు లక్షల్లో లంచాలు గతంకంటే ఘనంగా కొనసాగుతున్నాయి. అయ్యా, ప్రభుత్వ కార్యాలయంలో ఓ సాధారణ ప్యూన్ కూడా 90–95 శాతం మంది ప్రజల కంటే ఎక్కువ జీవన భద్రతను కలిగి ఉంటాడు. ప్రజల పన్నుల డబ్బును ఉద్యోగులు జీతం, అలవెన్సులు, పింఛన్లుగా తీసుకుంటూ, సేవలకు ఫీజులు వసూలు చేస్తూ, మళ్లీ ప్రజల నుంచి లంచాలు తీసుకుంటూ వేధించే ఈ వ్యవస్థలో మేలిమి మార్పు రావాలంటే ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి పనీ నిర్దిష్ట కాలపరిమితతో జరిగేలా ప్రతి ఆఫీసు ముందూ సిటిజన్స్ ఛార్టర్ బోర్డు పెట్టండి. ఆలస్యమైతే గంటకు, రోజుకు ఇంతని ప్రజలకు పరిహారం చెల్లించండి. అప్పుడు ప్రజలకు సుపరిపాలనపై నమ్మకం కలిగి ప్రశ్నించే శక్తి పెరిగి పాలనలో భాగస్వాములు కాగలుగుతారు. నిజాయితీపరులైన అధికారులకు కూడా ప్రోత్సాహం లభించి చురుగ్గా సేవలందించగలుగుతారు. ఇప్పటికే పార్లమెంటుకు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు లోక్‌సత్తా అందించిన నమూనా చట్టాన్ని పౌర సేవల చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకోగలరని మనవి".

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 10



# 'ఆరోగ్యశ్రీ'.. ప్రైవేటు సిరి!

"పేదప్రజలకు ఆరోగ్యం అందిస్తున్నామంటూ రాష్ట్రప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకుంటున్న 'ఆరోగ్య శ్రీ' పథకం వాస్తవానికి ప్రభుత్వాసుపత్రులను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రజాధనాన్ని ధారపోస్తోంది. ఆరోగ్య శ్రీపై లోక్‌సత్తా పార్టీ జరిపిన పరిశీలనలో ఈ దారుణ ప్రభుత్వ వైఖరి స్పష్టంగా వెల్లడైంది. ఈ పథకం క్రమంగా ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రైవేటు సంస్థల చేతుల్లో పెడుతుంది, చివరకు పేదల పాలిట శాపంగా మారుతుంది. ప్రజాధనంతో కొద్దిమందికి, కొన్ని జబ్బులకు మాత్రమే కార్పొరేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అందించే ఆరోగ్యవిధానం వల్ల కోట్లమంది ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. ఆరోగ్యశ్రీ సహా రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య విధానాల మీద బహిరంగ చర్చకు రావాలని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సవాలును లోక్‌సత్తా పార్టీ స్వీకరించింది. ఎక్కడైనా, ఎప్పుడైనా ఈ అంశం మీద చర్చకు సిద్ధం. ముఖ్యమంత్రి స్వయంగానైనా చర్చలో పాల్గొనవచ్చు లేదా తన సీనియర్ సహచరులనైనా పంపవచ్చు. కోట్లాదిమంది ప్రజలకు సంబంధించి కీలకమైన ఆరోగ్యరంగం గురించి బహిరంగచర్చ ప్రతిపాదన తెచ్చినందుకు ముఖ్యమంత్రికి అభినందనలు. వ్యాధుల నివారణకు, ప్రాథమిక, ద్వితీయ స్థాయి వైద్యానికి చోటు లేకపోవటంతో ఆరోగ్యశ్రీ వల్ల కోట్లాదిమంది రోగులకు ప్రభుత్వ వైద్యసాయం అందటం లేదు. తృతీయదశలో మాత్రమే వైద్యసేవలు అందించటం వల్ల వ్యయం ఎక్కువ, ఫలితాలు తక్కువగా ఉంటున్నాయి. ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్య ఆరోగ్య విధానం వల్ల ఏటా వేలమంది పిల్లలు నివారించదగ్గ వ్యాధులతో పుడుతున్నారు. గర్భిణీస్త్రీలకు రుబెల్లా (జర్మన్ మీజిల్స్) వ్యాక్సిన్ ఇప్పించకపోవటం వల్ల ఈ నాలుగేళ్లలో ఎన్ని లక్షలమంది పిల్లలు పుట్టుకతో వైకల్యాలతో పుట్టారో ముఖ్యమంత్రికి తెలుసా? దానికి ఆయన జవాబివ్వగలరా?.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య విధానాల ప్రభావాన్ని నిగ్గుతేల్చేందుకు మెగసెసే అవార్డు గ్రహీత డా॥ ఆర్.ఎస్ అరోలీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో పదవీవిరమణ చేసిన ప్రొఫెసర్ డా॥ ఇమ్రాన్ ఖదీర్ తదితర ప్రపంచవ్యాప్తంగా వైద్యసేవల్లో గుర్తింపు పొందిన వారితో ఒక కమిటీని వేయండి."

**- 2007-08లో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు**
**డా॥ జయప్రకాష్ నారాయణ్**



**"ఆరోగ్యశ్రీ, ఉద్యోగశ్రీ వంటి పథకాలను ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆస్పత్రులకే ఇవ్వాలి. ప్రైవేటు ఆస్పత్రులకు ఇవ్వకూడదు. ఒకవేళ తప్పని పరిస్థితులై... అక్కడ కాకపోతేనే మాలాంటి కార్పొరేట్ ఆస్పత్రులకు పంపాలి. అప్పుడు అవీ అభివృద్ధి చెందుతాయి."**

–కొవిడ్ సంక్షోభానికి ముందు ఒక ప్రముఖ పత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో యశోద ఆస్పత్రి వ్యవస్థాపకులు గోరుకంటి రవీందర్‌రావు, సురేందర్‌రావు, దేవేందర్‌రావు

ఆరోగ్యశ్రీ వల్ల ప్రజలకు ఆరోగ్యం అందటం లేదని, ఆ పథకం వైద్య ఆరోగ్యంలో కీలకమైన ప్రాథమిక వైద్యాన్ని, వ్యాధి నివారణను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు/కార్పొరేటు ఆస్పత్రులకు సిరిగానే కొనసాగుతోందని గణాంకాలు సూచిస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దాన్నే సర్వరోగనివారిణిగా ఇప్పటికీ భ్రమింప చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌నే తీసుకుంటే 2018–19 ఆర్థిక సంవత్సరంలో తెల్ల రేషన్ కార్డు ద్వారా ఈ పథకం కింద 3.5 లక్షల మంది ఉచిత సేవలు పొందారు. వీరిలో 75.76% మంది ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో, 24.24% మంది మాత్రమే ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స అందుకున్నారు. ఈ వైద్య సేవల మొత్తం విలువ రూ.1472.79 కోట్లు కాగా.. ఇందులో ప్రైవేటు ఆస్పత్రుల వైద్య సేవల వాటా రూ.1150.64 కోట్లుగా ఉంది. రూ.322.16 కోట్ల విలువైన వైద్య సేవల్నే ప్రభుత్వాస్పత్రుల ద్వారా రోగులు అందుకున్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద అనుబంధ గుర్తింపు పొందిన ఆస్పత్రులు 1203 ఉన్నాయి. ఇందులో 714 ప్రభుత్వానికి చెందినవి. మిగిలినవి ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రులు. ఇటీవల ఆరోగ్యశ్రీ పరిధిని ఇంకా విస్తరించి 2020–21 బడ్జెట్‌లో 1900 కోట్లు కేటాయించారు. కరోనా వచ్చాక ఆ చికిత్సను కూడా ఆరోగ్యశ్రీలోకి చేర్చారు. అయితే ప్రైవేటులో సదుపాయాలు, బిల్లులు ఆరోగ్యశ్రీ కరోనా రోగులకు నరకం చూపిస్తున్నాయి. 13 ఏళ్ల ఆరోగ్యశ్రీ పర్యవసానాలను, కరోనా అనుభవాలను నిష్పాక్షికంగా సమీక్షించి ఆరోగ్య వ్యవస్థను ప్రక్షాళన చేయటం తక్షణావసరం.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 11



# రాష్ట్రాలకు నిధుల పంపిణీని ఆరోగ్యం, విద్యలతో లింకు చేయనున్న ఆర్థిక సంఘం?

పన్నులు, గ్రాంట్ల పంపిణీలో రాష్ట్రాల వాటాలను నిర్ణయించే సమయంలో సామాజిక సూచీలైన విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల తలసరి ఆదాయం, అభివృద్ధి, ప్రాంతీయ అవసరాలు వంటి ప్రమాణాలు పన్నుల్లో వాటాల ఖరారుకు కొలబద్దగా ఉన్నాయి. మారుతున్న పరిస్థితుల్లో భిన్నంగా ఆలోచించాలని 15వ ఆర్థిక సంఘం భావిస్తోంది. "సామాజిక సూచీలైన విద్య, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయి. వాటిని అభివృద్ధి పథంలో నడిపించాలంటే సామాజిక రంగాలకు అదనంగా నిధులు కేటాయించాలి. తద్వారా ఆయా రాష్ట్రాల్లో బలహీనవర్గాల వారికి దీర్ఘకాలంలో లబ్ధి కలుగుతుంది" అని ఆర్థిక సంఘం వర్గాలు అంటున్నాయి.

అయితే, విద్యలో నాణ్యతా ప్రమాణాలు తప్ప కేటాయింపుల సమస్య పెద్ద లేదని, వైద్య ఆరోగ్య రంగంలో మాత్రం నిధుల కేటాయింపు నుంచి సద్వినియోగం దాకా సమస్య ఉందని నిపుణులు అంటున్నారు. నిధుల కేటాయింపునకు సంబంధించి ఆర్థిక సంఘం ఆరోగ్య సంరక్షణ రంగం మీద ఎక్కువ దృష్టి పెట్టాలని గణాంకాలు కూడా సూచిస్తున్నాయి. ఆరోగ్య సంరక్షణకు కేటాయింపుల్లో మన దేశం ప్రపంచ సగటు కన్నా చాలా వెనుకబడి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 2019-20లో ఈ రంగానికి 2.6 లక్షల కోట్లు మాత్రమే కేటాయించాయి. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో ఇది 1.29 శాతం మాత్రమే.

## ఇటీవలి 75వ జాతీయ సర్వే నివేదిక ప్రకారం..

- అంతకుముందు కంటే అధికంగా, దేశంలో 80% కుటుంబాలు ఆస్పత్రి ఖర్చుల కోసం సొంత ఆదాయాన్ని, దాచుకున్న మొత్తాన్ని కూడా ఖర్చు పెడుతున్నారు ● మరో 13% కుటుంబాలు వైద్య ఖర్చుల అప్పుల కోసం రుణాలపై ఆధారపడుతున్నారు ● దేశంలో ఆరోగ్య రంగ పరిస్థితులను తెలుసుకునేందుకు కేంద్ర గణాంకాల, కార్యక్రమాల అమలు శాఖ 2017 జులై నుంచి 2018 జూన్ మధ్య సంవత్సర కాలంలో 64,552 గ్రామీణ, 49,271 పట్టణ ప్రాంత కుటుంబాలను సర్వే చేసింది. మొత్తం 5,55,115 మంది నుంచి వివరాలు సేకరించింది. దీని ప్రకారం గ్రామీణుల కంటే పట్టణవాసులే ఎక్కువగా ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులతో పోలిస్తే ప్రైవేటు ఆస్పత్రుల వైద్యం ఖర్చు 7 రెట్లు అధికంగా ఉంటోంది. కాన్పులు, సిజేరియన్ల ఖర్చులు ప్రైవేటు ఆస్పత్రుల్లో అత్యధికంగా ఉన్నట్లు వెల్లడైంది ● 7% మంది గ్రామీణులు, 9% మంది పట్టణ ప్రాంతవాసులు అనారోగ్యం కారణంగా 15 రోజుల పాటు ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. వీరిలో అత్యధికులు 60 ఏళ్లకు పైబడినవారే. ఆ తర్వాతి స్థానంలో 45-59 ఏళ్ల వయసు వారున్నారు ● గ్రామీణ ప్రాంతాల్లో 14%, పట్టణ ప్రాంతాల్లో 19% మందికి ఆరోగ్య బీమా సౌకర్యం ఉంది. వీరిలో 13 శాతం మంది గ్రామీణ, 9 శాతం మంది పట్టణ ప్రాంత జనాభాకు మాత్రమే ప్రభుత్వాలు కల్పించే ఆరోగ్య బీమా సౌకర్యం ఉంది ● ఆస్పత్రి ఖర్చుల కోసం గ్రామీణ ప్రజలు సగటున రూ.16,676 ఖర్చు పెడితే, పట్టణవాసులు రూ.26,475 వెచ్చించారు ● ప్రభుత్వ ఆస్పత్రుల సగటు వైద్య ఖర్చు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 4,290, పట్టణ ప్రాంతాల్లో రూ.4,837 ఉండగా.. ప్రైవేటు ఆస్పత్రుల సగటు ఖర్చు గ్రామీణ ప్రాంతాల్లో రూ.27,347, పట్టణ ప్రాంతాల్లో రూ.38,822 మేర ఉంది. తేడా ఏడు రెట్లు ● ఆస్పత్రి ఖర్చుల్లో గ్రామీణవాసులు సగటున రూ.15,937, పట్టణవాసులు రూ.22,031 సొంత జేబుల నుంచే పెట్టుకున్నారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రుల ఖర్చు కోసం గ్రామీణ ప్రాంతాల్లోనివారు రూ.4,072, పట్టణ ప్రాంతాల్లోనివారు రూ.4,408 ఖర్చు చేయగా, ప్రైవేటు ఆస్పత్రుల కోసం గ్రామీణ ప్రాంతాల్లోనివారు రూ.25,157, పట్టణ ప్రాంతాలవారు రూ.32,047 సొంతంగా వెచ్చించాల్సి వచ్చింది. ఈ ఖర్చుల కోసం 80% గ్రామీణ ప్రాంతవాసులు సొంత ఆదాయం, పొదుపు నుంచి వాడుకోగా, 13% కుటుంబాలు అప్పు చేయాల్సి వచ్చింది. పట్టణ ప్రాంతాల్లో 84 శాతం కుటుంబాలు సొంత ఆదాయాన్ని ఖర్చు చేయగా, 9 శాతం మంది అప్పులను ఆశ్రయించాల్సి వచ్చింది ● గ్రామీణ ప్రాంతాల్లో 90%, పట్టణ ప్రాంతాల్లో 96% కాన్పులు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 69 శాతం కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో, 21 శాతం ప్రైవేటు ఆస్పత్రుల్లో జరుగుతుండగా, పట్టణ ప్రాంతాల్లో సగం ప్రైవేటు, సగం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉంటున్నాయి ● గ్రామీణ ప్రాంతాల్లో 24 శాతం, పట్టణ ప్రాంతాల్లో 41 శాతం కాన్పులు సిజేరియన్ ద్వారానే జరుగుతున్నాయి. ఇవి ప్రభుత్వ ఆస్పత్రుల్లో 17%, ప్రైవేటు ఆస్పత్రుల్లో 55%గా ఉన్నాయి ● ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు అయ్యేవారు గ్రామీణ ప్రాంతాల్లో సగటున రూ.2,404, పట్టణ ప్రాంతాల్లో రూ.3,016 ఖర్చు పెట్టగా, ప్రైవేటు ఆస్పత్రుల్లో కాన్పు అయ్యేవారు గ్రామీణ ప్రాంతాల్లో రూ.20,788, పట్టణ ప్రాంతాల్లో రూ.29,105 వ్యయం చేశారు ● సాధారణ కాన్పునకు సగటున గ్రామీణ ప్రభుత్వ దవాఖానలో రూ.2,084, పట్టణాల్లో

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 12



## ప్రాథమిక హక్కుగా ఆరోగ్యం: ఉప బృందం సూచన

ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుల్లో చేర్చాలని 15వ ఆర్థిక సంఘం లో వైద్యరంగంపై ఏర్పడిన ఉప బృందం సూచించింది. దేశా నికి స్వాతంత్ర్యం సిద్ధించి 2022 ఆగస్టు 15 నాటికి 75 ఏళ్లు పూర్తయ్యే సందర్భంగా దానిని ప్రకటించాలంది. ఆరోగ్య అంశా న్ని ఉమ్మడి జాబితాలో చేర్చడం ద్వారా కేంద్రం కొంత బాధ్యత పంచుకోవచ్చని పేర్కొంది. ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలని సూచించింది. దీంతోపాటు చేసిన సూచనలు:

- వైద్య విద్య బోధించేవారికి, వైద్య సేవలు అందించేవారికి వేర్వేరుగా శిక్షణ ఇవ్వాలి.
- వైద్య విద్యార్థుల ప్రతిభ ఆధారంగా తదుపరి సంవత్సరంలో సీట్ల సంఖ్యను నిర్ణయించాలి.

రూ.2,459 ఖర్చవుతోంది. ప్రైవేటు ఆస్పత్రుల్లో అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.12,931, పట్టణ ప్రాంతాల్లో రూ.19,960 ఖర్చు చేయాల్సి వస్తోంది ● సిజేరియన్ కాన్పునకు గ్రామీణ ప్రభుత్వ ఆస్పత్రులలో రూ.5,423, పట్టణ ప్రాంతాల్లో రూ.5,504 ఖర్చు చేశారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ కోసం గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,406, పట్టణ ప్రాంతాల్లో రూ.37,508 సగటున ఖర్చు చేయాల్సి వస్తోంది ● గ్రామీణ ప్రాంతాల్లో 28% మంది, పట్టణ ప్రాంతాల్లో 33% మంది ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నారు ● వయోవృద్ధులు గ్రామీణ ప్రాంతాల్లో 4.4%, పట్టణ ప్రాంతాల్లో 3.6% మంది ఒంటరిగానే జీవిస్తున్నారు. వీరిలో అత్యధికులు మహిళలే. గ్రామీణ ప్రాంతాల్లో 7.2 శాతం మంది, పట్టణ ప్రాంతాల్లో 5.5% మంది మహిళలు ఒంటరిగా ఉన్నారు.

..ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రతిష్ఠాత్మక స్కీములు న్నాయని ప్రభుత్వాలు చెబుతున్నా, ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతూ, నిరంతర పేదరికాన్ని కొనసాగించేలా మన ఆరోగ్య వ్యవస్థ ఉందని, పెద్ద సంఖ్యలో ఉన్న వృద్ధులు, ఒంటరి జీవితం గడిపేవారి పరిస్థితి దుర్భరంగా ఉందని ఈ తాజా గణాంకాలు సైతం చెబుతున్నాయి. మరోపక్క కొవిడ్ సంక్షోభం మన ప్రజారోగ్య వ్యవస్థ డొల్లతనాన్ని రోజుకో రుజువుతో ఎత్తిచూపింది. ఈ నేపథ్యంలో.. ఆరోగ్య రంగానికి, నిధుల పంపిణీకి లింకు పెట్టటం పెద్ద సానుకూల పరిణామమ వుతుందని భావిస్తున్నారు.

ఎన్‌కే సింగ్ నేతృత్వంలోని 15వ ఆర్థిక సంఘం 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ఇప్పటికే ప్రభు త్వానికి అందజేసింది. 2021-22 నుంచి 2025-26 సంవత్సరాలకుగాను నివేదికను అందించే గడువును కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబరు 30 వరకు పొడిగించింది.

## నూతన విద్యావిధానం సమగ్ర అమలుకు చట్టసవరణలు, చర్యలపై రోడ్‌మ్యాప్‌ను కేంద్ర ప్రభుత్వానికి అందించిన ఎఫ్‌డీఆర్

జాతీయ నూతన విద్యావిధానాన్ని జులై 29న ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం ఆ తర్వాత కొత్త విధానం అమలు కోసం వివిధ చట్టాల్లో తీసుకురావాల్సిన మార్పులపై ఉదాసీనంగా వ్యవహరిం చటాన్ని ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఆక్షేపించారు. ఎన్‌ఈపీ-2020పై ఆగస్టు రెండో వారంలో జరిగిన ఒక వెబినార్‌లో జేపీ మాట్లాడుతూ, "విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) వచ్చాక విద్యాప్రమాణాలు ఇంకా దిగజారుతూ, ప్రభుత్వ స్కూళ్లు ఖాళీ అవుతూ, ప్రైవేటు స్కూళ్లలో ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతూ వచ్చాయి. ఆ చట్టంలోని లోపాల్ని వివరిస్తూ సరిదిద్దాలని పలుమార్లు కోరాం. కానీ గత ఆరున్నరేళ్లుగా మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం లైట్ తీసుకుంది. ఇప్పుడు స్వయంగా కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన జాతీయ నూతన విద్యావిధానానికి విరుద్ధమైన అంశాలు విద్యాహక్కులో ఉన్నా కూడా ఆర్‌టీఈ సవరణకు ప్రభుత్వం ఇంకా చర్యలు తీసుకోవటం లేదు. వెంటనే విద్యా హక్కు చట్టాన్ని సవరించాలి. ఇతర చట్టాల్లోనూ అవసరమైన మార్పుల్ని తేవాలి. జాతీయ విద్యావిధానం సమగ్రంగా అమలయ్యేం దుకు ఆర్‌టీఈ సహా వివిధ చట్టాల్లో తేవాల్సిన మార్పుల తో ఒక రోడ్‌మ్యాప్‌ను కేంద్రప్రభుత్వానికి అందించేందుకు సిద్ధం చేస్తున్నాం. విద్యాహక్కు చట్టంలోని లోపాల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా విద్యా సంస్కరణల్ని అమలు చేయాలని చిత్తశుద్ధితో అనుకున్నా ఆ పని చేయలేకపోతున్నాయి. కానీ నూతన విద్యావిధానంలో ఆ పరిస్థితి లేదు. తగిన వెసులుబాట్లతో అందరికీ నాణ్యమైన విద్యను అందించే అవకాశాలున్నందున కేంద్రం, రాష్ట్రాలు కలసి కట్టుగా ఫెడరల్ స్ఫూర్తితో కొత్త విద్యావిధానాన్ని అమలు చేయవచ్చు" అన్నారు (జాతీయ నూతన విద్యావిధానం అమలుపై ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా రూపొందించిన సమగ్ర రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రభుత్వానికి అందిం చినట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి). జాతీయ నూతన విద్యావిధానంలో ఉన్నత విద్యకు సంబంధించి 117, పాఠశాల విద్యకు సంబంధించి 150 సిఫార్సులు ఉన్నాయి. వీటిలో కొన్ని చట్టసవరణలతో సంబంధం లేకుండానే అమలు చేయొచ్చు. కొన్ని టికి విద్యాహక్కు, యూజీసీచట్టం వంటి చట్టాల్ని సవరించాలి.




**"అధికారం పరమావధి కాదు.
ప్రజల జీవితాలను మెరుగుపరచటానికి
రాజకీయ అధికారం ఒక సాధనం మాత్రమే"
- మహాత్మాగాంధీ**

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 13



# కీలక సంధిదశలో విద్యకు వివేకవంతమైన రోడ్‌మ్యాప్: జేపీ

**POLICY IN PRACTICE ON**
**National Education Policy 2020**




“థామస్ ఎడిసన్ చెప్పినట్లు, ‘ఆలోచించటమనే కష్టాన్ని తప్పించుకోవటానికి మనిషి తొక్కని అడ్డదారి ఉండదు’. పుస్తకం ముందు పెట్టుకుని ఇతరత్రా అంశాల మీద దృష్టి సారించటం, ఊహలు చేయటం మనందరికీ అనుభవమే. అందుకే విద్యలో మార్పులు తేవటం మిగిలిన రంగాలతో పోలిస్తే కొంత కష్టతరమైన అంశం. పైగా నిరంతరం మెరుగుపరుచుకుంటుండాల్సిన రంగమిది. ఇందుకు తగిన పునాదిని భారతదేశంలో మొట్టమొదటిసారిగా ‘జాతీయ విద్యావిధానం–2020’ ప్రతిపాదించింది. గతంలో మన విద్యావ్యవస్థ ఎంతో బాగున్నట్లు, నూతన విద్యావిధానం వచ్చి పాతవ్యవస్థను నాశనం చేస్తున్నట్లు కొన్ని అపోహలు వినిపిస్తున్నాయి. కానీ, నూతన విద్యావిధానం ఇప్పటికే అధ్వాన్నంగా ఉన్న పాత వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ విద్యను బాగుచేస్తోంది తప్ప నష్టం చేయటం లేదు. ఇన్నేళ్లలో మనం ఎందుకు విఫలమయ్యాం, ఎక్కడ పొరపాటు జరిగింది.. అనే అంశాల్ని నిజాయతీగా పరిశీలించటంతోపాటు కొన్ని నిర్దిష్ట పరిష్కారాల్ని అందచేసింది. ఆచరణసాధ్యమైన, వివేకంతోకూడిన రోడ్‌మ్యాప్‌ను అందించింది. ఒక కీలకమైన సంధిదశలో చిత్తశుద్ధితో చేసిన లోతైన ప్రయత్నమిది. మన విద్యావ్యవస్థలోని లోపాల్ని మొట్టమొదటిసారిగా నిజాయితీగా అంగీకరించటంతో పాటు.. తొలిసారిగా విద్యార్థి అభ్యసన ఫలితాలను విద్యారంగానికి కేంద్రబిందువు చేసింది నూతన విద్యావిధానం. మనకు ఇప్పటికే ఉన్న విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ)లో ఈ విద్యాప్రమాణాల గురించి తప్ప మిగతావన్నీ ఉన్నాయి. క్లాస్‌రూంలు, భవనాలు, ఉపాధ్యాయులు వంటి వాటన్నిటినీ వర్ణించిందా చట్టం. ఒక్కవాక్యంలో చెప్పాలంటే.. మంచి ఉద్దేశంతో చేసిన చెడ్డచట్టం అది. అదేరీతిలో నూతన విద్యావిధానం గురించి ఒక్క వాక్యంలో చెప్పాలంటే.. పరిస్థితులకనుగుణంగా మలచుకునే వెసులుబాటుతో విద్యాప్రమాణాలను పెంచే విధానం! పిల్లలు, తల్లిదండ్రులు, యాజమాన్యాలు, సమాజం.. ఇలా అందరూ విద్యను బలంగా కోరుకుంటున్న, డిమాండ్ కోణం ఎంతో బలంగా ఉన్న దేశం భారత్. ఇంతటి బలం ఉన్నప్పుడు మనం సూక్ష్మస్థాయి అంశాల చుట్టూ రంధ్రాన్వేషణ చేయకుండా.. సర్వరోగనివారిణిలా పనిచేసే గరిమనాభిని పట్టుకోవాలి. ఆ మూలసూత్రమే విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు విద్యావ్యవస్థకు కేంద్రబిందువు కావటం. విద్యావ్యవస్థకి బిడ్డ కేంద్రం కావాలి. బిడ్డకి మంచి చదువు వస్తున్నదా లేదా? అన్నదే ప్రధానాంశం కావాలి. ఆ చదువును ఒత్తిడి లేకుండా మూల్యాంకనం చేసే, బేరీజు వేసే పరీక్షా విధానమే ప్రధానాంశం కావాలి. ఈ మౌలికాంశాలు నూతన విద్యావిధానంలో ఉన్నాయి. విద్యలో ‘సక్సెస్’కు ర్యాంకులు, 99% మార్కుల చుట్టూ ఉన్న నిర్వచనాన్ని కొత్త విధానం మార్చనుంది. దీనికితోడు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక నాయకులు కూడా విద్యలో భాగస్వాములయ్యే ఏర్పాటు, వృత్తివిద్య, నచ్చిన సబ్జెక్టుల్ని కాంబినేషన్‌లో చదువుకునే వెసులుబాటు, స్కూల్ కాంప్లెక్స్‌లు, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవటం వంటి అద్భుతమైన, ఆచరణసాధ్యమైన ప్రతిపాదనలు కూడా ఇందులో ఉన్నాయి. జవాబుదారీతనంలేని ఓ వికృత సంస్కృతిని ఇప్పటిదాకా విద్యావ్యవస్థలో పెంచి పోషించాం. తాజా విద్యావిధానంలో పౌర సమాజం, తల్లిదండ్రులు, వ్యక్తుల పాత్రను వ్యవస్థీకృతంగా పెంచే సవివరమైన ఏర్పాటు చేశారు. విద్యావ్యవస్థలో నాణ్యత కేవలం ప్రభుత్వాల వల్ల అయ్యే పని కాదు. క్రమక్రమంగా మనందరం కూడా భాగస్వాములం కావాలి. లోపాలేమైనా ఉంటే దిద్దుకుందాం. కానీ జాతీయ నూతన విద్యావిధానంలోని మౌలికాంశాల్ని వదిలి సూక్ష్మస్థాయిలో పరిష్కారమయ్యే అంశాల చుట్టూ రంధ్రాన్వేషణ తగదు. కేవలం కొంతమంది పిల్లలు అంతర్జాతీయ స్థాయికి ఎదిగితే చాలదు. ఒక సత్యా నాదెళ్లను చూసో, ఒక ఇంద్రా నూయిని చూసో, లేకపోతే ఒక సుందర్ పిచాయ్‌ను చూసో అంతా బాగుందనుకుంటే లాభం లేదు. మనలో అత్యుత్తములు ప్రపంచంలో అత్యుత్తములతో సమానంగా పోటీ పడగలరు. కానీ ఒక దేశం యొక్క గొప్పతనాన్ని అత్యుత్తములను బట్టి నిర్ణయించరు, ఆ దేశ సరాసరి ప్రతిభను బట్టి నిర్ణయిస్తారు. మన సగటు ప్రపంచ సగటు కంటే ఎంతో, ఎంతో దిగువన ఉంది. నాణ్యమైన బోధన కొరవడటం, నైపుణ్యాలులేకుండా వట్టి సర్టిఫికెట్లతో ఉపాధి లభించే అవకాశాలు లేకపోవటం వల్లే డ్రాపౌట్లు కూడా పెరుగుతున్నాయి. మనం పెద్దగా డబ్బు ఖర్చు పెట్టనక్కర్లా. ప్రభుత్వాలతోపాటు మనందరం కూడా పట్టించుకుంటే నూతన విధానం ద్వారా మన దేశంలోని ప్రతి బిడ్డకూ మంచి చదువు అందుతుంది” అని ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్‌డీఆర్), లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అంటున్నారు. జాతీయ

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 14



# కాన్సెప్టుల్లేని పాఠశాల విద్య నుంచి వచ్చిన ఉపాధ్యాయులు కాన్సెప్టులను ఎలా బోధించగలరు?

నాణ్యమైన ఉపాధ్యాయులు లేకపోవటం వల్ల నాణ్యమైన బోధన ఉండటం లేదనే విమర్శ ఉంది. నిజమే. ఇప్పుడున్న పాఠశాల విద్యలోనే వాళ్లు కూడా ఒకప్పుడు విద్యార్థులు. ఈ నాసిరకం చదువులతోనే వాళ్లు ఉన్నతవిద్యను అభ్యసించారు. సరైన పాఠశాల విద్య పునాదిగా లేకుండా ఉన్నతవిద్యలో నాణ్యతను తేవటం చాలా కష్టం. అలా పెద్దపరిజ్ఞానం లేకుండానే బీఈడీలు చేసి ఉపాధ్యాయులుగా చేరుతున్నారు. స్కూలులో పాఠ్యపుస్తకాలను చదివి పాఠాలు చెప్పే ప్రయత్నం చేస్తారు. దీంతో, బోధన నాణ్యత దెబ్బతింటుంది. ఎంతో మంచి పేరున్న పాఠశాలల్లో కూడా లెక్కలు, సైన్స్ వంటి వాటిల్లో కాన్సెప్టుల్ని సరిగా చెప్పలేని ఉపాధ్యాయులుండటం ఓ పేరెంట్‌గా నాకు కూడా అనుభవమే. కాన్సెప్ట్‌లేని చదువుల నుంచి ఉత్పత్తి అయిన ఉపాధ్యాయులు కాన్సెప్ట్‌లను ఎలా బోధించగలరు? మన ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చే జీతం మన దేశం ఉన్న పరిస్థితుల్లో ఎక్కువే. నెలకు రూ.60,000 నుంచి 1,25,000 దాకా ఇస్తున్నారు. ఇంకా ఎక్కువిస్తే సంతోషమే. కానీ ఇప్పుడిస్తున్నది తక్కువ కాదు. అలాగే గొప్ప ఉపాధ్యాయులు కూడా మనకు ఉన్నారు. అయితే, వీరిని ప్రోత్సహించే ధోరణులు లేవు. నేను నా పర్యటనల్లో వందలాది స్కూళ్లను సందర్శించి ఉంటాను. ఎక్కడ బడి కనిపించినా ఆగి గంటో, రెండు గంటలో పాఠాలు చెప్పటం, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేయటం నాకు అలవాటు. ఓ స్కూల్లో నేను కాస్త క్లిష్టమైన కాన్సెప్టులుండే ఎలక్ట్రానిక్ కాన్ఫిగరేషన్, సింపుల్ హార్మోనిక్ మోషన్ గురించి విద్యార్థులను అడిగాను. చాలా ఆశ్చర్యమేసింది. ప్రతి విద్యార్థి కూడా తెలివిగా, అవగాహనతో వాటిని వివరిస్తూ సమాధానాలు చెప్పారు. ఒక యువ ఉపాధ్యాయురాలు అక్కడ ఆ సబ్జెక్టును ఎంతో ఆసక్తితో, సామర్థ్యంతో, నైపుణ్యంతో, ఓపికతో బోధించటమే అందుకు కారణం. తనకు అర్థమవుతున్నట్లుగా పిల్లలకు కూడా అర్థమయ్యేలా సబ్జెక్టు పరిజ్ఞానాన్ని బదిలీ చేయటంలో ఆమె విజయం సాధించారు. కానీ ఆ తర్వాత ఆమెకు తోటి ఉపాధ్యాయుల నుంచే సూటీపోటీ మాటలు మొదలయ్యాయి. నీ ఒక్కదానికేనా క్రెడిట్స్, మేమందరం పనికిమాలినవాళ్లమా.. వంటి విసుర్లతో ఆమెను నిరుత్సాహపరిచారు. ఇలాంటి ధోరణుల వల్ల మంచి టీచర్లు కూడా సాదాసీదా బోధనకస్థాయికి దిగిపోతున్నారు. ఉపాధ్యాయులు నాసిరకం పాఠశాల విద్య నుంచి రావటం, వారిలోనూ మంచి ఉపాధ్యాయులకు ప్రోత్సాహం లేకపోగా నిరుత్సాహపరిచే వాతావరణం ఉండటానికి తోడు ఇంకా పలు సమస్యల్ని చెప్పుకోవచ్చు. కానీ వీటి చుట్టూ చర్చ కంటే, విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయగల మూలకేంద్రాన్ని పట్టుకోవటం మనకు ముఖ్యం. ముఖ్యంగా, పిల్లలు, తల్లిదండ్రులు, యాజమాన్యాలు, సమాజం.. అందరూ విద్యను బలంగా కోరుకుంటున్నప్పుడు, డిమాండ్ కోణం ఇంత బలంగా ఉన్నప్పుడు.. మనం సూక్ష్మస్థాయి అంశాల చుట్టూ రంధ్రాన్వేషణ చేయకుండా.. వాటన్నింటినీ కూడా పనిలోపనిగా పరిష్కరించగల విధానపరమైన గరిమనాభిని పట్టుకోవాలి. సూక్ష్మస్థాయిలో పనులన్నిటినీ హెడ్మాస్టర్లు, స్కూలు యాజమాన్యాలు పరిష్కరించగలవు. కానీ మనం ఆలోచించాల్సింది సరైన విద్యకు ప్రోత్సాహకాల్ని ఎలా నిర్మించగలం? అన్నది. ఈవేళ ప్రోత్సాహకాలు అంటే ఏమిటి? ఎంసెట్‌లో ర్యాంకు, ఇంటర్‌లో 99% మార్కులు వంటివి. అదే గనక మనం సక్సెస్‌ని వేరే గీటురాయితో కొలవటం మొదలు పెడితే, కచ్చితంగా పిల్లలు, తల్లిదండ్రులు, సమాజం అందరూ కూడా విద్యాప్రమాణాల్ని ప్రోత్సహించటం మొదలుపెడతారు. మిగతావన్నీ సర్దుకుంటాయి. చిన్న అంశాలుగా మారిపోతాయి. థామస్ ఎడిసన్ అంటారు.. ఆలోచించటమనే కష్టాన్ని తప్పించుకోవటానికి మనిషి తొక్కని అడ్డదారి ఉండదు అని. విద్య అన్నిటికంటే కష్టమైనదనటంలో సందేహం లేదు. పుస్తకం పట్టుకుని ఇతరత్రా విషయాల చుట్టూ ఊహలు చేయటం, వెతకటం మనందరికీ అనుభవమే. మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా విద్యను బాగుచేయటం అనేది ఎంతో సంకల్పం, సృజనాత్మకత, ముందుచూపును ప్రదర్శించాల్సిన పని.

నూతన విద్యావిధానంపై దాదాపు 10-15 రోజుల వ్యవధిలోనే 50-60 వెబినార్ సమావేశాల్లో జేపీ పాల్గొన్నారు. ఆగస్టు 3వ వారం వరకు జరిగిన వివిధ వెబినార్లలో పాఠశాల విద్యకు సంబంధించిన కొన్ని ప్రధానాంశాలపై జయప్రకాష్ నారాయణ్ చెప్పిన అభిప్రాయాల్ని ఒకచోట చేర్చే ప్రయత్నమిది. వివరాలు స్థూలంగా జేపీ మాటల్లోనే..

స్వతంత్ర దేశంగా భారత్ ఘోరంగా విఫలమైన కీలక రంగాల్లో విద్య ఒకటి. ప్రభుత్వాలు సాధించిన విజయాల్ని కూడా విమర్శించే నిరాశావాదిని కాదు. స్వాతంత్ర్యం వచ్చాక, మనకున్న కష్టనష్టాల మధ్యనే దేశ ఐక్యతను కాపాడుకున్నాం. స్వతంత్ర భారతదేశం 20-25 ఏళ్లలో ముక్కలైపోతుందని చాలామంది అనుకున్నారు. కానీ వారి అంచనాలను తల్లకిందులు చేస్తూ 70-75 ఏళ్లవుతున్నా ఐక్యంగా ఉంది, ఒక సమగ్ర దేశంగా గతంలో కంటే బలంగా రూపుదిద్దుకుంది. మన వైవిధ్యాన్ని పరిరక్షించుకున్నాం, బలమైన ఫెడరల్ వ్యవస్థగా ఎదిగాం, మనకున్న అర్హతలకు తగినట్లు కాకపోయినా ఓ మోస్తరు ఆర్థిక ప్రగతిని సాధించాం. కానీ దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన

–మిగతా 21వ పేజీలో

# జుగాడ్ ఓటర్ల ఉద్యమం

ప్లాట్ నం: బి- 64, రోడ్ నం. 10, హుడా కాలనీ,
సరూర్‌నగర్, హైదరాబాద్ - 500 035
ఈమెయిల్: mpstexer@gmail.com



ఎం. పార్థసారథి
(ఫౌండర్ ప్రెసిడెంట్)



## Cooperation based on trust -the Jugaad Voters' Government

In democracy, if Political Parties wish to be seen as trustworthy by the majority of voters constituting various classes and sections of society, then the individual voter's secular behaviour, financial discipline, punctuality, business and work ethics, reforms etc; must necessarily be represented transparently by their elected "leaders" of the respective Political Parties internally, as well as externally to the public.

"Cooperation based on trust" means representing Government's own position, recognising the opposite Party's position, and being able to work together peacefully with tolerance and patience to amicably find cost effective, timely solutions lawfully to various problems, for collectively delivering good governance to the voters.

"Cooperation based on trust" between Political Parties means accepting responsibility for accountability, legally and financially to the voters - free of anysuspicion - and to work honestly and peacefully even when ideological opinions may differ from Party to Party or among their Leaders.

"ప్రజాస్వామ్యంలో మన రాజకీయ పార్టీలు ఎప్పుడైతే తమపై ఓటర్ల విశ్వసనీయత కోరుకుంటాయో, అప్పుడు ఆయా పార్టీల ఓటర్లు కోరుకునే లౌకికవాదంతో కూడిన మానవతా సంబంధాలూ, ఆర్థిక క్రమశిక్షణ, సమయపాలన, వ్యాపార ఉద్యోగాలలో నిజాయతీతో చేసే పనితీరూ, చట్టబద్ధ పాలన-సత్వరన్యాయం వంటి పలురంగాలలో కావలసిన సంస్కరణలూ మొదలైన విషయాలలో, వారిచే ఎన్నుకోబడిన "నాయకులు" తమ తమ పార్టీలలోనూ బయటాకూడా పారదర్శకతతో ప్రాతినిధ్యం వహించాలి.

"నమ్మకంపై ఆధారపడిన పరస్పర సహకారం" అంటే ప్రభుత్వం యొక్క పరిమితులకు సంబంధించిన పరిస్థితిని ప్రతిపక్షాల వారికి తెలియ పరచడంతో పాటు, ఎదుటివారి పరిస్థితిని కూడా గుర్తిస్తూ, ఓర్పుతో ఇరుపక్షాలవారూ ఉమ్మడిగా ఓటర్ల సమస్యలకు పరిష్కారం సకాలంలో చౌకగా చట్టబద్ధంగా బాధ్యతతో కనుగొనగలిగే సత్పరిపాలనా సామర్థ్యం.

రాజకీయ పార్టీల మధ్య "నమ్మకంపై ఆధారపడిన పరస్పర సహకారం" అంటే వారి భావజాలాల మధ్య విభేదాలున్నా, ఓటర్లకు న్యాయపరంగానూ ఆర్థిక పరంగానూ సమస్యల పరిష్కారానికి జవాబుదారీతనాన్ని బాధ్యతగా స్వీకరించి, కలసి పనిచేస్తూ, అనుమాన రహితంగా నిజాయితీ, శాంతిభద్రతలతో కూడిన చట్టబద్ధ పరిపాలనయే ధ్యేయంగా ఒకరికొకరు సహకరించుకోవడం.

**త్యజించవలసిన సప్తమహా పాతకాలు :** పనిచేయకుండా ధనసంపాదన, అంతరాత్మను కాదని ఆనందించడం, శీలం లేని విషయపరిజ్ఞానం, నీతి లేని వ్యాపారం, మానవత్వం లోపించిన శాస్త్ర పరిజ్ఞానం, పరిత్యజించలేని మతతత్వం, సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయాలు

**- Mahatma Gandhi**

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 16

# జుగాడ్ ఓటర్ల ఉద్యమం

ప్లాట్ నం: బి- 64, రోడ్ నం. 10, హుడా కాలనీ,
సరూర్‌నగర్, హైదరాబాద్ - 500 035
ఈమెయిల్: mpstexer@gmail.com



ఎం. పార్థసారథి
(ఫౌండర్ ప్రెసిడెంట్)

## జుగాడ్ ఓటర్ల రాజకీయం! ఆచరణయోగ్యమైన ప్రజాస్వామ్యం!!

జాతిపిత మహాత్మాగాంధీ అహింసావాదంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి 70 సంవత్సరాలు దాటింది. ఈలోగా 40 కోట్ల జనాభా 135 కోట్లకు పెరిగి, ఒకప్పుడు జాతీయస్థాయిలో రెండో మూడో రాజకీయ పార్టీలు ఉంటే, ఇప్పుడు జాతీయస్థాయిలో 75 పొలిటికల్ పార్టీలు, కొన్ని వేల రాష్ట్ర-స్థాయి పార్టీలు, 30 లక్షలకు పైగా స్వచ్ఛంద సంస్థలూ రాజ్యాన్నేలుతున్నాయి. అంతర్లీనమైన హింసావాదంతో కూడిన స్వార్థ "కుటుంబ-రాజకీయ పార్టీలు" ప్రవేశించడంతో అభివృద్ధి అటకెక్కింది. పేదరికంలో మగ్గుతూ, నష్టపోతున్న 50 శాతం ఓటర్లు తమకి డబ్బిచ్చినవారి "నాయకత్వం వర్ధిల్లాలి" అని కోరుకుంటుంటే, ఏదోలా లబ్ధి పొందుతున్న మిగతా 50 శాతం ఓటర్లూ, ఇదే అవకాశంగా, ఎడాపెడా స్థిర-చరాస్తులు సంపాదిస్తున్నారు.

ఇక్కడ విజ్ఞత గల ఓటర్లందరూ భేషజాలకు పోకుండా, ద్వంద్వార్థాలతో కూడిన పదప్రయోగాల ద్వారా ఒకరినొకరు వంచించుకోకుండా, భావజాలాల ఆకర్షణకు లొంగిపోకుండా, నిస్సిగ్గుగా అంగీకరించవలసిన విషయం - 'మనిషి స్వేచ్ఛాయుత మనుగడకు డబ్బుతో ముడిపడ్డ అవినాభావ సంబంధం'. ఈ ఒక్కవిషయంలో విభేదించే పాఠకఓటర్లు మిగతా వ్యాసం చదివి మీ సమయం వృథా చేసుకోవద్దని వినమ్రపూర్వక ప్రార్థన. ఎందుకంటే నమ్మకం లేనిచోట పరస్పర సహకారం మనజాలదు. అయినా మిమ్మల్ని "జుగాడ్-ప్రతిపక్ష ఓటర్"గా భావించి సమానగౌరవంతో వ్యవహరించడం జరుగుతుంది.

ప్రస్తుతం మన దేశంలోని 91 కోట్ల మంది ఓటర్లూ 4 రాజకీయ గ్రూపులుగా చీలిపోయారు. (1) UPA (2) NDA (3) Communists (4) GIT (Groups of Independent Thinkers) అనగా, మేధావివర్గానికి చెంది, ఏ చీకూచింతాలేని 'స్వచ్ఛంద సేవాసంస్థల' రూపేణా, చట్టబద్ధంగా పరోక్ష రాజకీయాల్లో స్థిరపడ్డ మూడు కోట్ల మంది ఓటర్లు. GIT ఓటర్లు దేశానికి అతిముఖ్యులు. వీరిలో 50 శాతం మంది అవకాశమిస్తే దేశాన్ని నిజాయతీగా అభివృద్ధిపథంలో నడిపించగలరు.

రాజకీయ పార్టీలతో పాటు, ఈ గ్రూపులకు కూడా విరాళమిచ్చే దాతలకు ఆదాయపుపన్ను రాయితీ గత ప్రభుత్వాలు కల్పించడంతో ఈ సంస్థల యజమానులు కొంతమంది "ఇండిపెండెంట్లు"గా MLA / MP ఎన్నికలలో పోటీకిదిగి ఓట్లను చీలుస్తున్నారు. 2020లో NDA ప్రభుత్వం ఆదాయపు పన్ను రాయితీలను కఠినతరం చేసి దేశానికి మేలు చేసింది. ఓటర్లుగా మన తప్పుని మనమే సరిదిద్దుకోవాలి తప్ప, ఎవ్వరినీ నిందించనవసరం లేదు. ఇకపై 'ఇండిపెండెంట్లు' జుగాడ్ ఓటర్ల ఉద్యమం ద్వారా కార్యకర్తలుగా నమోదయి పారదర్శకంగా అత్యంత హుందాగా ఎన్నికలలో గెలిచి ప్రజాసేవ చేయవచ్చు. ఓటర్ల ఐక్యతే దేశానికి ప్రగతి.

"ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేసి, అప్రజాస్వామికంగా నిరంకుశంగా వ్యక్తుల ఇష్టానుసారంగా నడిచే పార్టీలలో ఏ పార్టీ గెలిచినా ఓడిపోయేది ప్రజలే, కాబట్టి పార్టీలనూ రాజకీయాలనూ చట్టబద్ధంగా ప్రజాస్వామికీకరణం చేయడం అతి ముఖ్యమైన అంశం" అన్నారొక IAS విశ్రాంత మేధావి.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 17

# జుగాడ్ ఓటర్ల ఉద్యమం

ప్లాట్ నం: బి- 64, రోడ్ నం. 10, హుడా కాలనీ,
సరూర్‌నగర్, హైదరాబాద్ - 500 035
ఈమెయిల్: mpstexer@gmail.com



ఎం. పార్థసారథి
(ఫౌండర్ ప్రెసిడెంట్)

"కనువిందు కలిగించే జాతీయ పతాకం మధ్యలో కనిపించే 24 చువ్వల చక్రం మన దేశ సౌభ్రాతృత్వం కోసం 24 గంటలూ కృషి చేయాలని ఒక విప్లవాత్మక సందేశం. విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా, తల్లితండ్రులు ఉత్తమ తల్లితండ్రులుగా, ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా, వైద్యులు ఉత్తమ వైద్యులుగా, ప్రజాసేవకులు ఉత్తమ ప్రజాసేవకులుగా, న్యాయవాదులు ఉత్తమ న్యాయవాదులుగా, ప్రభుత్వోద్యోగులు ఉత్తమ ప్రభుత్వోద్యోగులుగా, పాత్రికేయులు ఉత్తమ పాత్రికేయులుగా, చివరగా ఓటరు ఒక ఉత్తమ ఓటరుగా బాధ్యతతో ప్రవర్తించినరోజే ఒక సుస్థిర సమసమాజ నిర్మాణం సాధ్యం" అన్నారింకొక IPS విశ్రాంత మేధావి.

మన రాజ్యాంగం దేశాధ్యక్షుడి నుండి గ్రామ సర్పంచ్ వరకూ జాతీయ ఎన్నికల కమిషన్ ద్వారా సర్వసమానంగా ఓటుహక్కునిచ్చి, అధికారాన్ని ఓటర్ల చేతిలో పెట్టి, మీ ప్రతినిధుల ద్వారా స్వపరిపాలన చేసుకోమని అధికారం ఇచ్చింది. నూతన రాజకీయ వ్యవస్థలతో, ఆర్థికంగా సుభిక్షంగా మన దేశాన్ని మార్చుకోవడానికి "జుగాడ్ ఓటర్ల ఉద్యమం" ఉపయోగపడుతుంది. "జుగాడ్" సమస్య నుండే పరిష్కారాన్ని వెలికితీసే - ఒక సృజనాత్మక ఆలోచనా విధానం. ఓటర్లే తమ యొక్క స్వల్ప ఆర్థిక వనరులతో స్వచ్ఛ రాజకీయపార్టీని స్థాపించుకుని, "ఓటూ మనదే-బ్యాంకూ మనదే-పార్టీ కూడా మనదే" తరహాలో మనని మనమే పరిపాలిం చుకొనే నిధుల కొరతలేని రాజ్యాంగబద్ధమైన, జాతీయస్థాయిలో, శాంతియుత- పార్టీ వ్యవస్థ నిర్మాణం.

ప్రతిపాదిత "జుగాడ్ రాజకీయ పార్టీ" వ్యవస్థలో భారతీయులందరూ ఓటర్లే. ఓటు మీది. మీకు నచ్చిన ఏ పార్టీకైనా నిర్మొగమాటంగా అత్యంత గోప్యంగా వేసుకోండి. అంతేకాదు - మీ యొక్క వ్యక్తిగత కులం, మతం, ప్రాంతం, ఆహారపుటలవాట్ల విషయాలలో రాజ్యాంగవిరుద్ధంగా పార్టీ జోక్యం చేసుకోదు, కానీ రాజ్యాంగబద్ధమైన సెక్యూలరిజం, మెజార్టీ పాలన, రిజర్వేషన్ల వంటి విషయాలలో స్పష్టమైన నిర్వచనాలతో పాటు సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా నియంత్రణ ఉంటుంది. ఓటరుల యొక్క మద్యపానం, ధూమపానం వంటి వ్యక్తిగత అలవాట్లను ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా పరిగణించదు. ఎలక్షన్లలో మన ఓట్లకై మనమే తాయిలాలు పంచిపెట్టే అవకాశం ఉండదు. "ఓటుబ్యాంక్" రాజకీయం స్థానంలో "ఓటు + బ్యాంక్" తీరులో రాజకీయ విభాగం, ఆర్థిక విభాగం విడివిడిగా పనిచేస్తాయి. పార్టీ నిర్వహణ ఖర్చులకై (50+25+15+10) ప్రతీ MLA నియోజకవర్గం ప్రాతిపదికగా ఓటర్ల భాగస్వామ్యంతో ఒక కోటి రూపాయలు మించకుండా విరాళ నిధి సేకరణ జరుగుతుంది. అంతర్గత ప్రజాస్వామ్య యుతంగా పార్టీ పదవులకై జుగాడ్ ఓటర్లు ప్రతీ మూడేళ్లకొకసారి విధిగా ఎన్నికలు జరుపుకోలేని పక్షంలో పార్టీ రద్దు అయి నిధులన్నీ దేశరక్షణ నిధికి పోతాయి. పార్టీకి సంబంధించిన విధాన నిర్ణయాలన్నీ 25 మంది కార్యకర్తలున్న అంతర్గత అధికార కమిటీ ప్రకటిస్తుంది. అనుసంధానకర్త కమిటీ నిర్ణయాలకు లోబడి వ్యవహరించవలసి ఉంటుంది.

20 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు జూనియర్ ఓటర్లు కొంతమంది, 60 నుండి 80 మధ్య వయసు సీనియర్ ఓటర్లు, ఒకేసారి చెక్కు రూపేణా ఇచ్చే 2 వేలు, 5 వేలు, లేదా 10 వేల రూపాయల జీవిత విరాళం ఎంతో విలువైనది. అదే మన బ్యాంకు. కేంద్రప్రభుత్వ ఆదాయపు పన్ను శాఖ, మరియూ కేంద్ర ఎన్నికల కమిషన్ నియంత్రణలకు లోబడి ఖర్చులుంటాయి.

# జుగాడ్ ఓటర్ల ఉద్యమం

ప్లాట్ నం: బి- 64, రోడ్ నం. 10, హుడా కాలనీ,
సరూర్‌నగర్, హైదరాబాద్ - 500 035
ఈమెయిల్: mpstexer@gmail.com



ఎం. పార్థసారథి
(ఫౌండర్ ప్రెసిడెంట్)

## పార్టీ ప్రారంభదశలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రతీ MLA నియోజకవర్గం నుండీ కనీసం ఒక కార్యకర్త ముందుకు రావాలి:

(1) కార్యకర్తకు ఒకేసారి చెక్కు రూపేణా 10వేల రూపాయలు విరాళం ఇవ్వగలిగిన ఆర్థిక స్తోమత ఉండితీరాలి. అతనికి/ఆమెకి ఏ నియోజకవర్గంలో ఓటర్ గుర్తింపు కార్డుందో అదే అతని/ఆమె యొక్క MLA నియోజకవర్గం.

(2) కార్యకర్తగా నమోదయిన తరువాత మాత్రమే, 10 నుండి 25 మంది వరకు జుగాడ్ ఓటర్ల మద్దతు మీ సమీప బంధుమిత్రుల నుండీ మీ విశ్వ సనీయతతో, బాధ్యతతో, తీసుకురాగలగాలి. మీ విరాళదాతలకు భారత దేశంలోని ఏ MLA/MP నియోజకవర్గంలోనైనా జాతీయ ఎన్నికల కమిషన్ ద్వారా జారీ చేయబడ్డ ఓటర్ గుర్తింపు కార్డు ఉంటే చాలు.

(3) నేను తొలి-కార్యకర్తగా నాయొక్క మహేశ్వరం నియోజకవర్గం నుండి 10వేలు విరాళమిచ్చి, నా ప్రతిపాదనతో 20 మంది జుగాడ్ ఓటర్ల నుండి వారి స్తోమతుకు తగ్గట్టు విరాళ సేకరణ చేయడం జరిగింది. (ప్రస్తుతం ఆ డబ్బు ఒక జాతీయ బ్యాంకు FDలో ఉంది) నేను ఏ ఎన్నికలలోనూ పోటీ చేయను.

(4) పార్టీ నిర్మాణంలోనూ విధి విధానాల నిర్ణయాలలోనూ క్రమసంఖ్యలో మొదట వచ్చిన 25 మంది కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ నిర్మాణానికి కనీసం 100 మంది కార్యకర్తలు భావిభారత భాగ్యవిధాతలుగా ముందుకు రావాలి.

(5) అంతవరకూ మనము సేకరించిన డబ్బు అత్యంత పారదర్శకంగా (50+25+15+10) అంతర్గత ప్రజాస్వామ్యంతో వినియోగించడం జరుగుతుంది.

రాబోయే "జుగాడ్ సుస్థిర ప్రభుత్వాలు" 75 శాతం మెజారిటీ ఓట్లతో-రాబోతున్నాయి. పార్టీకి సంబంధించిన మిగతా విధాన నిర్ణయాలన్నీ కనీసం 25 మంది కార్యకర్తలున్న అంతర్గత కమిటీ ప్రకటిస్తుంది. అనుసంధానకర్త అధికార కమిటీ నిర్ణయాలకు లోబడి వ్యవహరించవలసి ఉంటుంది.

**Please contact: M.Parthasarathy with (1) your MLA Constituency name (2) your name and gender (3) your age (4) your EC Voter ID (5) Contact. Cell No:**
email: mpstexer@gmail.com

గ్రామస్థాయినుండీ ఎక్కడికక్కడ ఆర్థికవనరుల వికేంద్రీకరణతో పారదర్శకంగా జరగవలసిన అధికారవికేంద్రీకరణ - "చట్టబద్ధ సుపరిపాలన ద్వారానే" సాధ్యం. దాని సాకారంకోసం కనీసం 100 మంది, "భావజాలాల సంకెళ్ళనుండీ విముక్తిచెందిన" చిత్తశుద్ధిగల, కార్యకర్తల పరిమితనిధులతో, అంతర్గత ప్రజాస్వామ్యంతో, వినూత్నమైన ఆలోచనతో, ఒక జాతీయ రాజకీయ పార్టీ వ్యవస్థ నిర్మించడమే - జుగాడ్ ఓటర్ల సంకల్పం! తద్వారా 'రాజ్యం శాశ్వతం - ప్రభుత్వాలు అశాశ్వతం' అని తెలిసిన సమర్థులైన జుగాడ్ కార్యకర్తలు "ఒక వ్యక్తి ద్వారా లభించిన ఆకర్షణలకు లొంగి" అతని పక్షాన పనిచేయరు. "అత్యధికఓటర్ల అభిమతానికి లొంగి" Jugaad ఓటర్ల పక్షాన పనిచేస్తారు.

ADVT

-16వ పేజీ తరువాయి

విద్యారంగంలో మాత్రం దారుణంగా విఫలమయ్యాం. ఇది పూర్తిగా నివారించదగ్గ వైఫల్యం. నేను దేవుణ్ణి నమ్మను. కానీ పాపం ఉందని తరచూ చెబుతుంటాను. పుట్టుకతో వివక్ష లేకుండా సామర్థ్యాన్ని వికసింప చేసుకునే అవకాశాన్ని ప్రతి బిడ్డకూ అందివ్వకపోవటాన్ని మించిన పాపం మరొకటి ఉండదు. పుట్టిన బిడ్డలకు ప్రకృతో, నమ్మితే దేవుడో ఇచ్చిన ప్రతిభాపాటవాలు వికసించనట్లయితే, సామర్థ్యం మరుగున పడిపోయి వాళ్లు మట్టిలో మాణిక్యాలుగా మిగిలిపోయినట్లయితే అంతకంటే అన్యాయం మరొకటి ఉండదు. ఆ సామర్థ్యం వికసించాలంటే మార్గం విద్య ఒక్కటే. మన దేశంలో ఆ పాపం చాలా భయంకరంగా ఉంది.

నేను గ్రామంలో చదువుకున్నాను. పంచాయతి సమితి స్కూల్‌లో తెలుగు మీడియంలో చదివాను. ఆ తర్వాత జిల్లా పరిషత్ స్కూల్లో. నేనో చిన్న స్కూల్‌లోనే చదువుకున్నా. కానీ ఆరోజుల్లో అసాధారణ నాయకత్వం ఉండేది. మౌలిక వసతులు అధ్వాన్నంగా ఉండేవి. జీతాలు తక్కువ. ఉపాధ్యాయులకు ఆరోజుల్లో నెలకు రూ.70 ఇచ్చేవాళ్లు. వర్షాకాలం వస్తే పైకప్పు నుంచి నీరు కారుతుండేది. రోడ్లు బురదమయంగా ఉండేవి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా అప్పటి ఉపాధ్యాయులు, నాయకుల వల్ల భారతదేశంలో పదుల వేల మంది తమ అంతర్గత సామర్థ్యాన్ని వికసింపచేసుకోగలిగారు. భారతదేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాలకు వెళ్లి ఎన్నో రంగాలను ప్రభావితం చేస్తున్నారు. కానీ ఈరోజు నేను అదే స్కూల్‌కో, మరో బడికో వెళ్లి చూస్తే వాటిల్లో చదువుతున్న 80 శాతం మంది పిల్లలకు భవిష్యత్తు కనిపించటం లేదు. ఎందుకంటే, ఏమాత్రం పనికొచ్చే చదువు వారికి అందటం లేదు.

మన దేశంలో కేవలం 1% మందికి మాత్రమే ప్రపంచస్థాయి చదువు అందుతోంది. ఓ 10-20 శాతంమంది బాగా కష్టపడితేనో, అదనపు శిక్షణ ఇస్తేనో ప్రపంచస్థాయిని అందుకోగలరు. మిగిలిన దాదాపు 80% మందికి ఎటువంటి అవకాశాలూ లేవు. మనల్ని రాత్రిళ్లు నిద్రపోనీయకుండా, మనలో ఆవేశాన్ని, తపనని, సంకల్పాన్ని రగల్చాల్సిన కఠోర వాస్తవమిది.

నేను కొన్ని తీవ్రమైన ప్రకటనలు చేశాను. ఆ మాటలు చెప్పేసి.. నమ్మేసేయండి అనను. కొన్ని ఉదాహరణలిస్తాను. 'అసర్' అనే ఒక సాధారణ, ప్రాథమిక స్థాయి సర్వేనే తీసుకుందాం. ఈ సర్వేను మొట్టమొదటగా నేను 2005లో అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ ఆహ్లువాలియాతో కలిసి ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఆవిష్కరించాను. ఆ సర్వే ప్రాథమిక స్థాయి సర్వే ఎందుకంటే, అందులో పెద్ద కాన్సెప్టులేమీ ఉండవు. కూడిక, తీసివేత, భాగాహారం చేయటం తప్ప.. అవి ఎందుకు చేయాలి, నిజజీవితంలో అవసరాలకు వాటిని ఎలా ఉపయోగించాలి వంటివేమీ అందులో అడగరు. 76-45 తీసివేయండి, 365/7 భాగించండి, లేదూ ఓ కూడిక, ఒక పేరాగ్రాఫ్ చదవటం వంటివి కేవలం చేసి చూపటం మాత్రమే ఇందులో ఉన్నాయి. 2005లో మొట్టమొదటి సర్వే నుంచి ఇప్పటి దాకా దాదాపు ప్రతి ఏడూ వస్తున్న ఈ సర్వేలో పిల్లల అభ్యసన ప్రమాణాలు దిగజారటమే తప్ప పెరగటం లేదు. ఇటీవలి సర్వేల్ని చూస్తే, ప్రభుత్వ, ప్రయివేటు తేడా లేకుండా 8వ తరగతి చదువుతున్న పిల్లల్లో, 25% మందికి 2వ తరగతి పాఠ్యాంశంలోని ఒక పేరా చదవటం రాదు. 40% మందికి ఒక చిన్న రెండంకెల తీసివేత రాదు. దాదాపు 60 శాతంమందికి మూడంకెల సంఖ్యను ఒక అంకెతో భాగించటం చేతకాదు. మళ్లీ చెబుతున్నాను, ఎందుకు తీసివేత, భాగాహారం చేయాలన్న ప్రశ్నల్నేమీ వీరిని అడగలేదు.

ఇక హైస్కూలు విద్యార్థుల్ని ఇలాంటి ప్రశ్నల్ని అడిగిన 'పీసా' (ప్రోగ్రాం ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ అసెస్‌మెంట్) అనే సర్వేనే చూద్దాం. ఈ సర్వేను మొదట్లో సంపన్న దేశాలు తమ విద్యార్థుల

## కులం ప్రభావాన్ని తొలగించాలి, పనికొచ్చే ప్రతి పనికీ మెరుగైన ఆదాయం లభించే ఏర్పాటు చేయాలి

కులవ్యవస్థను పాటించకూడదని మనలో పలువురికి మనసులో ఉన్నా, కులం ప్రభావం వల్ల కొన్ని పనులు ఎక్కువ, కొన్ని తక్కువ అనే భావం మన మనసుల్లో పాతుకుపోయిందనేది వాస్తవం. కానీ నేనెప్పుడూ చెబుతుంటాను- మనకు దూరంగా ఉండే కలెక్టర్‌కన్నా, మనకు దగ్గరలో ఉండే ప్లంబర్ ఎంతో మనకు ఎంతో ముఖ్యం. మన ఇంట్లో మురుగునీరు సరిగా పారకుండా నిలిచిపోతే, దాన్ని మరమ్మతు చేసే ప్లంబర్ లేకుంటే మనకు నరకమే. కానీ మన జీవితకాలంలో ఎప్పుడూ కలెక్టర్‌ని చూడకపోయినా మనకు అంత నష్టమేమీ ఉండదు. ఇది కొంత పరుషంగా అనిపించినా, మనకు నిత్యజీవితంలో అవసరమైన ప్రతి పనీ మనకు ముఖ్యమేనని, గౌరవప్రదమైనదేనని గుర్తించటం ఎంతో అవసరం. చిన్న పని, పెద్ద పని అంటూ ఉండవని, సమాజానికి ఉపయోగపడే ప్రతి పనీ విలువైనదనే సంకేతం కేవలం ప్రభుత్వం, విద్యావిధానం నుంచే కాకుండా సమాజం నుంచి కూడా బలంగా జనంలోకి వెళ్లాలి. ఇటీవల కొంత మార్పును చూస్తున్నాను. కొంతమంది యువకులతో మాట్లాడినప్పుడు పెయింటింగ్, చెక్కపని వంటివి చేస్తున్నామని చాలా సంతోషంగా చెబుతున్నారు. ఎంతొస్తుంది బాబూ అంటే.. నెలకు రూ.30,000, 40,000 అంటూ చెబుతున్నారు. ఇలాంటి పనులకు డిమాండ్-సప్లయ్ మధ్య అంతరాలు లేకుండా వ్యవస్థీకృతం చేస్తే మంచి ఆదాయం నిలకడగా లభిస్తుంది. డబ్బు కనిపిస్తుంటే, పనులకు క్రమంగా గౌరవం కూడా పెరుగుతుంది. పైసామే పరమాత్మ. ఒకపక్క ఆ పని చేస్తూ, మరోపక్క కులం ప్రభావాన్ని తొలగిస్తూ డిగ్నిటీ ఆఫ్ లేబర్ సంస్కృతిని పెంచాలి. నూతన విద్యావిధానంలో వృత్తి విద్యకు ప్రాధాన్యత ఇవ్వటం ఇందుకు దోహదం చేస్తుంది.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 20



అభ్యసన సామర్థ్యాలను తోటి దేశంతో పోల్చుకుని ఎక్కడ లోపాలున్నాయో అంచనా వేసుకుని మెరుగుపరచుకునేందుకు ప్రారంభించాయి. ఆ తర్వాత ఇతర దేశాలు కూడా ఇందులో పాల్గొనటానికి ముందుకొచ్చాయి. 2009లో ఇండియా కూడా పాల్గొంది. ఆ ఏడాది మనతోపాటు 74 దేశాలు పాల్గొంటే, మన దేశానికి చివరి నుంచి రెండో స్థానం వచ్చింది. కిర్గిజిస్థాన్ అనే ఒక దేశం ఉండబట్టి అదృష్టవశాత్తూ మనకు చిట్టచివరి స్థానంలోకి చేరలేదు. ఈ సర్వే ఫలితాలపై దేశవ్యాప్తంగా నేను పెద్దఎత్తున ప్రచారం చేశాను. పాలకుల్ని, అధికారుల్ని సిగ్గుపడేలా చేయటం, సమీక్షించుకుని లోపాల్ని దిద్దుకునేలా చేయటం నాలాంటి వాళ్ల ఉద్దేశం. కానీ ప్రభుత్వం ఆ పని చేయకుండా.. ఇక ముందు పీసా సర్వేలోనే పాల్గొనబోమని ప్రకటించింది. అందుకే ఇప్పటికీ 2009 పీసా ఫలితాల్నే ప్రస్తావించాల్సి వస్తోంది. ఇటీవల మళ్లీ పీసాలో పాల్గొంటామని భారత్ ప్రకటించింది. అయితే 2021లో ఈ సర్వేలో కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ స్కూళ్లు మాత్రమే పాల్గొంటాయని ప్రభుత్వం తేల్చిచెప్పింది. అంటే మనకున్న అత్యుత్తమ స్కూళ్లను ప్రపంచం ముందు షోకేస్‌లో పెడుతున్నామన్నమాట. పిల్లల్ని చదివించటం కోసం మన దేశంలో తల్లిదండ్రులు తమ అవసరాల్ని మానుకుని మరీ అపార త్యాగాలు చేస్తున్నారు. రెక్కాడితే డొక్కాడని వారు కూడా అప్పులు చేసి మరీ పిల్లల్ని చదివిస్తున్నారు.

## 5వ తరగతి వరకు మాతృభాష/స్థానికభాషలో బోధన అవసరం

మనకు ఇష్టమున్నా లేకున్నా ఇంగ్లీషు మీడియంలో బోధన మీదకు మనకు నమ్మకం ఉంది. సహజం. మనం మాతృభాష, సంస్కృతి అంటే.. పేదలకు భాష, సంస్కృతి, మిగిలినవాళ్లకేమో ఇంగ్లీషు మీడియం చదువులా అనే ప్రశ్న తలెత్తుతుంది. కానీ సమస్య మాతృభాషా, ఇంగ్లీషా అన్నది కాదు. పిల్లలకు క్లాసులో చెప్పేది అర్థం కావటం అసలు విషయం. 1916, ఫిబ్రవరి 4న బనారస్ హిందూ యూనివర్సిటీలో గాంధీజీ ఒక చరిత్రాత్మక ప్రసంగం చేశారు. డా॥ అనిబిసెంట్ అధ్యక్షత వహించిన ఆ సమావేశంలో లార్డ్ హిగ్గిన్‌బోథమ్స్ కూడా పాల్గొన్నారు. ఆ సమావేశంలో గాంధీ మాట్లాడుతూ, మనం ఎంతగా ఇంగ్లీషు చదువుకున్నా, లండన్‌లో ఉండి వచ్చినా హిగ్గిన్‌బోథమ్స్ కంటే గొప్పగా ఇంగ్లీషులో మాట్లాడలేం. అలాగే హిగ్గిన్‌బోథమ్స్ మన స్థానిక భాషలో మనలా ప్రభావశీలంగా మాట్లాడలేరు" అని స్పష్టం చేశారు. పిల్లలకు అర్థంకాని భాషలో చదువు నేర్పించటం వల్ల మన దేశం ఎన్ని విద్యాసంవత్సరాలను నష్టపోయిందో, ఎంతమంది మేధావుల కృషిని సొంతం చేసుకోలేకపోయిందో గాంధీజీ గణాంకాలతో సహా వివరించారు. ఆయన ఆ ప్రసంగం చేసిన 104 తర్వాత కూడా వాస్తవం అదే. చదువు చెప్పటం అంటే విషయాన్ని పిల్లలకు అర్థమయ్యే భాషలో చెప్పటం. ఇంగ్లీషు తెలియని మాస్టారు ఇంగ్లీషు తెలియని పిల్లలకు ఇంగ్లీషులో బోధిస్తే ఏం చదువు వస్తుంది? మనల్ని మనం మోసం చేసుకోవటం అవుతుంది. కాబట్టి పిల్లలకు ఏ భాషలో చెబితే అర్థమవుతుందో, వాళ్లకు అదే భాషలో చదువును ప్రారంభించాలి. దాన్ని మాతృభాష అనుకోవచ్చు, స్థానిక భాష అనుకోవచ్చు.. ఆ భాష ఏదైనా పిల్లలకు అర్థమయ్యే భాష కావాలి. స్కూల్‌లో చేరినప్పుడు అదే వారికి తొలి మాధ్యమం కావాలి. దాంతో పాటు ఇంగ్లీషును పరిచయం చేయవచ్చు. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని హైస్కూళ్లను కొన్ని ప్రాతిపదికల మీద 'సక్సెస్' స్కూళ్లుగా గుర్తించి అందులో ఆంగ్ల మాధ్యమాన్ని కూడా ప్రవేశపెట్టారు. కొందరు తెలివైన పిల్లలు, చురుకైన తల్లిదండ్రులు ఆంగ్ల మాధ్యమాన్ని ఎంచుకున్నారు. నేను కొన్ని సక్సెస్ స్కూళ్లను సందర్శించినప్పుడు వారి అభ్యసన ప్రమాణాలు మెరుగ్గా కనిపించాయి. ఐదో తరగతి వరకు మాతృభాష/స్థానిక భాష మాధ్యమంలో చదువుకోవటం వల్ల అవసరమైన పునాది వారికి ఏర్పడింది. అందువల్లే 6వ తరగతిలో సక్సెస్ స్కూల్‌లో ఇంగ్లీషు మీడియం చదువులను వాళ్లు తేలిగ్గా ఆకళింపు చేసుకున్నారు. ఇది సరైన పద్ధతి. అంతే తప్ప ఓనమాలు దగ్గర్నుంచే ఇంగ్లీషు మీడియం అంటే భారతీయ భాషల్లోని పిల్లల విద్యాప్రమాణాలకు నష్టం చేయటమే అవుతుంది. ఐదో తరగతి వరకు అలా వారికి ఇంట్లో, సమాజంలో మాట్లాడే భాషలోనే బోధిస్తే, ఆ తర్వాత 6 నుంచి 8వ తరగతి వరకు తెలుగును, ఇంగ్లీషును కలిపినట్లు మిక్స్‌డ్‌గా బోధించవచ్చు. 9, 10 తరగతులు వచ్చేసరికి వారికి ఇంగ్లీషు పరిజ్ఞానం అలవడుతుంది కాబట్టి.. అక్కడ్నుంచి ఆంగ్లంలో బోధించవచ్చు. స్కూలులో ఆ తరగతులు అయ్యాక పూర్తిగా ఇంగ్లీషు మీడియంలో బోధించవచ్చు. ఇది తప్ప వేరే పరిష్కారం లేదు. మిగతావన్నీ ఆత్మవంచన. మనలో చాలామంది తెలుగు మీడియంలో చదువుకున్నారు. నేను కూడా. కానీ నేను ఇప్పుడు ఇంగ్లీషులోనే ఆలోచిస్తాను. ఎవరితోనైనా తెలుగులో మాట్లాడేటప్పుడు ప్రతి పదాన్నీ ఇంగ్లీషు నుంచి అప్పటికప్పుడు తెలుగులో అనువదించుకుంటుంటాను. ఆలోచన, అధ్యయనం, సంభాషణ, సంపర్కం, రాత అన్నీ ఇలా ఇంగ్లీషు నుంచే నాకు అలవాటైపోయింది. అంచేత తెలుగు మీడియమా, ఇంకో మీడియమా అని కాకుండా విద్యార్థి కాన్సెప్టులను నేర్చుకోవటానికి ఏది ఉపయోగపడుతుంది అన్నది ముఖ్యం. కాన్సెప్టులు పట్టుబడకుండా మిడిమిడి జ్ఞానంతో ఇంగ్లీషో, తెలుగో, మరోటో అనుకుంటే ఉపయోగమేంటి? మన ముందుకు ఓ అద్భుతమైన స్కాలర్ వచ్చి చైనా వారి మాండరిన్ భాషలో మాట్లాడారనుకోండి. ఆయన నోబెల్ బహుమతి విజేతే అయినా మనకేమీ అర్థం కాదు కాబట్టి ఉపయోగమేంటి? మరి ఇంగ్లీషు తెలియని పిల్లలకి ఇంగ్లీషులో బోధన కూడా మాండరీనే గదా. దీనికి పెద్ద తెలివితేటలు అక్కర్లేదు. ఇంగితజ్ఞానం ఉంటే చాలు. పిల్లలకు తెలియని భాషలో కాకుండా, తెలిసిన భాషలో పాఠాలు చెప్పాలి. నూతన విద్యావిధానం ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొంది.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 21



ప్రభుత్వాలు కూడా తక్కువేం ఖర్చు పెట్టటం లేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్నే తీసుకుంటే, 66 లక్షల మంది పిల్లలు ఈ రెండు రాష్ట్రాల్లో పాఠశాల విద్యలో ఉన్నారు. ఏటా దాదాపు రూ.55,000 కోట్లను తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఖర్చు పెడుతున్నాయి. అంటే ఏడాదికి ఒక్కో విద్యార్థి మీద రూ.80,000 – 85,000. చదువంటే మన సమాజంలో ఎంతో విలువుంది. ఇటీవల సివిల్ సర్వీస్ ఫలితాలు వస్తే అందులో నెగ్గినవారికి ఎంత గౌరవం, ఎంత ప్రచారం జరిగింది! అలాగే ఐఐటీలు, ఐఐఎంలు వంటి వాటిల్లో విజయాల్ని మనమెంతో గొప్పగా చూస్తాం. విద్యకు ప్రాధాన్యతనివ్వటం తరతరాల భారతీయ సంస్కృతిలో భాగం. కానీ విద్యలో సక్సెస్‌కి మన నిర్వచనానికి అభ్యసన సామర్థ్యాలు కొలమానం కాకపోవటం పెద్ద సమస్య.

పీసా సర్వేనే చూడండి. 15 ఏళ్ల వయసులో ఉన్నవారికి చదువులో ఏమి అర్థమవుతోంది, ఎంత తర్కబద్ధంగా ఆలోచిస్తున్నారు, ఏ రకంగా విశ్లేషిస్తున్నారు, నేర్చుకున్న అంశాల్ని జీవితావసరాలకు ఎలా ఉపయోగిస్తున్నారు అని అంశాల్ని మూడు సబ్జెక్టులలో పరీక్షించారు. భాషలో ఒక పేరా చదివితే ఏం గ్రహించగలుగుతున్నారు, ఎంత అర్థమవుతోంది వంటివి, లెక్కల్లో కాన్సెప్టులు, నిజజీవితంలో ఓ సాధారణ కాన్సెప్ట్‌ను అప్లయ్ చేయటం. అలాగే సైన్స్‌లో ఫార్ములాలనేమీ అడగలేదు. తర్కాన్ని, ఒక అప్లికేషన్‌ని పరీక్షించేటప్పుడు సింపుల్ కాలుక్యులేషన్‌ని రూపొందించే సామర్థ్యాన్ని బేరీజు వేశారు. 7 లేదా 8వ తరగతి విద్యార్థులు తేలిగ్గానే పాసవగలిగే ప్రశ్నలివి. కానీ మనం అట్టడుగు స్థానాల్లో నిలిచాం.

మన విద్యావ్యవస్థ ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది. దీన్ని పునర్నిర్మించే విధానం కావాలి. తరగతి గది పొడుగెంత, వెడల్పెంత, ఎంతమంది టీచర్లు ఉన్నారు.. వంటివి విద్యలో సాధారణాంశాలు. కానీ కావలసిందల్లా వీటన్నిటినీ పరిష్కరించగలిగిన ఒకే ఒక్క మౌలికాంశం– పిల్లల సామర్థ్యం మెరుగవుతోందా, వారు వికసిస్తున్నారా, తాము నేర్చుకున్నవాటిని నిజజీవితంలో ఉపయోగించగలుగుతున్నారా, తమ అంతర్గత శక్తిని ఆవిష్కరించుకోగలుగుతున్నారా.. అన్నది. సమాజానికి ఉపయోగపడుతూ తాము ఉత్పాదకంగా ఎదగగలిగే శక్తిని పిల్లలు పెంచుకోగలిగారా, ఆర్థిక వ్యవస్థలో భాగం కాగలుగుతున్నారా అన్నదే అసలు లక్ష్యం. నూతన విద్యావిధానం ఈ కాన్సెప్ట్‌తో వచ్చింది. గత 40 ఏళ్లుగా మన విద్యావిధానం ఎందుకింత దారుణంగా విఫలమైంది? మనం అనేక కారణాలు చెప్పుకోవచ్చు.

నూతన పాలసీ గురించి చెప్పే ముందు ఇక్కడో విషయం.

ఎంసెట్, ఐఐటీ, ఐఐఎం, ఐఏఎస్ వంటి వాటిల్లో విజయాల్ని సక్సెస్‌గా గుర్తిస్తున్న సమాజం మనం. ఏదోకరకంగా ఇలాంటి పరీక్షల్లో ర్యాంకుల్ని కోరుకుంటున్నాం తప్ప.. విద్యలో సక్సెస్‌కి అర్థవంతమైన నిర్వచనాన్ని ఇవ్వలేకపోయాం. సక్సెస్‌ని వివేకవంతంగా, నిజాయతీగా కొలవలేకపోతున్నాం. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను బేరీజు వేయటానికి మనం ఉపయోగించే పరీక్షలు లేదా పద్ధతులు లోపభూయిష్టంగా ఉన్నాయి. బట్టీకొట్టటం, మాస్ కాపీయింగ్‌లే పరీక్షల ఫలితాల్ని నిర్ణయిస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇంటర్మీడియెట్‌లో 99% వచ్చినవాళ్లు వందల మంది, వేలమంది కూడా ఉంటారు. 99 శాతం అంటే మామూలు. 99.5% వస్తే ఒకే, 99.8, 99.9 శాతం వస్తే అప్పుడు గొప్ప. లాంగ్వేజిలతో కూడా కలిపి. ఆ భాషలో ఒక్క వాక్యాన్ని కూడా రూపొందించలేకపోయినా ఇన్ని మార్కులు వస్తున్నాయి. ఇవన్నీ

## నెలకు రూ.1,000 - 1,500 పేద తల్లిదండ్రులకు అందించాలి, రిటైరయ్యే టీచర్ల వల్ల మిగిలే డబ్బును ఇటు మళ్లిస్తే చాలు

భారతదేశంలో మొత్తం ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లలో 24 కోట్ల మంది పిల్లలు చదువుతున్నారు. ఇందులో దాదాపు 45–50 శాతం మంది ప్రయివేటు స్కూళ్లలో ఉన్నారు. గత 10–15 సంవత్సరాలలో ప్రభుత్వ స్కూళ్లపై లక్షల కోట్లు ఖర్చు పెట్టగా, వాటిల్లో పిల్లల సంఖ్య 20% మేర తగ్గింది, ప్రైవేటు స్కూళ్లలో పెరిగింది. డబ్బున్నవాళ్లు ప్రైవేటు స్కూళ్లలో పూర్వమే చేరారు. మరి కొత్తగా గత కొన్నేళ్లలో ఆ స్కూళ్లలో చేరిందెవరు? పేదలు. చాలామంది శక్తికి మించి ఖర్చు పెట్టి తమ పిల్లలేమన్నా బాగుపడతారేమోనన్న ఆశతో ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రైవేటా, ప్రభుత్వమా అని ఆలోచించటం సరికాదు ప్రభుత్వానికి. విద్యలో బిడ్డ కేంద్రంగా ప్రభుత్వ ఆలోచన ఉండాలి. బిడ్డకి మంచి చదువు వస్తున్నదా లేదా? అన్నదే ప్రధానాంశం కావాలి. ప్రభుత్వమా, ప్రయివేటా అని చూడకూడదు. ఆ స్కూళ్లలో ప్రమాణాల మీద దృష్టి పెట్టాలి. అలాగే పేదల పిల్లలు గతిలేక ప్రైవేటు స్కూళ్లకి వెళ్తున్నప్పుడు వారికి ప్రభుత్వ సాయం అందటం అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో బిడ్డ మీద ఏడాదికి రూ.80,000 - 90,000 ఖర్చు పెడుతున్నారు. అంత డబ్బు ఇవ్వలేం. ఏడాదికి రూ.15,000 మేరలో పరిమితి విధించి, నెలకు రూ.1,000 - 1,500 ఇవ్వొచ్చు. ఇది అదనపు భారం లేకుండానే ప్రభుత్వం చేయవచ్చు. ఇందుకు నేను ఒక మార్గం చూపాను. ఉదాహరణకు ఉపాధ్యాయులు ఏటా 3% మంది రిటైరవుతున్నారు. మన జనాభా పెరుగుదల వేగం తగ్గి క్రమంగా నియంత్రణలోకి వస్తూండటం వల్ల పిల్లల సంఖ్య తగ్గుతుంది. పిల్లల సంఖ్య పెద్దఎత్తున పెరుగుతుండటమనేది పూర్వకాలపు ఆలోచన. ఇప్పటికే మనకు ఒక్కో విద్యార్థికి 17, 18 నిష్పత్తిలో ఉపాధ్యాయులున్నారు. అందువల్ల టీచర్లను కొత్తగా పెట్టుకోకుండా రిటైరైన టీచర్లకు ఏటా ఇచ్చే డబ్బును పేదవిద్యార్థులకు ఇచ్చే ఏర్పాటు చేయవచ్చు. ఇలా ఏడాదికి 5 లక్షల మందికి పిల్లలకు ఆర్థికసాయం అందించవచ్చు. ఇలా చేస్తే ఓ మూడేళ్లలో పేదలందరికీ ఆర్థికసాయాన్ని ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థికభారం లేకుండానే అందించవచ్చు. కాబట్టి ప్రభుత్వమా, ప్రయివేటా అని కాకుండా.. పిల్లలకు మంచి విద్య అందటం, పేద తల్లిదండ్రులపై ఆర్థికభారం లేకుండా ఉండటం అనేవి గీటురాళ్లు కావాలి. ఇదే ధ్యేయంగా పెట్టుకుంటే విద్యారంగంలో మంచి ఫలితాల్ని సాధించగలం.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 22



## ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు పెద్దపీట

మన దేశంలో పేదరికం ముద్రలు ఇంకా కొనసాగుతుండటం వల్ల మనలో చాలామంది ధైర్యం చేసి కొత్త ప్రయత్నం చేయకుండా, అప్పటికే ఉన్న మార్గాల్లోనే నడవటానికి మొగ్గు చూపుతుంటారు. ఎంత చిన్నదైనా ప్రభుత్వోద్యోగం, రిస్కులేని ఆదాయం వంటి వాటి చుట్టూనే తిరుగుతుంటారు. కానీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మన దేశ సంస్కృతిలో భాగం. అలాగే మన జనాభాలో 92% మంది అసంఘటిత రంగంలో ఉండటం వల్ల విధిలేని పరిస్థితుల్లోనే అయినా ఎంటర్‌ప్రెన్యూర్‌లలానే వ్యాపారాలు, ఇతర కార్యక్రమాలు చేస్తుంటారు. మన తోపుడుబళ్ల అమ్మకందారులు, కూరగాలమ్మే మహిళలు మొదలైనవారంతా మినీ ఎంటర్‌ప్రెన్యూర్‌లే. అయితే అది చాలదు. ఇటీవలి కాలంలో కొంత బాధ్యతాయుత రిస్కు తీసుకునైనా సొంతంగా ఏదైనా చేసుకుందామనే ఆలోచన యువతలో పెరుగుతోంది. నాణ్యమైన విద్య, దోపిడీకి ఆస్కారం లేకుండా సమానావకాశాలనిచ్చే రెగ్యులేటరీ వ్యవస్థ, చౌకరుణ పథకం, మౌలిక సదుపాయాలు వంటివి ఏర్పాటు చేస్తే, మన వద్ద కూడా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంస్కృతి గణనీయ స్థాయిలో పెరుగుతుంది. సమాజావసరాల నుంచి ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగటానికి ఆస్కారమిచ్చేరీతిలో వృత్తివిద్యా కోర్సులకు నూతన విద్యావిధానం పెద్దపీట వేసింది.

కృత్రిమ మార్కులు. అవగాహన లేకుండా, అర్థంకాకుండా, పరిజ్ఞానాన్ని వినియోగించకుండా ఏమి నైపుణ్యాలు వస్తాయి? ఆ విద్యతో వారికి ఆదాయాన్ని పొందే శక్తి ఎలా వస్తుంది? ఇలాంటి పరీక్షల విధానం ఉండబట్టే మన దేశంలో ఓ మెకానికల్ ఇంజినీర్ తన ఇంట్లో ఒక స్కూటర్‌ను బాగు చేయాలంటే చదువుకోని ఓ మెకానిక్ దగ్గరకు తీసుకెళ్తుంటాడు. ప్రపంచంలో మన దేశంలో తప్ప ఎక్కడా ఇలాంటి దృశ్యం కనిపించదు. స్కూలు, కాలేజీ స్థాయిల్లో ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో నూతన విద్యావిధానం వచ్చింది.

జాతీయ విద్యావిధానం-2020కి సంబంధించి ఇక్కడ కేవలం స్కూలు విద్య గురించే మాట్లాడతాను. నేను నూతన విద్యావిధానాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ఇన్నేళ్లలో మనం ఎందుకు విఫలమయ్యాం, ఎక్కడ పొరపాటు జరిగింది అనే అంశాల్ని నిజాయితీగా పరిశీలించటంతోపాటు కొన్ని నిర్దిష్ట పరిష్కారాల్ని అందచేసింది. ఆచరణసాధ్యమైన, వివేకంతోకూడిన రోడ్‌మ్యాప్‌ను అందించింది. ఒక కీలకమైన సంధిదశలో చిత్తశుద్ధితో చేసిన లోతైన ప్రయత్నమిది. నూతన విద్యావిధానానికి కస్తూరి రంగన్ కమిటీని ప్రకటించినప్పుడు వారిని బెంగళూరులో మొట్టమొదట కలిసింది నేనే. అరగంట సేపు అనుకున్న సమావేశం కాస్తా యాదృచ్ఛిక కారణాలు కలిసిరావటం వల్ల రెండున్నర గంటలకుపైగా సాగింది. ఈ విధానం రూపొందించే క్రమంలో పరిణామాలు కూడా ఎప్పటికప్పుడు నాకు తెలుస్తూనే ఉన్నాయి. ఒక గుణాత్మక మార్పునకు నూతన విద్యావిధానం దోహదపడుతుంది.

మొట్టమొదటిసారిగా విద్యార్థి ఎదుగుదల చుట్టూ ఫలితాలను విద్యావ్యవస్థకు కేంద్రబిందువుగా చేసింది నూతన విద్యావిధానం. మనకున్న విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) ఈ విద్యాప్రమాణాల గురించి తప్ప మిగతావన్నీ ఉన్నాయి. క్లాస్‌రూంలు, భవనాలు, ఉపాధ్యాయులు వంటివన్నిటినీ వర్ణించిందా చట్టం. ఒక్కవాక్యంలో చెప్పాలంటే.. మంచి ఉద్దేశంతో చేసిన చెడ్డచట్టం అది. అదేరీతిలో కొత్తచట్టం గురించి ఒక్క వాక్యంలో చెప్పాలంటే.. పరిస్థితులకనుగుణంగా మలచుకునే వెసులుబాటుతో విద్యాప్రమాణాలను పెంచే విధానం.

బట్టీపట్టటం కాకుండా.. పిల్ల, పిల్లవాడికి అర్థమైందా లేదా అని చూడటం ఇందులో ముఖ్యం. పాఠ్యాంశాలే కాకుండా పాఠ్యేతర అంశాలకు(ఎక్స్‌ట్రా కరిక్యులర్) గుర్తింపు ఇప్పటిదాకా మన విద్యలో లేదు. కానీ కొత్త విధానంలో పాఠాలతోపాటు ఎక్స్‌ట్రా కరిక్యులర్‌కు కూడా ప్రాధాన్యత కల్పించారు. వ్యక్తిత్వ వికాసం, ఇతరులతో మాట్లాడే, వ్యవహరించే నైపుణ్యాలు, నాయకత్వం వహించటం వంటివి నూతన విధానంలో భాగంగా ఉన్నాయి. వీటి గురించి ప్రత్యేకించి చెప్పాలా, చదువుకుంటే రావా?.. అని ఎవరైనా అనుకోవచ్చు. కానీ మన పాఠశాల చదువులు జీవితంలో పనికొచ్చేలా

## స్కూళ్లను బాగుచేయాలని లోక్‌సత్తావాళ్లు ప్రయత్నిస్తే తిట్టిపోశారు, విద్యలో సమాజ భాగస్వామ్యం ఎంతో కీలకం

విద్యలో సమాజం పాత్ర ఉండాలని కొత్త విద్యావిధానం నిక్కచ్చిగా చెప్పింది. ఇప్పటిదాకా ఇదో అంతర్లీన భావనే. నా ప్రభావంతో లోక్‌సత్తా ఉద్యమంలోని కొందరు పాఠశాల విద్య ప్రక్షాళన మీద దృష్టి సారించారు. కొందరు కొన్ని స్కూళ్లను ఎంచుకుని బాగు చేసే ప్రయత్నం చేశారు. కానీ వారి మీద టీచర్లే పోట్లాటకు దిగారు. కొన్నిచోట్ల తిట్టిపోశారు. నీకేంటయ్యా స్కూలుతో పని.. అని తరిమికొట్టే ప్రయత్నం చేశారు. నిన్న గాక మొన్న తెలంగాణలోని ఓ సర్పంచ్ నాకు మెస్సేజి పెట్టాడు. స్కూలును బాగుచెయ్యాలనుకుంటే, నన్నో విలన్‌లా చిత్రీకరిస్తున్నారని వాపోయాడాయన. ఎవరైనా విషయ పరిజ్ఞానమున్నవాళ్లు వచ్చి స్కూల్‌లో పిల్లలకు ఓ సబ్జెక్ట్‌లో పాఠం చెబుతామంటే నువ్వెవరు చెప్పటానికి అంటే అది విద్యాసంస్థ ఎట్లా అవుతుంది? జవాబుదారీతనంలేని ఓ వికృత సంస్కృతిని విద్యావ్యవస్థలో పెంచి పోషించాం. ఈ మూస విద్యావిధానంలో పౌర సమాజం, తల్లిదండ్రులు, వ్యక్తుల పాత్రను వ్యవస్థీకృతంగా పెంచే సవివరమైన ఏర్పాటు నూతన విద్యావిధానంలో చేశారు. విద్యావ్యవస్థలో నాణ్యత కేవలం ప్రభుత్వాల వల్ల అయ్యే పని కాదు. క్రమక్రమంగా మనందరం కూడా భాగస్వాములం కావాలి. ఇది నాకు ఎంతో సంతోషం కలిగించే అంశం.

## మన సంస్కృతి, చరిత్రలను నేర్చుకునే అవకాశం కూడా

నూతన విద్యావిధానంలో మన సంస్కృతి, చరిత్రలను నేర్చుకునే అవకాశాలు గొప్పగా కాకపోయినా గణనీయంగా మెరుగవుతాయి. మన ఉపాధికి అవసరమైన అంశాల్నే కాకుండా మనకు ఇష్టమైనవి కూడా ఎంచుకునే అవకాశాల్ని ఈ విధానం కల్పించింది. గతంలోలా ఎంపీసీ, బైపీసీ వంటి చట్రాల్లోనే విద్యార్థులు ఉండనక్కర్లా. లెక్కలతోపాటు చరిత్ర చదవొచ్చు, బయాలజీతోపాటు ఆర్ట్ నేర్చుకోవచ్చు, కెమిస్ట్రీతోపాటు కామర్స్ అధ్యయనం, ఇంకో కాంబినేషన్‌తో డేటా సైన్స్ చేయవచ్చు. బహుళ ఐచ్ఛికాలతో భుక్తికి, ఆసక్తికి అవకాశం కల్పించటం వల్ల మెరుగైన సమాజం సాధ్యమవుతుంది. ఏటా మన విద్యార్థులు పెద్దసంఖ్యలో అప్పులు చేసి మరీ వెళ్లి చదువుకునే అమెరికాలో 'శాట్' వంటి స్కోర్‌లతోపాటు స్వచ్ఛంద సేవ, సమాజం గురించిన అవగాహన వంటి వాటిని కూడా పరిగణలోకి తీసుకుని యూనివర్సిటీలో అడ్మిషన్ ఇస్తారు. మన దేశంలో కేవలం సబ్జెక్టులో మార్కుల్నే ఇప్పటిదాకా పరిగణలోకి తీసుకుంటున్నారు. అలాగే పౌరసత్వం, మన చరిత్ర, సంస్కృతి, భాషల గురించిన ప్రస్తావన ఉంది. నూతన విద్యావిధానం ప్రతిపాదించిన ఇటువంటి మార్పులన్నీ కాలక్రమంలో కనిపించేవి. దురదృష్టవశాత్తూ మన దేశంలో ఒకరి మీద ఒకరికి నమ్మకం లేదు. ఇప్పటిలా మార్కులు, ర్యాంకులతో కాకుండా రేపొద్దున స్వతంత్రంగా సబ్జెక్టివ్‌గా మూల్యాంకనం ఇస్తే నమ్మకం కలిగే పరిస్థితి లేదు. కొంత టైం పడుతుంది. కానీ అభ్యసన సామర్థ్యాల అంచనా తీరు మాత్రం మారుతుంది. నూతన విధానంలో కోచింగ్ సెంటర్ల పాత్రను కూడా ప్రస్తావించి, బండగా బట్టీ పట్టించే ర్యాంకుల పద్ధతిని సమూలంగా మార్చాలని బలంగా ప్రతిపాదించారు. ఆచరణలో ఇది వెంటనే సాధ్యమవటం కష్టమైనా కనీసం ఒక స్పష్టమైన సంకల్పం. పిల్లలకు నాణ్యమైన విద్య అందటం అనేది జరిగితే మిగిలినవన్నీ దాన్ని అనుసరిస్తాయనటంలో సందేహం లేదు.

లేవనటానికి ఓ ఉదాహరణ చెబుతాను. ఈమధ్య 14–15 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థులను గడియారం చూసి సమయం చెప్పమంటే, అందులో 50 శాతం మంది మాత్రమే గంటలు, నిముషాలు సహా చెప్పగలిగారు. 80% మంది కేవలం గంటల ముల్లు ఎక్కడుందో మాత్రమే చెప్పగలిగారు. మార్కెట్‌లో కూరగాయల్ని తూకం వేయటానికి రాళ్లు పెట్టమంటే.. ఉదాహరణకు 2 కిలోల 700 గ్రాముల వంకాయల్ని తూకం వెయ్యమంటే 50 శాతం మంది ఆ పని చేయలేకపోయారు. ఇది ఎప్పటి సంగతో కాదు. 2020లో పరిస్థితి. కాబట్టి జీవితానికి పనికొచ్చే పరిజ్ఞానం కావాలి మనకు.

### అందరూ ఆమోదించేరీతిలో రిజర్వేషన్లకు ప్రత్యామ్నాయాన్ని అందించాం, అమలుకు ప్రభుత్వాలకే ఇంకా ధైర్యం చాలటంలా

రిజర్వేషన్లు పొందే అర్హత ఉండి అది పొందాలన్న కోర్కె ఉంటే తప్ప అధికారిక పత్రాల్లో కులం పేరును ఎవరూ నమోదు చేయనక్కర్లేదు. రెండోది, రిజర్వేషన్ల పరంగా రికార్డుల్లో అవసరం కాబట్టి స్కూలు రికార్డుల్లో తప్పని పరిస్థితి. అసలు రిజర్వేషన్లే అవసరం లేని రీతిలో, కులాన్ని, ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుంటూనే ఇతర వర్గాలకు కూడా న్యాయం జరిగేలా కాలక్రమేణా రిజర్వేషన్లను తొలగించే మార్గం ఒకటి నేను ప్రతిపాదించాను. సవివరంగా రాశాను. నా వెబ్‌సైట్‌లో చూడవచ్చు. దీన్ని అందరూ ఆమోదిస్తారు. కానీ దాని అమలుకు ధైర్యం, చిత్తశుద్ధి కావాలి. ఆ ప్రయత్నం రాజకీయ పార్టీలు చేయటంలా. పట్టుకుంటే కరెంట్ షాక్ కొడుతుందన్న భయంతో ఏదో కొనసాగిస్తున్నారు. కాబట్టి ఆ పరిష్కారం వచ్చే లోగా కులం, మతం వంటి వివరాల్ని రిజర్వేషన్ల కోసం తప్ప ఎక్కడా ప్రస్తావించనక్కర్లేదు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో సరాసరిన 17, 18 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. మంచి చదువుకు ఇది సరిపోయే నిష్పత్తి. కానీ ఉపాధ్యాయులు, పిల్లల సంఖ్య చాలాచోట్ల హేతుబద్ధంగా లేకపోవటం వల్ల సరైన చదువు అందటం లేదు. కొన్ని స్కూళ్లలో వందలమంది పిల్లలున్న చోట టీచర్లు కొద్దిమందే ఉన్నారు, కొన్ని చోట్ల పిల్లలకన్నా ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారు. నేను ఈ విషయాన్ని అసెంబ్లీలో చెప్పినప్పుడు సభ మొత్తం షాక్ తింది. అప్పటిదాకా ఎవరూ ఈ విషయాన్ని పట్టించుకోలేదు. అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాలోనే కాకుండా, దేశవ్యాప్తంగా కూడా పాఠశాలల హేతుబద్ధీకరణ మొదలైంది. 30 మంది కంటే తక్కువ మంది పిల్లలున్న స్కూళ్లు దాదాపు 1,40,000 ఉన్నట్లు అంచనా. ఇలా ఉంటే ఏం నేర్పుతారు, చదువులో ఏం ఫలితాలు వస్తాయి.

ఇక ఈ పాలసీలో ఇంకో మంచి విషయం వృత్తివిద్య కోర్సులు. జర్మనీలో 70% ఒకేషనల్ కోర్సులు విద్యలో భాగంగా ఉంటాయి. అందుకే వస్తూత్పత్తుల తయారీ కేంద్రం (మాన్యుఫాక్చరింగ్ హబ్)గా ఎదిగింది. చైనాలో 50% విద్యార్థులు ఒకేషనల్ కోర్సుల్ని చదువుకుంటారు. అదే ఇండియాలో కేవలం 5% మందే ఒకేషనల్ విద్యార్థులు. ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల కన్నా ఎక్కువమంది ఇంజినీర్లను (వీరిలో అత్యధికులకు డిగ్రీ కాగితాలు తప్ప పని నైపుణ్యాలు లేకున్నా సరే) ఉత్పత్తి చేసే దేశం ప్రపంచంలో ఇండియా మాత్రమే. ఇలాంటి సవతి ప్రేమను వృత్తివిద్యల మీద చూపకుండా నూతన విధానంలో ఈ కోర్సుల్లో కూడా గ్రేడ్లు, క్రెడిట్లు ఉంటాయి. వీటిని తర్వాతి చదువులకు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. సేవారంగం, ఉత్పత్తిరంగం.. ఇలా ఏదైనా ఒకటి ఎక్కువ, ఇంకోటి తక్కువ అంటూ ఉండవు.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 24



విద్యాహక్కు చట్టం పేరుతో ప్రైవేటు స్కూళ్లకి లైసెన్సు పేరుతో సిటీలో స్కూలు ఏర్పాటుకు 2 ఎకరాల ఆటస్థలం ఉండాలనే షరతు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లు మాత్రం ఎలాగైనా నడుపుకోవచ్చుట. హైదరాబాద్‌లో 2 ఎకరాల స్థలం అదనంగా కావాలంటే ఎంత ఖర్చు? అంత ఫీజుల్ని పిల్లలకు చెల్లించటం ఎంతమంది తల్లిదండ్రులకు సాధ్యం? ఆ వంకన స్కూలు నడిపేవారిని బెదిరించి లంచాలు గుంజటానికి ఈ నిబంధన ఉపయోగపడుతోంది. నూతన విద్యావిధానంలో అటువంటి ధోరణుల్ని తొలగించి, స్వతంత్ర రెగ్యులేషన్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రయివేటు తేడా లేకుండా నిబంధనలు సులభంగా, పక్కాగా (లైట్ అండ్ టైట్) ఉండేలా ఏర్పాటు చేశారు.

విద్య పట్ల మన దేశంలో ఉన్న మక్కువ చాలా దేశాలలో కనిపించదు. మన విద్యను బాగు చేయటానికి సమాజ భాగస్వామ్యం కీలకం. ఇప్పటిదాకా ఎవరైనా స్కూలును బాగుచేస్తామంటే, మీకెందుకు ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నారు అని దాడి చేసేవారు. ఇప్పుడు కమ్యూనిటీ ఓనర్‌షిప్‌ను నూతన విధానం స్పష్టంగా పేర్కొంది. కేవలం ప్రభుత్వాలు, యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు వదిలేసేది కాదు విద్య. సమాజం కూడా పట్టించుకోవాలి. దీన్ని అధికారికంగా ప్రకటించటం ఎప్పుడో చేయాల్సిన పని.

ఇలా పలు కీలకాంశాలరీత్యా నూతన విద్యావిధానం పటిష్ఠమైన పాలసీ. అభ్యసన సామర్థ్యాల పెంపు వల్ల ఫలితాలు కొన్నేళ్లలో సాకారమవుతాయి. ఇప్పటికే మనం చాలా సమయం వృధా చేశాం. కొత్త విధానం వల్ల నాలుగైదేళ్లలో ఈ దిశగా మార్పు మొదలవుతుంది. పీసా సర్వేలో మనం 74 దేశాల మధ్య 73వ స్థానంలో ఉంటే, నూతన విద్యావిధానాన్ని సక్రమంగా అమలు చేయటం ద్వారానైనా మనం ఇప్పుడు విద్యాప్రమాణాల మీద సమగ్ర దృష్టి పెడితే రెండేళ్లలో కనీసం 30వ స్థానంలోకి చేరుకుంటాం. ఆ తర్వాత క్రమంగా మొదటిస్థాయి ర్యాంకులోకి చేరుకుంటాం. మొదటి ర్యాంకును చేరుకోవటం తక్షణం జరిగే పనికాదు. ఒక క్రమపద్ధతిలో కృషి చేయాలి. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కలేదు కదా! ఈ సర్వేలో చైనా మొదటి నుంచీ నెంబర్‌వన్ స్థానంలో ఉంది. వాళ్లు ఆ దిశగా ఎంతో దూరదృష్టితో ఆలోచించి అందుకు తగ్గట్లు కృషి చేస్తున్నారు. మంచి చదువు అందకుండా మనం చదువు గురించి ఎంత మాట్లాడుకున్నా వృధా. మంచి చదువుంటేనే కుల వివక్ష పోతుంది, సమానత్వం సాధ్యమవుతుంది, ఆర్థిక ప్రగతి సాకారమవుతుంది. మంచి చదువుకు పునాది పాఠశాల విద్యలోనే పడాలి. ఇందులో ఇంకో అభిప్రాయానికి అవకాశమే లేదు. ముఖ్యంగా పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య కంటే మరేదీ ఎక్కువ కాదు. ఉన్నత విద్య విషయంలో కూడా నూతన విద్యావిధానాన్ని కూడా నూతన విద్యావిధానం లోతుగా అధ్యయనం చేసింది. పాఠశాల విద్య తరహా సూత్రాలనే అక్కడా వర్తింపచేశారు.

మనమంతా భాగస్వాములమైతే పెద్ద మార్పునకు ఈ విధానం నాంది అవుతుందని నేను నమ్ముతున్నాను. కార్పొరేట్ సంస్థలు సేవా బాధ్యతగా ఇచ్చే నిధులు (సీఎస్ఆర్) కావచ్చు, ఇతర ఫండ్స్ కావచ్చు, పెద్ద ఖర్చు అక్కర్లా.. విద్యకయ్యే ఖర్చులో ప్రభుత్వమే చాలా మేర అందిస్తోంది, స్తోమతు ఉన్న తల్లిదండ్రులు కూడా కొంత భరిస్తున్నారు కాబట్టి.. మనం ఒక్కో విద్యార్థి మీదా రూ.100, 200 ఖర్చు పెంచితే గణనీయమైన మార్పు కనిపిస్తుంది. విద్యను బాగు చేసుకోగలుగుతాం. మనకు సాంకేతిక పరిజ్ఞానం కూడా ఉంది. ఖాన్‌ఎకాడమీ డాట్‌కామ్ వంటివి ఉన్నాయి. ఖాన్ బంగ్లాదేశీ ఇండియన్ బిడ్డ. ఎంఐటీలో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అయ్యారు. ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్ ద్వారా 12వ తరగతి వరకు పాఠాల్ని ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. ఇందులో సైన్స్, మ్యాథ్ పాఠాల్ని ఊరికే బట్టీపట్టటంలా కాకుండా కాన్సెప్టులతో అందిస్తారు. విషయం అర్థమవటం, విద్యార్థి తిరిగి ఉపయోగించటం చేయగలిగేలా ఈ బోధన ఉంటుంది. ఇందులో పాఠాల్ని తెలుగులోకి అనువదించేందుకు

## సముదాయాల పద్ధతి వల్ల పాఠశాలలు ప్రధాన కేంద్రాలవుతాయి, ఉపాధ్యాయులకు గౌరవం పెరుగుతుంది

మన దేశంలో ఉపాధ్యాయులకు తగిన గౌరవం లభించని పరిస్థితి క్రమంగా పెరుగుతుండటం దురదృష్టకరం. ఇతర దేశాల్లో పాఠశాల కేంద్రబిందువుగా ఉంటుంది. కానీ మన దేశంలో పాఠశాలంటే పెద్ద విషయమే కాదన్నట్లు పట్టించుకోరు. ఏదైనా ఒక అడ్రస్ చెప్పాలంటే, అక్కడున్న షాపింగ్ మాల్‌నో, సినిమా హాల్‌నో గుర్తుగా చెబుతాం తప్ప ఇతర దేశాల్లోలా స్కూలు పేరును పెద్దగా చెప్పం. ఆ పరిస్థితి మారి స్కూలు దేశాభివృద్ధికి సంకేతంగా, రాజకీయం, పాలన, సంస్కృతులకు కేంద్రబిందువుగా మారాలంటే, మనం స్కూల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసుకోవాలి. బీహార్‌లాంటి చోట మినహాయిస్తే చాలా రాష్ట్రాల్లో ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వాలు ఏటా రూ.80,000 దాకా ఖర్చు పెడుతున్నాయి. ముంబయి లాంటి చోట ఈ వ్యయం రూ.1,00,000 దాకా ఉంది. కానీ స్కూలుకు మనం పెద్ద ప్రాధాన్యత ఇవ్వకపోవటం వల్ల మంచి ఉపాధ్యాయులకు కూడా సమాజంలో తగినంత గౌరవం దక్కటం లేదు. స్కూళ్ల సముదాయాల్ని ఏర్పాటు చేస్తే ఆ క్లస్టర్ ఎఫెక్ట్ వల్ల స్కూళ్లు సమాజంలో గుర్తింపు పెరుగుతుంది. తక్కువ స్కూళ్లు, ఎక్కువ మంది విద్యార్థులు, వనరులు సమాజం దృష్టిని ఆకర్షిస్తాయి. స్కూలు దూరంగా ఉండే విద్యార్థులకు రవాణా అలవెన్స్‌ను ఇవ్వవచ్చు. బీఈడీని రీడిజైనింగ్ చేయటం వంటి ఇతరత్రా అంశాలు కూడా ఉపాధ్యాయులకు గుర్తిం పును పెంచటానికి దోహదం చేస్తాయి. కానీ మళ్లీమళ్లీ చెబు తున్నాను.. విద్య బాగుపడాలీ అంటే.. మంచి టీచర్ ఉండటం వల్ల కాదు, మంచి డీఈవో ఉండటం వల్ల కాదు, మంచి స్కూలు భవనం ఉండటం వల్ల కాదు, మంచి తరగతి గది ఉండటం వల్ల కాదు. మన పిల్లలందరికీ అత్యుత్తమ చదువును అందిం చాలని తల్లిదండ్రులు, టీచర్లు, సమాజం లోని అందరూ అను కుంటే.. అప్పుడు విద్యారంగం మెరుగ వుతుంది. తాను నేర్చు కున్న విషయాల్ని విద్యార్థి ఒత్తిడి లేకుండా చెప్పగలిగే మూల్యాం కన పద్ధతుల్ని ప్రవేశపెట్టాలి. కాన్సెప్టుల్ని, నేర్చుకున్న విషయాల్ని జీవితావసరాలకు ఉపయోగించే శక్తిని.. నచ్చినప్పుడు రాసుకునే విధంగా ఉన్న పరీక్షల పద్ధతిలో బేరీజు వేయాలి.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 25



## టెక్నాలజీని పునర్నిర్వచించాలి,
## మొబైల్ ఫోన్‌లలా నాణ్యమైన విద్యను అందరికీ చేర్చాలి

విద్యాప్రమాణాల్ని రాబట్టగలిగే నాణ్యమైన పరీక్షా పత్రాల్ని రూపొందించటం, ఆహ్లాదకరమైన రీతిలో పకడ్బందీగా పరీక్షల్ని నిర్వహించటం చేస్తే చాలు.. విద్యారంగంలో సమూల మార్పు దానంతటదే మొదలవుతుంది. నూతన విద్యావిధానం ఈ పని చేసింది. ఈ తీరుగా అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని స్వచ్ఛంద సంస్థలు, కొందరు వ్యక్తులు నిర్వహిస్తున్న స్కూళ్లు రుజువు చేస్తున్నాయి. ఫలితాలంటే పరీక్షల్లో వచ్చే మార్కులు కాదు. విద్యార్థి సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడటం. మౌలిక వసతులు వంటి ఇతరత్రా అంశాలనేకం ఉండవచ్చు. కానీ విద్యార్థి తన సామర్థ్యాన్ని వికసింప చేసుకుని శక్తిని పొందటం అన్నిటికీ కేంద్రబిందువు. టెక్నాలజీ ఈ యుగంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. జియో, గూగూల్ రూ.1,000లకే ట్యాబ్లెట్‌ను అందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇలాంటి వాటి సహకారంతో పేద పిల్లలకు రూ.4,000 – 5,000లో అవసరమైన అభ్యసన టూల్స్‌ను ఉచితంగా ఇవ్వొచ్చు. ఇప్పుడున్న విద్యాబడ్జెట్‌లోనే 3 శాతాన్ని కేటాయిస్తే 2,3 ఏళ్లలో అందరికీ అందించవచ్చు. డబ్బు సమస్య కాదు. పరిష్కారాల్ని వెతికే శక్తి, పిల్లలకు సామర్థ్యాన్ని వికసింపచేసుకునే అవకాశాన్నివ్వాలనే తపన, దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే వివేచన, సంకల్పం ఉంటే చాలు. మనకు వనరులున్నాయి. మనం సరైన చర్యలతో వ్యవహరిస్తే అద్భుతమైన పరిష్కారాల్ని టెక్నాలజీ ద్వారా అందించవచ్చు. 20 ఏళ్ల క్రితం కూడా మనకు ఈ అవకాశాలు లేవు. ఇప్పుడు ప్రతి బిడ్డకూ మనం అవకాశాల్ని అందింవచ్చు. నూతన విద్యావిధానం వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుని నిజాయతీగా రూపొందించినది. కానీ ఆచరణలోకి రావాలంటే మనందరం నిజాయతీగా భాగస్వాములై, సమర్థవంతంగా అమలు చేయగలగాలి. ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకుందాం. కానీ సూక్ష్మస్థాయి అంశాల చుట్టూ రంధ్రాన్వేషణ చేయవద్దు. క్రియాశీల భాగస్వామ్యంతో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తే రాబోయే 5 ఏళ్లలో పరిస్థితి మెరుగుపడుతుంది, 10 ఏళ్లలో పెద్ద మార్పుల్ని చూస్తాం.

ఏర్పాట్లు చేస్తున్నాం. 1,2 ఇతర భారతీయ భాషల్లోకి కూడా అనువాదకులు అందుబాటులో ఉంటే చేయటానికి నేను సిద్ధం. ఈవేళ మనకు ఆ అవకాశం, టెక్నాలజీ ఉంది. సమూలమైన మార్పుల్ని సాధించగలం. కొందరు పిల్లలు కొంత నెమ్మదిగా నేర్చుకొంటే, వాళ్ల సామర్థ్యానికి తగినట్లుగానే బోధించవచ్చు. టెక్నాలజీ పాత్రను పునర్నిర్వచించాలి. వాళ్లలో కాన్సెప్ఛ్యువల్ అవగాహన పెంచే ఏర్పాటు చేయాలి. అరె, ఈ పిల్లలకు ఏమీ రాదే అనే పరిస్థితి ఉండకూడదు. ఈవేళ ఉద్యోగమిచ్చేవారెవరైనా డిగ్రీ కాగితాల్ని చూసి ఇస్తున్నారా, వారి అవగాహనని, నైపుణ్యాల్ని బట్టి ఇస్తున్నారా? అనే ప్రశ్న మన బోధనలో నిరంతరం మెదులుతుండాలి. మన పిల్లలేమీ తెలివితక్కువ వారు కాదు. కానీ వాళ్లకు విద్యను అందించలా మనం. సరైన రీతిలో వారికి విద్యనందించే ఏర్పాటు చేయకుండా వాపోతే లాభం లేదు.

మొబైల్‌ఫోన్లు ఎలా వచ్చాయో ఆలోచించండి. ఒకప్పుడు వాటి గురించే తెలియనివారికి అతి స్వల్పకాలంలో అవి చేరిపోయాయి. కప్పగెంతు అంటారే, ఆ రకంగా ఒక్క భారీ ప్రయత్నంతో మనం మొబైల్ విప్లవాన్ని అందుకోగలిగాం. మన విద్యారంగం ఇప్పుడు ఆ స్థాయిలో, ఒకప్పుడు మొబైల్ ఫోన్లు ఉన్న స్థాయిలో ఉంది. మనం సరైన ఆలోచనల్ని ఆచరణలో పెట్టగలిగితే అటువంటి గొప్ప గెంతు సాధ్యమవుతుంది. మనం అద్భుతాల్ని చేసి చూపించగలం. విద్యారంగంలో విప్లవాత్మక మార్పు సాధ్యమవుతుంది. భారతదేశంలో అత్యుత్తమ మేధావులు అనదగ్గవారు గత 15, 20 ఏళ్లుగా విద్యారంగంలో ప్రమాణాల్ని పెంచటం మీద దృష్టి పెట్టారు. టీచ్ ఫర్ ఇండియా, మేక్ ఎ డిఫరెన్స్, సీఎస్ఎఫ్, అలెక్స్ తదితర సంస్థలు ప్రాణం పెడుతున్నాయి విద్య కోసం.

కాబట్టి అన్నీ ఉన్నాయి. సమయం అనుకూలంగా ఉంది. మంచి విద్యావిధానం వచ్చింది. మనమంతా పూనుకుంటే కొద్దిపాటి ప్రయత్నంతో అద్భుతమైన ఫలితాల్ని సమాజంలోని అన్ని వర్గాలకూ అందించవచ్చు. ప్రభుత్వం గాని, ప్రైవేటుగాని. కేవలం కొంతమంది పిల్లలు అంతర్జాతీయ స్థాయికి ఎదిగితే చాలదు. ఒక సత్యా నాదెళ్లను చూసో, ఒక ఇంద్రా నూయిని చూసో, లేకపోతే ఒక సుందర్ పిచాయ్‌ను చూసో అంతా బాగుందనుకుంటే లాభం లేదు. మనలో అత్యుత్తములు ప్రపంచంలో అత్యుత్తములతో సమానంగా పోటీ పడగలరు. కానీ ఒక దేశం యొక్క గొప్పతనాన్ని అత్యుత్తములను బట్టి నిర్ణయించరు, ఆ దేశ సరాసరి ప్రతిభను బట్టి నిర్ణయిస్తారు. మన సగటు ప్రపంచ సగటు కంటే ఎంతో, ఎంతో దిగువన ఉంది. మనం పెద్దగా డబ్బు ఖర్చు పెట్టనక్కర్లా. జాతీయాదాయంలో 6% కావాలని విద్యావిధానంలో ప్రతిపాదించారు. ఇప్పుడు 4.43% ఖర్చు చేస్తున్నట్లు అధికారిక అంకెలు చెబుతున్నాయి. ఇప్పుడు చేస్తున్న ఖర్చునే సరైన రీతిలో ఖర్చు చేస్తే చాలు. మనకు ప్రభుత్వ ఖర్చు పెరగాల్సిన అవసరం ఆరోగ్య రంగంలో ఉందిగానీ, విద్యలో లేదు. ఆరోగ్యరంగంలో ఇప్పుడు జీడీపీలో కేవలం 1.3% మాత్రమే ఖర్చు చేస్తున్నారు. దీన్ని కనీసం 2 శాతానికి పెంచాల్సి ఉంది. నేను మళ్లీ చెబుతున్నాను. దేవుడ్ని నమ్మను. కానీ దేవుడే ప్రత్యక్షమై, 'జేపీ, నువ్వు ఎన్నో ఏళ్లుగా రకరకాల సంస్కరణల కోసం పనిచేస్తున్నావు గదా, ఒక్క సంస్కరణను కోరుకో, వరంగా ఇస్తా' అంటే నేను కోరుకునేది విద్య, విద్య, విద్య. సరైన విద్య ప్రతి బిడ్డకూ అందే ఏర్పాటును మనం చేస్తే, మిగతాది జనం చూసుకుంటారు. పరస్పర నమ్మకంతో, సంఘటితంగా పనిచేస్తే మనం ఈ దేశంలో ఎంతో మార్పును సాధించగలం. విద్యలో, ఇతర రంగాల్లో కూడా.

**(సోర్స్ వీడియోలను జేపీ సోషల్ మీడియా ఖాతాల్లో చూడవచ్చు)**

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 26



# మనకూ మార్గదర్శి మేరీ జాక్సన్

ఎ. అన్నపూర్ణ, కాలిఫోర్నియా

తెల్లజాతికి చెందని, భారతీయ మూలాలున్న సెనేటర్ కమలా హారిస్‌ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా తాజా అమెరికా ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ ఎంపిక చేసుకోవటం చాలా ఆనందాన్ని కలిగించింది. గెలిస్తే ఆమె అమెరికా తొలి మహిళా ఉపాధ్యక్షురాలు అవుతారు. భారతీయ అమెరికన్, ఆఫ్రికన్ అమెరికన్ల నుంచి ప్రప్రథమంగా ఆ పీఠాన్ని అధిష్ఠించిన నేత కూడా అవుతారు. ఈ సందర్భంగా 'హిడెన్ ఫిగర్స్' మూవీ గురించిన కొన్ని ఆలోచనల్ని పంచుకోవాలనుకుంటున్నాను.

సినిమా వచ్చి మూడేళ్లయ్యాక 2019లో 'హిడెన్ ఫిగర్స్' మూవీ చూశాను. చాలా బాగుంది. అది ముగ్గురు ఆఫ్రికన్ అమెరికన్ (ఆఫ్రికాలో జన్మించి అమెరికా పౌరులైనవారు) మహిళల యదార్థ చరిత్ర. జాతి వివక్షను తీవ్రంగా ఎదుర్కొంటున్న రోజుల్లో కూడా ఈ మహిళలు విజయం సాధించి చూపారు. వివక్షల బారిన పడి నలిగిపోతున్న అన్ని దేశాలకూ వీరు మరపు రానివారే, స్ఫూర్తి ప్రదాతలే. ముగ్గురిలో ఒకరైన మేరీ జాక్సన్ అనే ఇంజినీరింగ్ చదివిన మహిళ ఎదిగిన తీరును కొంత మన దేశంలోని పరిస్థితులు, విద్య, ఉపాధి రంగాలకు అన్వయించి ఈ వ్యాసంలో చెప్పదలచుకున్నాను.



1921 ఏప్రిల్ 9న అమెరికా వర్జీనియా రాష్ట్రంలోని హ్యూమ్టన్ అనే ఊళ్లో జన్మించిన ఈ నల్లపిల్ల భవిష్యత్తులో అంతటి పేరుప్రఖ్యాతులను, అత్యున్నత పదవినీ సాధించగలదని ఎవరూ అనుకుని ఉండరు. ఈవిడ మేథమెటీషియన్. నేషనల్ అడ్వయిజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్ (ఆ తర్వాత అమెరికా అంతరిక్ష కలాపాల నిర్వహణ సంస్థ 'నాసా' (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్)గా మారింది) ఏరోస్పేస్ ఇంజినీర్‌గా అత్యున్నత పదవిని సాధించిన తొలి నల్లజాతి మహిళ మేరీ జాక్సన్. వర్జీనియా రాష్ట్రం హ్యూమ్టన్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కొంత కాలం ట్యూషన్లు చెప్పేది (మేరీల్యాండ్‌లోని యూనివర్సిటీ విద్యార్థులకు). నేషనల్ క్యాథలిక్ కమ్యూనిటీ సెంటర్‌లో బుక్‌కీపర్‌గానూ, తర్వాత హ్యూమ్టన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రిసెప్షనిస్టుగానూ పనిచేసింది. చీఫ్ ఆర్మీ ఫీల్డ్ ఫోర్స్‌లో క్లర్క్‌గానూ, ఇలా రకరకాల ఉద్యోగాలు చేసింది. యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా మేథ్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులతో నైట్ ప్రోగ్రామ్ క్లాసులకు హాజరవుతూ ఇంజినీరింగ్ పూర్తిచేయడం ఆమె శ్రద్ధ, పట్టుదలలకు తార్కాణం. ఆ తర్వాత ఎయిరోస్పేస్ ఇంజినీర్‌గా ప్రమోట్ అయింది.

పనిచేసేచోట మహిళలు, ఇతర మైనారిటీ వర్గాల వారికి సమానావకాశాలు, సమాన హక్కుల కోసం మేరీ జాక్సన్ కృషి చేసింది. ఆత్మవిశ్వాసం కోల్పోకుండా వృత్తి నైపుణ్యంతో ఎలా ఎదగాలి, ప్రమోషన్‌కు ఎలా అర్హత సంపాదించాలీ అనే విషయాలలో సహాయపడేది. నాసాలో అత్యున్నత మేనేజర్ స్థాయి ఉద్యోగాలను సాధించడం ఎలాగో చెప్పి ప్రోత్సహించేది. 1958లో చేరింది మొదలు, ఉద్యోగ విరమణ చేసే వరకూ నాసా కేంద్రంలోనే కొనసాగింది. స్పెషల్ ఫీల్డులో జాక్సన్ సాధించిన విజయాలెన్నో ఉన్నాయి. ఇటీవల జూన్ 24న నాసా ప్రధాన కార్యాలయానికి (వాషింగ్టన్ డీసీ) మేరీ డబ్ల్యూ జాక్సన్‌గా పేరు పెట్టి, ఆ మహిళామూర్తిని గౌరవించారు. ఈ కేంద్రం మార్చి 3వ తేదీ 1915న ప్రారంభమైంది.

## మన దేశానికొస్తే..

అమెరికాలో వర్ణం లాగే, మన దేశంలో కులం వంటివి ప్రజలు సమానావకాశాలతో ఎదగటానికి ఇంకా ఆటంకాలుగా ఉన్నాయి. ఇలాంటి అంశాలపై పరిశీలన పెరుగుతున్నందునే అనుకుంటా.. కాలం గడుస్తున్నకొద్దీ లోక్‌సత్తా సంస్థాపకులు మన జేపీ చెప్పే విషయాలు నా మదిలో మరింత ఎక్కువగా మెదులుతు న్నాయి. యాదృచ్ఛికమైన పుట్టుకతో వచ్చిన కులం మనం ఎదగడానికి ఆటంకం కారాదు. ప్రతిభకు కులం అడ్డుకారాదు. మేరీ జాక్సన్ లాంటి వారి స్ఫూర్తితో అసమానతలపై పోరాడి కెరీర్‌లో ఎదుగుతూనే, వివక్షల్ని శాశ్వతంగా రూపుమాపేందుకు నిర్మాణాత్మకంగా సామాజిక కృషి చేస్తుండాలి.

ఓటుబ్యాంకు లక్ష్యంగా రాజకీయాలు సాగుతూండటం, వాటికనుగుణంగా వ్యక్తి గుణగణాలను నిర్ణయించడం.. మనిషి రంగును, తినే ఆహారాన్ని బట్టి గుణగణాల్ని అర్హతల్ని నిర్ణయించడం ఎంత అనాగరికమైన, సిగ్గుమాలిన పనులు! తల్లిదండ్రుల, తాతల జీన్స్‌ను బట్టి ఆకారాలు, రంగులు ఏర్పడతాయి తప్ప ఎవరో పూనుకుని విడదీయడం, ఎదిగే అవకాశాలను పుట్టుకతో ముడిపెట్టటం చేటు తెస్తుంది. దేశాన్ని, ప్రగతినీ విచ్ఛిన్నం చేస్తుంది. దేశానికి శత్రువుల బారి నుంచి రక్షణగా ఉండే సైనికులు, ప్రాణాలు పోసే వైద్యుడు, నైపుణ్యాల విద్యను అందిస్తూ మంచి ప్రవర్తనను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు, ఉద్యమాలతో హక్కులను పరిరక్షించే, సాధించే వీరులూ, చక్కని పాలన అందించే నేతలూ వీరికి కులమతాలతో పనేమిటి? మనకు అన్ని రంగాలలో నేర్పరులు కావాలి. అందరూ కలిస్తే ఏర్పడిందే సమాజం. ఈ విషయాలను నేర్పాల్సిన పెద్దలు పిల్లల మనసుల్లో విషబీజాల్ని నాటుతున్నారు. జాతిని వేరు చేసి, కొందరిని ఆకాశానికెత్తి, కొందరిని పాతాళానికి తొక్కివేయడం మనలను అవమానించడమే! పుట్టుకతో వివక్ష లేకుండా తమకు నచ్చిన రంగంలో ప్రతిభను వికసింప చేసుకునే అవకాశం ప్రతి బిడ్డకూ అందాలి. ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు

కల్పించడమే లక్ష్యంగా పనిచేసే రాజకీయాలను ప్రజలు ఆదరించాలి. ఇంటి నుంచి సంస్కారం ప్రారంభమవుతుంది. ఆ సంస్కారానికి వన్నె తెచ్చేది డా॥ జయప్రకాష్ నారాయణ్ లాంటి వారి భావాలతో సోషల్ మీడియా ద్వారానో, మరోరకంగానో కాంటాక్ట్‌లో ఉండటం.

**మన దేశంలో అంతరిక్ష రంగం పట్ల ఇంకా ఆసక్తి ఏదీ?**

మేరీ జాక్సన్ జీవితం గురించి మాట్లాడుకునేటప్పుడు భారతదేశం, ముఖ్యంగా యువత చర్చించుకోవాల్సిన మరో అంశం – అంతరిక్ష రంగంలో కెరీర్.

అమెరికాలో అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు చాలా ఉన్నాయి. కాలిఫోర్నియా రాష్ట్రంలో మఫెట్‌ఫీల్డ్, ఎడ్వర్డ్ పాసడేనా అనే ఊళ్లలో, టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్‌లో, మసాచ్యుసెట్స్ రాష్ట్రంలో రెండు, అల్బామా, ఒహియో, మేరీలాండ్, వాషింగ్టన్ డీసీ, వర్జీనియా, ఫ్లోరిడాల్లో ఉన్నాయి. ఇప్పుడు భారతదేశంలో కూడా అంతరిక్ష పరిశోధనల విషయంలో శ్రద్ధ వహించి విద్యార్థులను ఆహ్వానిస్తున్నప్పటికీ ఎందుకో అంతగా విద్యార్థులు ఆయా కోర్సులు చేయడం లేదు. నేవల్, ఎయిర్‌ఫోర్స్, స్పేస్ ఇంజినీరింగ్ పట్ల చిన్నచూపు చూస్తున్నారు. ఉన్నంతలో మహిళలు నయంగా కనిపిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ బూమ్‌లో వేలకొద్దీ ఇంజినీరింగ్ చదివినవారిలో చాలామందికి సరైన ఉద్యోగాలు రావు. అటువంటప్పుడు మిగిలిన కోర్సులు కూడా చదవచ్చు. అంతరిక్ష రంగంలో కూడా విదేశాలకు వెళ్లవచ్చు. ఎన్నో సదుపాయాలూ ఉంటాయి. ఆకాశంలో, ఓడల్లో (నీటిలో) ఉద్యోగాలు కష్టమనుకుంటున్నారో, ప్రాణాపాయమనుకుంటున్నారో తెలియదుగానీ అందరూ ఒకేరకంగా కోర్సులు ఎంచుకోవడం, లక్షలు ఖర్చు చేసి చదువులు కొనడం జరుగుతోంది. అందరికీ ఒకేస్థాయి ఉద్యోగాలు ఎలా సాధ్యమవుతాయి? ఉద్యోగావకాశాల్ని సృష్టించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, కానీ ఉన్న అవకాశాలను ఎంతమంది పట్టభద్రులు ఉపయోగించుకుంటున్నారో కూడా ఆలోచించాలి.

## అప్పట్లో ఒకే ఇంట్లోని వారు కూడా రకరకాల కోర్సులూ చేసేవారు

సాఫ్ట్‌వేర్ రంగం భారత్‌లో ప్రవేశించకముందు అన్ని రకాల కోర్సులూ చదవటానికి ఇష్టపడేవారు. మా కుటుంబంలోనే అలా ఉన్నారు. ఒకరు కాలేజీ లెక్చరర్ (ఎంఎస్సీ) అయితే, ఫార్మా రంగంలో (ఫార్మసీ) ఇంకొకరు, మరొకరు షిప్పింగ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్ (బీటెక్), ఇంకొకరు పేపర్ మిల్లులో (ఎంకామ్), ఇంకా ఎంఎస్సీ చేసి 'బార్క్'లో, మణుగూరు ప్లాంట్‌లో ఉద్యోగాలు చేసి రిటైరయ్యారు. వాళ్లందరికీ దాదాపు ఒకేరకమైన సదుపాయాలు లభించాయి. ఏమీ నష్టపోలేదే! అమ్మాయిలైతే టీచింగ్ ప్రొఫెషన్ అయితే బాగుంటుంది, పిల్లల్ని చదివించుకోవచ్చు, సెలవలూ ఉంటాయి, పెన్షనూ వస్తుందని ఎంచుకునేవారు. వాళ్లేమీ నష్టపోలేదే! తరం మారాక వాళ్ల పిల్లలు కొందరు ఇంజినీర్లే అయినా, ఇద్దరికి తప్ప మిగిలినవాళ్లకి పెద్ద ఉద్యోగాలు రాలేదు. ఏదో బతుకుతెరువుకి తప్పదని చేస్తున్నారు. పరిస్థితులు మారిపోయాయి. పదిమంది పిల్లలున్నా సరైన నిర్ణయాలు తీసుకున్నందువల్ల అందరూ బాగుపడ్డారు. ఇప్పుడు ఏం జరుగుతోందో అందరికీ తెలిసిందే!

ఇష్టం అంటూ ఏర్పడినప్పుడు కష్టమైనా సాధిస్తారు. అందులో ఎలాంటి సందేహమూ లేదు. అందరికీ ఈ సూత్రం వర్తిస్తుంది. డబ్బు సంపాదించే వృత్తులు కొన్ని, డబ్బు రాకున్నా పేరుప్రఖ్యాతులు తెచ్చిపెట్టే రంగాలు కొన్ని ఉంటాయి. డబ్బు కంటే పేరు తెచ్చుకోవడం ఆనందాన్నిస్తుంది. సందేహం లేదు. రెండూ సంపాదించే అవకాశాలూ ఉన్నప్పటికీ దేనికి ప్రాముఖ్యత ఇస్తామో ఎవరికివారు నిర్ణయించుకోవలసిందే. అవకాశాలు రావడం ఒక అంశం. సద్వినియోగం చేసుకోవడం మరో అంశం. వీటి మీదనే మనుగడ ఆధారపడి ఉంటుంది. అలాంటి అవకాశాల కోసం ప్రతీవారూ పాటుపడాలి.

## మహిళా జడ్జి గురించి మరో వ్యాసంలో

మెరుగైన అవకాశాలను అందుకోవటానికి రాజకీయ, సామాజిక, వృత్తి జీవితాల్లో మార్పుల కోసం ప్రయత్నిస్తూనే ఉండాలి. అయితే అందుకు ఫిర్యాదులు మాత్రమే చేస్తూ కూర్చోవటం కాకుండా.. మేరీ జాక్సన్‌లాగా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సంఘటితంగా వ్యవహారాలు నడపాలి. అసాధ్యమనిపించే లక్ష్యం.. సుసాధ్యమైన మంచికి అవరోధం కాకూడదు. 'హిడెన్ ఫిగర్స్'లో మహిళా జడ్జి కూడా ఉన్నారు. ఆమె గురించి రాబోయే వ్యాసంలో చెప్పుకుందాం. భారతదేశంలో కూడా ఇంతటి మహనీయురాళ్లు లేకపోలేదు. కానీ ఇప్పటికీ మన దేశంలో మహిళలు వారంతటగా వారు ఎదిగే అవకాశాలు తక్కువ. ఇప్పుడిప్పుడే చదువుల్లో బాగా రాణించడం విశేషంగా చెప్పుకోవచ్చు. అందుకే ప్రభుత్వం విధిగా అందరికీ నాణ్యమైన చదువుని అందించాలని లోక్‌సత్తా అంత పట్టుబడుతుంది.

### 25 సంవత్సరాల ఉత్సవం కోసం

# ఎదురుచూస్తుంటాను

మెదడుకి పదును పెట్టి చక్కని మార్గంలో పయనించే రాజకీయ ఉద్యమ సంస్థ లోక్‌సత్తా. 'జనబలం' పత్రికలో వచ్చే వ్యాసాలు, సంస్థ యొక్క ఆలోచనలు అందరికీ పనికివస్తాయి. ఒక మహిళగా తోటి మహిళలు సాధించిన అపూర్వ విజయాలను గురించి తెలిసినప్పుడు, చదివినప్పుడు జనబలం పాఠకులతో, సభ్యులతో, తోటి మిత్రులతో పంచుకోవాలనిపిస్తుంది. లోక్‌సత్తా వేదిక ఎందరికో చోటు కల్పించింది. దాన్ని సద్వినియోగం చేసుకోవడం అదృష్టంగా భావిస్తాను. ప్రచురణకర్తలు ఎంతో శ్రద్ధాసక్తులతో ప్రారంభం నుంచీ నడిపిస్తూ వచ్చారు. ఒక పత్రిక నడపడం అంత సులువు కాదు గదా! లోక్‌సత్తా వలన మనం ఎన్నో తెలుసుకున్నాం. అవసరం అయితే మనలను మనం మార్చుకున్నాం. సంస్కరించుకున్నాం. నేర్చుకున్న, అవగాహన చేసుకున్న విషయాలను మననం చేసుకోవడంలో ఆనందం ఉంటుంది. మన కార్యాచరణ పరిణతి చెందుతుంది. ఎదుగుదలకు ఒక నిబద్ధత ఏర్పడుతుంది. త్వరలో సంస్థ 25 సంవత్సరాల ఉత్సవాన్ని జరుపుకుంటాం అంటే ఎంతో ఆనందంగా ఉంది. అప్పుడు మిత్రులం అందరం కలుద్దాం. జరిగిన విషయాలన్నీ కలబోసుకుందాం. అనుభవాలను చర్వితచరణం చేసుకుందాం. కొత్త, పాత, చిన్న, పెద్దా అందరం కలుసుకుందాం. భవిష్యత్ కార్యాచరణను తాజా పరుచుకుందాం. ఆ రోజు కోసం ఎదురుచూస్తుంటాను.

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 28



*నా జీవితాన్ని ప్రభావితం చేసిన వ్యక్తుల్లో అమ్మ ఒకరు. కూర్చొని ఫిర్యాదులు చేయకు, వెళ్లి ఏదో ఒకటి చెయ్యి... అనేది. న్యాయవాద వృత్తి ఎంచుకోవడానికీ, రాజకీయాల్లోకి రావడానికీ స్ఫూర్తి అమ్మ. సమాజం మమ్మల్ని నల్లజాతి పిల్లలుగానే చూస్తుందని అమ్మకు తెలుసు. అందుకే మొదట్నుంచీ ఆ విషయంలో మేం గర్వపడేలా, ఆత్మవిశ్వాసంతో ఉండేలా పెంచింది.*

*- కమలా హారిస్, అమెరికా ఉపాధ్యక్ష పదవికి డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి*

1985లో కారంచేడు ఘటన తర్వాతే లక్షలాది దళితులు తమ అస్తిత్వం కోసం, హక్కుల కోసం, ఆత్మరక్షణ కోసం పిడికిళ్లు బిగించారు. ఆనాడు ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడటంతో ప్రభుత్వం దిగివచ్చింది. కారంచేడు మృతుల కుటుంబాలకు పునరావాస కాలనీ ఏర్పాటు చేసింది. చీరాలలోని డాక్టర్ కొండ్రగుంట సదానందరావు సావిత్రమ్మ దంపతుల నుంచి 49 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి 436 కుటుంబాలకు ఇళ్లు కట్టించి ఇచ్చింది. ఒక్కొక్క కుటుంబానికి 5 సెంట్ల స్థలం లభించింది. ఈ ప్యాకేజీ రూపకల్పనలో ఇప్పటి లోక్‌సత్తా నేత, అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎన్.జయప్రకాష్ నారాయణ్ కీలకపాత్ర పోషించారు. పునరావాస కార్యక్రమాల అమలుకు ప్రత్యేక అధికారిగా ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్ శంకరన్‌ను ప్రభుత్వం నియమించింది. అనంతరం చీరాల మండల పరిధిలో కారంచేడు బాధితులతో విజయనగర్ కాలనీ ఏర్పాటైంది. శంకరన్ కృషికి గుర్తుగా బాధిత దళితులు కాలనీలో ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్నారు. 24 ఏళ్ల తర్వాత కారంచేడు దోషులకు శిక్షలు పడ్డాయి. తుదిగా సుప్రీంకోర్టులో తీర్పు వెలువడే సమయానికి నిందితుల్లో చాలామంది చనిపోయారు. కారంచేడు బాధితులకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేరలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కారంచేడు బాధితుల గ్రామ పంచాయితీ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

- దుడ్డు మధుబాబు
(కారంచేడు మారణకాండ జరిగి
35 ఏళ్లు సందర్భంగా)

కారంచేడు ఆందోళనల సమయంలో లక్కీగా ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా జయప్రకాష్ నారాయణ్ (లోక్‌సత్తా) ఉండటం అటు దళితులకీ, ఇటు కమ్మవారికీ మేలు జరిగింది.

*- తాడి ప్రకాష్, సీనియర్ జర్నలిస్టు*

జాతీయ నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)లో తప్పులు ఎత్తిచూపడం అన్యాయం అనిపిస్తుంది. ప్రశంసలు ఇవ్వడం కొంతవరకు సమంజసమే. జాతీయ విద్యావిధానం ఎన్నో అద్భుతమైన సిఫార్సులు చేసింది. అవసరాల నుంచి ఫలితాలపైకి దృష్టి మరల్చింది. బట్టీయం చదువులను బుట్టదాఖలు చేసింది. సంక్లిష్ట ఆలోచనలు, భావనలు, సృజనాత్మక నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇచ్చింది.

*- గురుచరణ్ దాస్, ప్రజావ్యవహారాల అధ్యయనకర్త, ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ మాజీ సీఈఓ*

పునాదులు లేని భవనాలు, చైతన్యం లేని సమాజం, జవసత్వాలుడిగిన భావాలు భవితను నిర్మించలేవు. రేపటి కోసం శ్రమించని యువతరం, స్వార్థంతో నిండిన వ్యవస్థలు వర్తమానంలోనే జీవిస్తాయి గాని- గతం నుంచి స్ఫూర్తిని పొందలేవు... భవిష్యత్తుకు బాటలు వేయలేవు. ఇన్నేళ్లు విద్యావ్యవస్థ కేవలం గ్రేడులు, మార్కులనే ప్రాతిపదికగా చేసుకుని విద్యార్థులను రేపటి పౌరులుగా చేయలేకపోయింది. కొత్త విద్యావిధానమైనా సుదృఢ భారత్‌కు బాటలు వేస్తుందని ఆశిద్దాం!

*- సుంకవల్లి సత్తిరాజు*

(కర్టెసీ: ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, సోషల్ మీడియా)

# 10లక్షల జనాభా దాటిన భారతీయ నగరాల్లో ప్రత్యేక వ్యవస్థకు ప్రతిపాదనలు


**వెంకటాపురం కేశవరెడ్డితో కలిసి మౌర్య క్రిష్ణ, శ్వేత చందర్, వ్రితి బన్సల్, భవాని పసుమతి (ఎఫ్‌డీఆర్ పరిశోధనా బృందం)**

**కొవిడ్ సంక్షోభాన్ని మౌలిక రంగాలలో సంస్కరణలకు ఒక అవకాశంగా భారత దేశం మలుచుకోవాలని ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్‌డీఆర్), లోక్‌సత్తా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఓ పక్క కరోనాను ఎదుర్కోవటంపై, మరోపక్క ఈ సంస్కరణలపై ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ వివిధ మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతూ ప్రభుత్వాలకు అధికారికంగా, అనధికారికంగా సూచనలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగానే మూడు కీలక రంగాలలో సంస్కరణలపై వెబినార్ సిరీస్‌ను నిర్వహించారు. 1) జేబులో నుంచి రూపాయి ఖర్చు లేకుండా అందరికీ మంచి ప్రమాణాల ఆరోగ్యాన్నిచ్చే ప్రజారోగ్య వ్యవస్థ ఏర్పాటు 2) రైతుకి-వినియోగదారునికి లాభసాటిగా వ్యవసాయోత్పత్తుల సరఫరా గొలుసులు 3) 10లక్షల జనాభా దాటిన నగరాలలో సమర్థ స్థానిక పాలనకు ప్రత్యేక ఏర్పాటు**

**మొదటి రెండు వెబినార్లలో ప్యానలిస్టులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను విహంగ వీక్షణంలా 'జనబలం' పాఠకులకు ఆగస్టు సంచికలో తెలియచేశాం. ఈ సంచికలో.. నగరాలపై వెబినార్ విశేషాలను అందిస్తున్నాం.**

**జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, ఇతర ఆలోచనాపరులు, పౌరులు ఇచ్చిన సూచనల్ని క్రోడీకరించి విధానాలుగా రూపొందించి ప్రభుత్వాలకు అందజేయటం, సమాజంలో సరయిన చర్చని పెంచటం ఈ వెబినార్ల లక్ష్యం..**

Figure 2: Urban Population by size class of urban settlement




కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న పెద్ద నగరాలు భారతదేశంలో 2018 నాటికి 5 ఉన్నాయి. 90 లక్షల నుంచి కోటి మధ్యన జనాభా గలవి 4 ఉన్నాయి. 10 నుంచి 50 లక్షల మధ్య జనాభాతో 52 నగరాలున్నాయి. 2030 నాటికి ఈ 52 కాస్తా 62 నగరాలకు పెరుగుతాయని అంచనా. అయితే, పట్టణీకరణ ఇంత శరవేగంగా జరుగుతున్నా నగర పాలన ప్రాధాన్యతను మన దేశం సరిగా గుర్తించలేదని కొవిడ్-19 కుండబద్దలు కొట్టింది.

భారత్‌లో కరోనా ప్రధానంగా నగర ప్రాంతాల సమస్యగా కొనసాగింది. 57% కేసులు 10 ప్రధాన నగరాల్లోనే ఉన్నాయి. కరోనాను గ్రామప్రాంతాలకు వ్యాప్తి చేయటంలోనూ, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయటంలోనూ పెద్ద పాత్ర పోషించిన వలస కార్మికుల సమస్య.. నగరాల్లోని నివాస సంక్షోభంపై దేశం కళ్లు తెరిపించింది. మన పట్టణ ప్రాంతాల్లోని 30% ఇళ్లకు నాలా సదుపాయం లేదు, 65% గృహాలకు ఘనవ్యర్థాల నిర్వహణ మార్గం లేదు, 88% ఇళ్లకు సరైన మురుగునీటి పారుదల లేదు. తక్కువ ఆదాయం ఉన్నవారికి కూడా అందుబాటులో ఉండాలంటే దేశంలో ఇంకా 1 కోటీ 88 లక్షల ఇళ్లు అవసరమని 2012లో లెక్కేశారు. ఈ సంఖ్య ఇప్పుడు ఇంకా భారీగా పెరిగి ఉంటుంది. '10లక్షల జనాభా దాటిన భారతీయ నగరాలలో సమర్థ స్థానిక పాలనకు ప్రత్యేక ఏర్పాటు'పై వెబినార్‌ను ఈ వివరాలతో ప్రారంభిస్తూ.. ఆర్థిక వ్యవస్థకు నగరాలు చోదక శక్తులని, అందువల్ల పట్టణీకరణ అనివార్యమని డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ఆర్థికంగా లాభసాటిగా, సామాజికంగా సామరస్యపూరితంగా ఉండేలా పట్టణీకరణను సాధించటం ఇప్పుడు దేశం ముందున్న సవాలన్నారు. కొవిడ్ సంక్షోభాన్ని ఇందుకో అవకాశంగా మలచుకోవాలన్నారు.

**ప్యానలిస్టులు:** స్వాతి రామనాథన్ (సహ వ్యవస్థాపకులు, జన గ్రూప్), రమేష్ రామనాథన్ (సహ వ్యవస్థాపకులు, జన గ్రూప్), శ్రీకాంత్ విశ్వనాథన్ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జనాగ్రహ సెంటర్ ఫర్ సిటిజన్‌షిప్ అండ్ డెమోక్రసీ), డాక్టర్ జునైద్ కమాల్ అహ్మద్ (ప్రపంచ బ్యాంక్ ఇండియా డైరక్టర్), యామిని అయ్యర్ (ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్), జయప్రకాష్ నారాయణ్.


**డాక్టర్ జయప్రకాష్ నారాయణ్**

విపత్తులు ఎదురైనప్పుడు వణికిపోకుండా, రోజువారీ జీవితం దుర్భరంగా లేకుండా, ఆదాయానికి, ఆహ్లాదానికి, నాగరికతకు నిలయాలుగా పెద్ద నగరాలు ఉండాలంటే ఎలాంటి పాలన ఉండాలో జేపీ కొన్ని పరిశీలనల్ని చేస్తూ ఆచరణ సాధ్యమైన పరిష్కారాల్ని ప్రతిపాదించారు. అందులో కొన్ని:

1) న్యూయార్క్, లండన్, సియోల్ నగరాలనే తీసుకుంటే, అక్కడి పాలన స్వయంప్రతిపత్తితో, ప్రజల జీవితాల్లో రోజువారీ సానుకూల ప్రభావం చూపుతూ ఉంటుంది. పాలనా పగ్గాలు మేయర్ చేతిలో ఉంటాయి. ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉంటాడు. ఆ నగరాల్లో మేయర్‌ని ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. అదే మన దేశానికొస్తే, పాలనాధికారాలు ఎక్కువగా కమిషనర్ చేతిలో ఉంటాయి. తలచుకున్నప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని బదిలీ చేసేయొచ్చు.

2) స్థానిక ప్రభుత్వాలు సాధికారతను కోల్పోయి మొక్కుబడిగా మారటం వల్ల దేశం నాయకత్వ కొరతను ఎదుర్కొంటోంది.

Figure 3 shows the population living in slums per state, 2012




*Source: OECD Economic Survey 2019*

స్వతంత్రం రాకముందు రాజగోపాలాచారి (సేలం - 1917), చిత్తరంజన్‌దాస్ (కలకత్తా - 1924), రాజేంద్ర ప్రసాద్ (పాట్నా - 1936), పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ (అలహాబాద్ - 1923), సుభాష్ చంద్రబోస్ (కలకత్తా - 1930), వల్లభాయ్ పటేల్ (అహ్మదాబాద్ - 1924), ఫిరోజ్‌షా మెహతా (ముంబయి - 1873), టంగుటూరి ప్రకాశం (రాజమండ్రి - 1904) లాంటి వారంతా స్థానిక ప్రభుత్వాల నుంచే జాతీయ స్థాయి మహానాయకులుగా ఎదిగారు. దేశానికి స్వతంత్రం వచ్చాక 73, 74వ రాజ్యాంగ సవరణలు వచ్చే దాకా (1992) కనీసం 24 మంది ముఖ్యమంత్రులు, 2 కేంద్ర మంత్రులను స్థానిక ప్రభుత్వాలు అందించాయి. 1993 తర్వాత ఈ జాబితాలో కేవలం నాలుగు పేర్లే కనిపిస్తాయి. వీరిలో దేవేంద్ర ఫడ్నవిస్, దినేష్ శర్మ పూర్తిగా తమ అట్టడుగు స్థాయి రాజకీయానుభవం నుంచే ఉన్నత స్థాయికి ఎదిగారు. 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా వికేంద్రీకరణకు భారతదేశం ప్రయత్నించింది. రాజకీయంగా సదుద్దేశంతో చేసినప్పటికీ ఆ సవరణలు అరకొర సాధికారత గల ఒక మూస, పటాటోపపు చట్రాన్ని తయారుచేశాయి. అప్పటి అమెరికా రాజ్యాంగం కంటే ఎక్కువ పదాల్ని ఇందులో జొప్పించారు. దీంతో అయ్యవార్ని చేయబోతే ఏదో అయినట్లు, స్థానిక ప్రభుత్వాల నాయకత్వాలు ఉత్సవ విగ్రహాల్లా తయారయ్యాయి.


3) భారతదేశ సామాజిక పరిస్థితుల దృష్ట్యా, ప్రాతినిధ్యంలో రిజర్వేషన్లు అవసరం. అయితే, స్థానిక ప్రభుత్వాలకి సంబంధించి ఉన్నత స్థాయి ప్రభుత్వ పదవుల్లో అవి అక్కర్లేదు. ప్రస్తుతం ఒక నగర మేయర్ పదవికి ఎనిమిది రకాల రిజర్వేషన్లు ఉన్నాయి. దీనివల్ల రిజర్వేషన్ల ప్రయోజనం నెరవేరక పోగా, నాయకత్వ ఎంపిక అవకాశాలు పరిమితమైపోయాయి.

4) పన్నెండవ షెడ్యూల్ సిఫార్సులను తూతూ మంత్రంగా కాకుండా ఫెడరల్ స్ఫూర్తితో పూర్తిస్థాయిలో అమలు చేయాలి. భూమి, చట్టబద్ధపాలన వంటివి రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉండాలిగానీ, 12వ షెడ్యూల్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సేవలు వంటి వాటిని స్థానిక ప్రభుత్వాలకే బదిలీ చేయాలి. సిటిజన్స్ చార్టర్లు, లోక్‌పాల్, లోకాయుక్త పరిధిలో అంబుడ్స్‌మన్ వంటి ఏర్పాట్లతో స్థానిక సర్కార్లను జవాబుదారీ చేయొచ్చు.

5) మన దేశంలో స్థానిక ప్రభుత్వాలకు నిధుల బదిలీ కూడా అరకొరగానే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులలో అధిక వాటాను పొందుతుండగా, రాష్ట్రాల వాటాలో స్థానిక ప్రభుత్వాలకు కేవలం 5-6% నిధులు మాత్రమే

New York City's Local Government Structure

Figure 5 describes the structure of New York City's local government




అందుతున్నాయి. ఇదే అమెరికాలో, స్థానిక ప్రభుత్వాలకు రాష్ట్రాల నిధుల్లో 26% దక్కుతాయి. మనం నిధుల్లో స్థానిక ప్రభుత్వాల వాటాను పెంచటంతోపాటు స్థానికంగా పన్నుల్ని పెంచుకునే అవకాశాల్ని కూడా విస్తరించాలి.

6) 25,000 - 50,000 జనాభాకు ఒకటి చొప్పున వార్డు కమిటీల్ని ఏర్పాటు చేయాలి. వార్డు విస్తీర్ణం, జనాభా హేతుబద్ధంగా ఉండేలా చట్టబద్ధ ఏర్పాటుండాలి. వార్డులకు తగినన్ని నిధుల్ని బదిలీ చేయాలి. ఎక్కడికక్కడ జవాబుదారీతనం ఉండేలా చేయాలి.

7) తక్కువ ఆదాయంగల పౌరులు కూడా క్రమంగా ఇంటి యజమానులయ్యేలా జాతీయ గృహనిర్మాణ కార్యక్రమాన్ని భారీయెత్తున ప్రారంభించాలి. వివక్ష, నేరసంస్కృతులకి ఆస్కారం లేకుండా కమ్యూనిటీలన్నిటినీ భాగస్వాముల్ని చేస్తూ అన్ని వర్గాల ప్రజల మధ్యా సామాజిక సామరస్యత విలసిల్లేలా చేయాలని జయప్రకాష్ నారాయణ్ అన్నారు.


**స్వాతి రామనాథన్**

మన పెద్ద నగరాల స్థితి ఏమిటి, రాబోయే ఉపద్రవాలను ఎదుర్కొనేందుకు వాటికున్న సన్నద్ధత ఏమిటి.. లోతుగా సమీక్షించుకోవటానికి ఓ పెద్ద మేలుకొలుపు కొవిడ్! సిటీల్లో జనాభా విపరీతంగా పెరిగిపోవటంతో చాలాచోట్ల స్థానిక ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య సంబంధం కొరవడింది. బెంగళూరు నగరాన్నే ఉదాహరణగా తీసుకుంటే, 60,000 మంది జనాభాకు ఒక ప్రతినిధి ఉన్నారు. అదే తంజావూరు లాంటి చిన్న నగరంలో 5,000 జనాభాకు ఒక ప్రతినిధి ఉన్నారు. రెండు నుంచి నాలుగు పోలింగ్ బూత్‌లను కలిపి ఒక సముదాయం (క్లస్టర్)గా ఏర్పాటు చేసి వార్డు స్థాయిలో తగినంత ప్రాతినిధ్యాన్ని కల్పిస్తే సమస్యలపై తక్షణ ప్రతిస్పందనలకు, వైపరీత్యాలను సమర్థవంతంగా కట్టడి చేయటానికి వీలవుతుంది. నగరాల్లో ఏ ఏరియా ఎవరి పరిధిలో ఉందో, ఎవరు బాధ్యులో తెలియని గందరగోళం నెలకొన్నట్లు మ్యాపుల్ని చూస్తే అర్థమవుతుంది. దీనివల్ల జవాబుదారీతనం లేకుండా పోతోంది. ఎవరూ బాధ్యత తీసుకోరు. ఈ పాలనా వైఫల్యాన్ని వెంటనే సరిదిద్దాలి. శివార్లలో వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో అనేక కొత్త మునిసిపాలిటీలుంటున్నాయి. గందరగోళాన్ని తొలగించటానికి వీటి ప్రణాళికల్ని సమన్వయం చేయాలి. వివిధ రంగాల్లో ఆధునిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా యంత్రాంగానికి శిక్షణనందించాలి. ప్రైవేటు రంగంలోని నైపుణ్యాల్ని కూడా వీరికి



SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 30

Figure 9 shows the frequent change in the number of commissioners in the last 5 years




Source: Paper called "Directly Elected Mayors" by Niraj Kumar

Leaders who emerged from the grassroots post-independence/pre-1991:

| S.No | Name | Local Leadership | State and National Leadership |
|---|---|---|---|
| 1 | Shri. J. Vengal Rao | Khamman Council Chairman | Chief Minister, Andhra Pradesh & Union Cabinet Minister 1973-78 |
| 2 | Shri. K. Bramhananda Reddy | District Board President 1940s | Chief Minister, Andhra Pradesh & Union Cabinet Minister 1964-71 |
| 3 | Shri. B D Jatti | Town Municipality President 1940-45 | Chief Minister, Karnataka & Governor and Vice President 1958-62 |
| 4 | Shri. R Gundu Rao | Town Municipality President | Chief Minister, Karnataka 1980-83 |
| 5 | Shri. H.D. Deve Gowda | Taluk Development Board Member 1953-1962 | Chief Minister, Karnataka and Prime Minister 1996-96 |
| 6 | Shri. Dharam Singh | Municipal Councillor 1967 | Chief Minister, Karnataka 2004-2006 |
| 7 | Shri. B.S Yediyurappa | Town Municipal President 1975 | Chief Minister, Karnataka 2007; 2008-2011; 2018-present |
| 8 | Shri. Vijay Rupani | Municipal Corporator 1987 | Chief Minister, Gujarat 2016-present |
| 9 | Shri.Shiv Charan Mathur | Municipal Board Chairman 1956-57 | Chief Minister, Rajasthan 1981-85; 1988-89 |
| 10. | Shri. Sikander Bhakt | Municipal Councillor 1952 | Union Cabinet Minister 2002-2004 |
| 11. | Shri. V. Muraleedharan | Taluk President 1978 | Union Cabinet Minister |
| 12. | Shri. Digvijay Singh | Nagar Palika President 1969-1971 | Chief Minister, Madhya Pradesh 1993-2003 |
| 13. | Shri. Shanta Kumar | Gram Panchayat Member 1963 | Chief Minister, Himachal Pradesh 1977-80, 1990-92 |
| 14. | Shri. Binodanand Jha | Municipal Member 1924-27 | Chief Minister, Bihar 1961-63 |
| 15. | Shri. Kailash Vijayvargia | Municipal Corporator 1983-1988 | Chief Minister, Madhya Pradesh 2013-2016 |
| 16. | Shri. Prakash Singh Badal | Village Sarpanch 1947 | Chief Minister, Punjab & Union Cabinet Minister 1970-71, 1977-80, 1997-2002, 2007-17 |
| 17. | Shri. Beant Singh | Village Sarpanch 1959 | Chief Minister, Punjab 1992-95 |

Leaders who emerged from the grassroots post-independence/pre-1991:

| S.No | Name | Local Leadership | State and National Leadership |
|---|---|---|---|
| 18. | Shri. Sudhakar Rao Naik | Village Sarpanch | Chief Minister, Maharashtra & Governor 1994-1995 |
| 19. | Shri. Manohar Joshi | Mumbai Mayor 1976-1977 | Chief Minister, Maharashtra & Lok Sabha Speaker 1995-1999 |
| 20. | Shri. Narayan Rane | Municipal Councillor | Chief Minister, Maharashtra 1999 |
| 21. | Shri.VilasRao Deshmukh | Village Sarpanch 1974-1976 | Chief Minister, Maharashtra & Union Cabinet Minister 1999-2003, 2004-2008 |
| 22 | Shri. Harish Rawat | Gram Pradhan 1972 | Chief Minister, Uttarakhand & Union Cabinet Minister 2014-17 |
| 23. | Shri. Bhajan Lal | Village Sarpanch | Chief Minister, Haryana & Union Cabinet Minister 1979-85, 1991-96 |
| 24. | Shri. K. Vijayabhaskar Reddy | Zilla Parishad Chairman | Chief Minister, Andhra Pradesh & Union Cabinet Minister 1982-83,1992-94 |
| 25. | Shri. H.K.L. Bhagat | Delhi Mayor | Union Cabinet Minister |
| 26. | Shri. Chagan Bhujbal | Mumbai Mayor | Deputy Chief Minister, Maharashtra 2008-2010 |
| 27. | Shri. S.K. Patil | Mumbai Mayor 1949-1952 | Union Cabinet Minister |

జోడించాలి. దీనివల్ల పాలనలో కొత్తదనం, ప్రగతిశీల ఆలోచనాధోరణి పెరుగుతాయని స్వాతి రామనాథన్ వివరించారు.

**రమేష్ రామనాథన్**

రకరకాల రంగాలు, భౌగోళిక విస్తీర్ణం, ఆర్థిక, రాజకీయ శక్తుల మధ్య నగరాల్లో సమస్యలు సంక్లిష్టంగా తయారవుతున్నాయి. ఈ సంక్లిష్టతల మధ్య ప్రజలకిచ్చిన హామీలు పక్కదోవ పట్టకుండా సక్రమంగా ఎవరు నెరవేర్చాలి?.. రాజకీయ, పాలనా యంత్రాంగాల్లోని వారే నెరవేర్చాలి! కానీ వారిలో కొద్దిమందికి మాత్రమే ఆ రకమైన సామర్థ్యం, సదుద్దేశం, నైపుణ్యాలు ఉన్నాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో 20-22% మందికి మాత్రమే సామర్థ్యం, పనికొచ్చే ఆలోచనాతీరు ఉండగా.. వీరికి పూర్తి భిన్నంగా ప్రతికూల ప్రయత్నాలు చేసేవాళ్లు కూడా అంతే సంఖ్యలో పొంచి ఉంటున్నారు. ఇక మిగిలినవారంతా.. ఎవరు అధికారంలో ఉంటే వారికి మోకరిల్లుతున్నారు. వీరి వైఫల్యం పౌరులుగా మనందర్నీ విఫలం చేస్తోంది. రాజకీయ, పాలనా రంగాల్లో సరైన వారికి మద్దతుగా నిలబడటంలో మన వైఫల్యం కూడా పరిపాలనను, వ్యవస్థల నిర్వ హణను దిగజారుస్తోంది.

నగర పాలనలో సమస్యల్ని పరిష్కరించకుండా మన క్రియాశీల ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ వ్యవస్థని నిరోధిస్తున్నదేమిటి?.. ఒకటి, యధాతథ స్థితి అనేకమందికి లాభదాయకంగా ఉంది. రెండు, నగరాల్లోని సంక్షోభం పైకి పెద్దగా కనిపించకుండా నిశ్శబ్దంగా ఉంది. ప్రధానంగా ఈ కారణాల వల్ల.. నగరాల్లో సమస్యలకు రాజకీయ చర్చల్లో స్థానం, రాజకీయ ప్రాధాన్యత కొరవడుతున్నాయి.

కానీ పౌరుల నిత్యజీవితాలు బాగుపడాలంటే.. ఆ యధాతథ స్థితిని మార్చటం తప్ప మార్గం లేదు. మనముండే చోట ఏ సమస్యకైనా పరిష్కారం స్థానిక ప్రభుత్వాలు వేగంగా స్పందించటం నుంచే వస్తుందిగానీ, ఢిల్లీ నుంచి జారీ చేసే హుకుంల ద్వారా కాదు. మనం చర్చను కొనసాగిస్తూ ఉంటేనే, మన రాజకీయ నాయకుల డిమాండ్లు మారితేనే, వ్యవస్థ స్పందించటం మొదలవుతుందని రమేష్ రామనాథన్ స్పష్టం చేశారు.

**శ్రీకాంత్ విశ్వనాథన్**

ఏదో బతుకుతున్నామన్నట్లు కాకుండా.. మన జీవితాల్లో సంతృప్తికరమైన మెరుగు దల, నాణ్యత కనిపిం చాలంటే, మన నగరాల్లో వ్యవస్థల్ని మెరుగు పరచు కోవాల్సిందే. ఇందుకోసం (1) పట్టణీకరణ ప్రణాళిక, ఆకృతి (2) సామర్థ్యం, వనరులు (3) ప్రత్యక్ష ఎన్నిక, సాధికారత గల ప్రాతినిధ్యం (4) పారద ర్శకత, జవాబుదారీతనం, పౌర భాగస్వామ్యం.. అవసరం. నగర వ్యవస్థలు ఎదుగూబొదుగూ లేకుండా యధాతథ స్థితిలోనే కొనసాగటం తీవ్ర నష్టదాయక పర్యవసానాలకు దారితీస్తుంది. భూ వనరు, ప్రజలకందించే సేవలపై అదనపు భారం పడి జీవన నాణ్యత క్షీణిస్తుంది, సామాజిక సంక్షోభం విస్తరిస్తుంటుంది.

1. **ప్రణాళిక, డిజైనింగ్:** 1991లో ఆర్థిక సరళీకరణ తర్వాత కేవలం మూడు నగరాలు మాత్రమే పట్టణ, గ్రామీణ ప్రణాళికా చట్టాన్ని సవరించాయి. దీనర్థం మిగిలిన నగరాల్లో అమల్లో ఉన్నవి కాలం చెల్లినవని. ప్రజలకందించే వివిధ రకాల సౌకర్యాలకు ప్రామాణిక డిజైన్లంటూ ఇప్పటికీ ఇండియాలో చాలామేర లేవు. రోడ్లు, ఇతర అవసరాలకు ఒక ఉమ్మడి డిజైన్‌ను ఇండియా క్రోడీకరించలేకపోయింది.
2. **సామర్థ్యం, వనరులు:** చాలా మునిసిపాలిటీల ఆర్థిక సుస్థిరత ఒడిదుడుకులమయంగా ఉంది. ఆయా పురపాలకాల ఆర్థిక జవాబుదారీ పద్ధతులు, ప్రక్రియలు లోపభూయిష్టంగా ఉన్నాయి. తమ సొంత ఆదాయంలో 35% మేర మాత్రమే వసూలు చేసుకోగలుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మహానగరాలు ఆదాయంలో 67% సమకూర్చుకుంటున్నాయి. దీనివల్ల అవి స్వయంసమృద్ధంగా ఉన్నాయి. మన వద్ద ఆదాయ వసూళ్లు, డబ్బు వ్యయంలో భారీ లొసుగులున్నాయి. ఈ కంతల్ని వేగంగా పూడ్చాలి.
3. **ప్రత్యక్ష ఎన్నిక, సాధికారత గల ప్రాతినిధ్యం:** ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ప్రతినిధులు ఎన్నికవటంతోపాటు వారికి నిధులు, విధులు, అధికారాలతో సాధికారత కల్పించటానికి తగిన దిద్దుబాట్లను త్వరితగతిన చేయాలి.
4. **పారదర్శకత, జవాబుదారీతనం, పౌర భాగస్వామ్యం:** ప్రజల భాగస్వామ్యమున్న వార్డు కమిటీలు, ఏరియా సభలు లేకపోవటంతో పౌరులకు నగర నిర్ణయాధికారంలో తగిన

SEP 2020 pages:SEP 2020 pages.qxd 9/8/2020 2:26 PM Page 32



Leaders who emerged from the grassroots post 74th amendment in 1992:

| No. | Name | Local Leadership | State and National Leadership |
|---|---|---|---|
| 1. | Shri. Devendra Fadnavis | Nagpur Mayor 1997 - 2001 | Chief Minister, Maharashtra 2014 - 2019 |
| 2. | Shri. M K. Stalin* | Chennai Mayor 1996-2002 | Deputy Chief Minister, Tamil Nadu 2009-2011 |
| 3. | Smt. Rita Bahuguna Joshi* | Allahabad Mayor 1995-2000 | Uttar Pradesh Minister and Member of Parliament 2012-2019 |
| 4. | Shri. Dinesh Sharma | Lucknow Mayor 2006-17 | Deputy Chief Minister, Uttar Pradesh 2017-present |

భాగస్వామ్యం లభించటం లేదు. చట్టాలను పారదర్శకంగా ప్రజల ముందుంచే పని సక్రమంగా జరగటం లేదని శ్రీకాంత్ విశ్వనాథన్ తెలిపారు.

**డాక్టర్ జునైద్ కమాల్ అహ్మద్**

రాజకీయ ఆర్థిక కోణంతోపాటు మార్పునకు దోహదం చేసే మరో ప్రధాన కోణమైన భారతదేశ ఫెడరలిజంపై కూడా చర్చ జరగాలి. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలోపేతమవుతూ పరిణతి చెందాలి. పట్టణ ప్రాంతాల్లో సంస్కరణలు కేంద్రం పెత్తనం చేస్తే జరగవు. జేఎన్ఎన్‌యూఆర్ఎం వైఫల్యం, స్మార్ట్ నగరాలు తదితర కార్యక్రమాలు ఇందుకు నిదర్శనం. రాజకీయ ఆర్థిక అంశాలు, ఫెడరలిజం పాత్ర గురించిన విశ్లేషణలు పట్టణ ప్రాంతాల్లో మరింత ఎక్కువగా జరగాలి. నగరాల్లో కేంద్ర ప్రాయోజిత పథకాలను భారత ప్రభుత్వం ఆపేయాలి. అవి లక్ష్యాలకు వ్యతిరేకమైన ఫలితాలనిస్తున్నాయి.

నగర స్థానిక ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే భాగస్వామ్యం మీదే ప్రజారోగ్య సంరక్షణ పటిష్టత కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి కొవిడ్ నేపథ్యంలో పురపాలనపై మరింత లోతుగా, సమగ్రంగా అధ్యయనం అవసరం. ఘనవ్యర్థాల నిర్వహణ, తాగునీరు, రోడ్ల అథారిటీ వంటి వాటిని ప్రైవేటీకరించటం వల్ల మూలధన మార్కెట్ల నుంచి రుణ సేకరణకు, యూజర్ ఛార్జీల ఎత్తివేతకు వీలుకలుగుతుంది. తద్వారా ప్రజలకందే సేవల్లో గుణాత్మక సానుకూల మార్పు సాధ్యమవుతుంది.

నగర పాలన, ప్రజారోగ్యం, సామాజిక భద్రత, పౌర సేవల్లో సరైన మార్పులకు తల్లి వేరు ఫెడరలిజం అయినందున.. సమాఖ్య వ్యవస్థను ఎలా బలోపేతం చేయటం అన్న ప్రశ్నను విస్తృతంగా చర్చించాలని డాక్టర్ అహ్మద్ సూచించారు.

**యామిని అయ్యర్**

వికేంద్రీకరణ, స్థానిక ప్రభుత్వాల స్థాయి వరకు మూడంచెల ఫెడరలిజం అంశాలపై రాజకీయ ఏకాభిప్రాయాన్ని సాధించటం, ఆ తర్వాత అవి వేగంగా కార్యరూపం దాల్చేలా చేయటం.. ఇదే నగరీకరణ సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి ఇప్పుడు భారతదేశం చేయాల్సిన అసలైన పని.

స్థానిక నాయకత్వం ఎదగటానికి తగిన వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాన్ని వాటంతటవి చేయటానికి ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలు సుముఖంగా లేవు. నాయకత్వాన్ని తయారుచేసే పాఠశాలలు స్థానిక ప్రభుత్వాలు.. అని రాజకీయ పార్టీలు గుర్తించనంత వరకు మనం సంస్కరణను తేవటం కష్టం. జీఎస్టీ అంశంలోలా కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించే వ్యవస్థ మనకుంది. కానీ అదే తరహాలో రాష్ట్ర

| Table 1: Devolution from Telangana State Government to Local Governments | | |
|---|---|---|
| Components | RE 18-19 (in Crore) | BE 2019-20 (in Crore) |
| Total Telangana Budget | 174454 | 146492 |
| Telangana's Tax Revenue | 73752 | 69329 |
| Telangana's Revenue (Tax + Own Non-Tax) | 82726 | 85204 |
| State Finance Commission (FC) transfers | 621.47 | 521.73 |
| 14th Finance Commission (FC) transfers | 772.73 | 1036.98 |
| State FC transfer as % of Telangana Tax Revenue | 0.84% | 0.75% |
| Per capita State FC transfer (in Rs.) | 457 | 384 |
| Per Capita Union FC transfer (in Rs.) | 568 | 763 |

*Source: Telangana State Finance portal*

ప్రభుత్వంతో స్థానిక ప్రభుత్వాలు చర్చించే వ్యవస్థ లేదు. వనరుల పంపిణీ పద్ధతి బ్రహ్మపదార్థంలా ఉండటం, పారదర్శకత కొరవడటం వల్ల పురపాలన నిధుల తీరుతెన్నులను తెలుసుకోవటం కష్టంగా ఉంది. దీంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వాల ముందు నిర్దుష్టమైన పద్ధతిలో ప్రతిపాదనలుంచి నిధులను అడగలేకపోతున్నారు.

పట్టణీకరణ చాలామేర బాగా చిన్న పట్టణాలలోనే జరుగుతోంది. ఈ పట్టణాలు గ్రామ పంచాయతీల పాలనలోనే ఉన్నాయి. ప్రాంతీయ పాలనను భిన్న కోణంలో ఆలోచించి రీడిజైన్ చేసుకోవటానికి ఇదో అవకాశం. ఏళ్ల తరబడి అనుభవాల నుంచి నేర్చుకోవటం, నిధుల బదిలీ, పన్నుల్లో సంస్కరణలు.. కొత్త సవాళ్లను ఎదుర్కోవటానికి కావలసినవివి. జీఎస్టీలో కొంత వాటాను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వాలి. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యం తక్షణం దృష్టి పెట్టాల్సిన అతి ముఖ్యమైన సమస్యగా యామిని అయ్యర్ చెప్పారు.

**ముగింపు**

నగరాలు భారతదేశంలో ఆర్థిక వృద్ధికి మూలస్తంభాలు. కొవిడ్ సంక్షోభం ప్రజారోగ్యం, పౌర సేవలు, సామాజిక భద్రత తదితర అంశాలకు సంబంధించి స్థానిక ప్రభుత్వాల విధి, విధానాల్లో సంస్కరణలకు అనేక అవకాశాల్ని అందిస్తోంది. నగరాలను మెరుగ్గా నిర్వహించటానికి సాధికారత గల స్థానిక ప్రభుత్వాల వ్యవస్థ ఎంతో ముఖ్యం. నిర్దిష్ట బాధ్యతలు, కాలపరిమితితో నగర మేయర్లకు స్వతంత్ర ప్రతిపత్తినివ్వటం, స్థానిక ప్రభుత్వాలకు హేతుబద్ధ వాటా నిధుల్ని విధిగా కేటాయించటం, పటిష్ఠమైన జవాబుదారీ వ్యవస్థ ఇందులో భాగం. ఈ సంస్కరణలు ఎంతో అవసరమైనవి, ఆచరణసాధ్యమైనవీ.

నగరాలను మెరుగుపరిచే క్రమంలో రాజకీయ ఆర్థిక తీరుతెన్నుల్ని అర్థం చేసుకోవటంతోపాటు వివిధ అభిప్రాయాలకు చోటు కల్పించాలి. పట్టణ భారతంలో సంస్కరణకు కావలసిన వనరులన్నీ ఉన్నాయి. ప్రతిభాపాటవాలు, డబ్బు, వనరులను సమకూర్చగల శక్తి ఉన్నాయి, తాము కడుతున్న పన్నులకు తగ్గ సేవలు అందటం లేదన్న చైతన్యం ట్యాక్స్‌పేయర్లలో ఉంది. రాజకీయ వ్యవస్థ గనక స్థానిక ప్రభుత్వాలకు కొద్దిపాటి అధికారాన్నిస్తే, భారతదేశ అభివృద్ధి పథాన్ని అవి కొత్త పుంతలు తొక్కిస్తాయి. "ఆలోచన, నిబద్ధత గల ఓ చిన్న పౌర బృందం ప్రపంచాన్ని మార్చగలదు" అని వెబినార్ ముగింపులో మార్గరెట్ మీడ్‌ను ఉటంకిస్తూ జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

SEP 2020 cover:SEP 2020 cover.qxd 9/8/2020 2:25 PM Page 3


# పార్టీలకతీతమైన గొప్ప నేత ప్రణబ్

## ..: జేపీ ఘననివాళి :..



ప్రణబ్ ముఖర్జీ మృతి మన ప్రజాజీవితానికి పెద్ద లోటని ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్‌డీఆర్), లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. దేశానికి గత 50 ఏళ్లలో చిత్తశుద్ధితో, పార్టీలకతీతంగా, ముళ్లబాటలో కూడా సేవలందించిన గొప్ప నాయకులలో ప్రణబ్ ఒకరన్నారు.

"మన దేశానికి స్వతంత్రానంతరం వచ్చిన నాయకుల్లో, ముఖ్యంగా ప్రభుత్వంలో సేవలు అందించినవారిలో, ఎప్పుడు ఏ పదవిలో ఉన్నా కూడా పొద్దుట్నుంచి, రాత్రిదాకా ఏ అలసట లేకుండా, వయసుతో నిమిత్తం లేకుండా, ఎన్ని రకాల అంశాలున్నా క్షుణ్ణంగా అధ్యయనం చేసి, లోతుగా పరిశీలన చేసి, దేశ సంక్షేమం, ప్రజల సంక్షేమం తప్పకుండా పార్టీలకతీతంగా పనిచేసిన వ్యక్తి ప్రణబ్ ముఖర్జీ. ఆయన నడిచే ఎన్‌సైక్లోపిడియా. వివిధ ప్రజాహిత అంశాలపై ఆయనతో వ్యక్తిగతంగా సమావేశమైనప్పుడు, జుగల్‌బందీలా ఉండేది. మనం ఒక మాట చెబుతుండగానే, వాక్యం పూర్తి చేయకుండానే ఆయన అందుకునేవారు. స్వతంత్ర భారత రాజకీయ చరిత్ర గురించి ఆయనకున్న స్పష్టమైన అవగాహన చాలా తక్కువమందికి మాత్రమే ఉంది. నిద్రలో కూడా గడగడా చెప్పేయగలరు. ఆయన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడే అయినప్పటికీ పార్టీలకతీతంగా అందరినీ కలిపే నడవడి ఉన్నది. 2004లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి అయినప్పటికీ పాలనలో చక్రం తిప్పించి చాలావరకు ప్రణబ్ ముఖర్జీయే. కీలక అంశాలపై పదుల సంఖ్యలో మంత్రివర్గ ఉపసంఘాలకు ప్రణబ్ సారథ్యం వహించారు. మరో కొత్త ఉపసంఘం వేయబోకండి మహాప్రభో, ప్రణబ్ గారి మీద భారం పడుతుంది అని నేను ప్రధానితో ఛలోక్తిగా అనేవాణ్ణి. ఎవరు చెప్పినా అందరి సూచనలనూ ఆహ్వానించేవారు, ఆలకించేవారు, వీలైనంత వరకు ఆచరణలో పెట్టే ప్రయత్నం చేసేవారు. ఒకరకంగా ఆయన ఇందిరాగాంధీ హయాంలోని లైసెన్స్ రాజ్ నుంచి వచ్చారు. 1990ల తర్వాత ఆర్థిక సంస్కరణలకు క్రమంగా అలవాటుపడినా, వాటిని పూర్తిగా అమల్లోకి తేలేకపోయారు. ఆ ఒక్క రంగాన్ని మినహాయిస్తే, మిగిలినవాటిల్లో ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. సమస్యల్ని 360 డిగ్రీల్లో, సంపూర్ణంగా చూసి రాష్ట్రాలు, మతాలు, కులాలు, ప్రాంతాలకతీతంగా అందరి ప్రయోజనాలను పరిరక్షించేలా కాపాడే ప్రయత్నం చేశారు. మన దేశ అదృష్టమేమంటే, ఎంతో భిన్నత్వం, ఎన్నో సంక్లిష్టతలు ఉన్న దేశంలో అందరి ప్రయోజనాలనూ కాపాడే ప్రయత్నం స్వతంత్రానికి ముందు జరిగింది, స్వతంత్రానంతరం కూడా జరిగింది. ఆ కోవకు చెందిన నేత ప్రణబ్. అందుకే ఆయన్ను పార్టీలకతీతంగా గౌరవిస్తారు. జయప్రకాష్ గారూ! రెండు సార్లు ఓడిపోయాను.. రెండు సార్లు గెలవాలని పోటీ చేస్తున్నాను, లేకుంటే ఇక ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రభుత్వాన్ని వదిలి రాష్ట్రపతి అవ్వాలనే కోర్కె ఉన్నది అని 2009లో చెప్పారు. లోక్‌సత్తాకు అసెంబ్లీలో ఒకే సీటు ఉన్నా 2012లో రాష్ట్రపతి అభ్యర్థిగా స్వయంగా ఫోన్ చేసి నన్ను ఓటు వేయమని కోరారు. లోతైన సామర్థ్యం, వినేతత్వం, ఇతరులు చెప్పేదాంట్లో పస ఉంటే స్పందించే తత్వం, స్పాంజిలా గ్రహించే శక్తి, అందరి ప్రయోజనాలనూ కాపాడే విజ్ఞత, పార్టీలో గొప్ప నాయకుడిగా ఎదగటమే కాకుండా దేశంలోని అన్ని పార్టీలలోనూ పలుకుబడి కలిగిఉండటం వల్ల పదవులు ఆయన్ను వెతుక్కుంటూ వచ్చాయి. ఏ స్థాయిలో ఉన్నా వినమ్రంగా ఉండేవారు. మన్మోహన్ సింగ్ తన వద్ద ఆర్థిక కార్యదర్శిగా చేసినా, తనకు యూపీయే ప్రభుత్వంలో తిరుగులేని పలుకుబడి ఉన్నా కూడా ప్రధాని పదవి హుందాతనాన్ని కాపాడుతూ మన్మోహన్‌కు అపార గౌరవాన్నిచ్చేవారు. లోపాలున్నా కూడా న్యాయవ్యవస్థను కించపరచకూడదని, రాజ్యాంగాన్ని, వ్యవస్థల్ని పరిరక్షించాలనేవారు. అధికార వికేంద్రీకరణను ఎంతగానో కోరుకునేవారు. అందుకే స్థానిక సంఘాలకు ప్రత్యేక కేటాయింపులుండాలని ఆర్థిక సంఘాలకు చెప్పేవారు. స్థానిక ప్రభుత్వాలకు 33% నిధులివ్వాలని 14వ ఆర్థిక సంఘానికి నేను లిఖితపూర్వక విజ్ఞాపననిచ్చినప్పుడు ప్రత్యేకించి ప్రణబ్‌తో సమావేశమయ్యాను. బయటకు కొన్ని విషయాల్ని ఉపన్యాసాలు ఇవ్వకపోయినా, ఆయన పరిష్కారంలో భాగంగా వ్యవహరించేవారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్, వాజ్‌పేయి, ప్రణబ్ ముఖర్జీ లాంటివారు ఏ పార్టీలో ఉన్నా పార్టీలు, సొంత రాష్ట్రాల కన్నా దేశ, ప్రజా ప్రయోజనాలు, వ్యవస్థల పరిరక్షణ, రేపటి జనజీవితం ముఖ్యంగా వ్యవహరించారు. ఎలాగోలా గెలిచి అధికారంలోకి రావటమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రస్తుత రాజకీయ నాయకులు కాలగర్భంలో కలిసిపోకుండా, పదికాలాలు నిలిచి ఉండాలంటే.. ప్రణబ్ లాంటి వారి నుంచి నేర్చుకోవాలి. అధికారంలో ఉంటే పొంగిపోకుండా, లేకుంటే కుంగిపోకుండా.. ప్రజాజీవితాన్ని, రాజకీయాన్ని ఉమ్మడి లక్ష్యాల సాధనకు మార్గంగా ఉపయోగించుకోవాలి" అని ప్రణబ్‌కు ఘననివాళులర్పిస్తూ జేపీ అన్నారు.



SEP 2020 cover:SEP 2020 cover.qxd 9/8/2020 2:25 PM Page 4

RNI. Regd No. 69976/98 Postal Reg. No. HD-913/2018-2020 Published on 10th September, 2020 Posting Date 15 &16th of every month

# పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించటం భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న మరో పెద్దసంక్షోభం



"రాజకీయ పార్టీలు సమాజాన్ని ప్రతిబింబించాలి. సమాజంలోని సమస్యలకు హేతుబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా, అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేస్తూ సృజనాత్మక పరిష్కారాల్ని అందిస్తుండాలి. పరిష్కారాలతో నాయకత్వం వహించేందుకు ముందుకొచ్చే సాధారణ పౌరులకు, యువతకు వేదికలుగా ఉండాలి. వారిలో సమర్థులు, నిజాయతీపరులు వేగంగా ఎదిగే అవకాశాల్ని కల్పించాలి. ఈ పని చేయకుండా నరేంద్ర మోదీ మీద మొహంమొత్తితే జనం మాకు కాక ఇంకెవరికి ఓటు వేస్తారు అనుకోవటం వల్లే కాంగ్రెస్ పార్టీ క్షీణత వేగం పుంజుకుంది. బీజేపీ సిద్ధాంతం మంచిదా, చెడ్డదా, అందులో కాలపరీక్షకు నిలిచేదెంత అన్న సంగతిని అలా ఉంచితే.. సంస్థాగతంగా ఒకప్పుడు కాంగ్రెస్‌కు భిన్నమైన రాజకీయాన్ని చేసిన ఆ పార్టీ కూడా ఈవేళ కాంగ్రెస్‌లోని అవలక్షణాలను పుణికిపుచ్చుకుంటోంది. ప్రస్తుతం బీజేపీ మొత్తం ఒకరిద్దరు వ్యక్తుల చుట్టూనే తిరుగుతోంది. పైవారు చెప్పిందే పార్లమెంటులో, రాష్ట్రాల్లో, దిగువస్థాయిలోని నాయకత్వం శిరసావహించాల్సి వస్తోంది. దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ అవలక్షణాల్ని ఇప్పటికే పుణికిపుచ్చుకున్నాయి. ఏతావాతా, రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించటం ఇప్పుడు భారత ప్రజాస్వామ్యంలో పెద్దసంక్షోభంగా తయారైంది. పాలనలో ప్రచారానికి ఉపయోగపడే తాత్కాలిక తాయిలాల్ని అమలు చేయటం, ఎన్నికల్లో ప్రలోభపెట్టో, రెచ్చగొట్టో, కొనుగోలు చేసో గెలవటం తప్ప.. సమాజానికి – రాజకీయ పార్టీలకు మధ్య సంబంధం తెగిపోయింది. ఈ పరిస్థితిని మార్చటానికి రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలూ ముందుకు రాకపోతే, ఈవేళ కాంగ్రెస్‌కు పట్టిన పరిస్థితే రేపు బీజేపీకి, ప్రాంతీయ పార్టీలకు కూడా రావచ్చు. అందుకే రాజకీయ పార్టీల్ని వికేంద్రీకరించాలి. స్థానిక ప్రభుత్వాలకు నిధులు, అధికారాలతో సాధికారతనివ్వాలి. అప్పుడు ప్రజల నుంచి నాయకత్వం ఎదుగుతుంది. దీంతోపాటు ఎన్నికల సంస్కరణలను కూడా తీసుకొచ్చి ముఖ్యమంత్రుల ప్రత్యక్ష ఎన్నిక, దామాషా పద్ధతిని తీసుకొస్తే వంశపారంపర్య, సంపన్న, నిరంకుశ నేతలతో యాంత్రికంగా మారిన పార్టీలు మళ్లీ సృజనాత్మక యువ నాయకులతో జవజీవాల్ని సంతరించుకుంటాయి. తమ భవిష్యత్ మనుగడ కోసమైనా నాయకులు పార్టీల్ని ప్రజాస్వామీకరించాలి, దేశ ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయాలి"

**డాక్టర్ జయప్రకాష్ నారాయణ్,**

**ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఎఫ్‌డీఆర్), లోక్‌సత్తా వ్యవస్థాపకులు**

**BOOK POST**

**PRINT MATTER**

*If undelivered please return to:*

*LOKSATTA UDYAMA SAMSTHA,*
*Tulips Apartments, 6-3-655,*
*Flat.No. 407,*
*Behind civil supplies office,*
*Somajiguda,*
*Hyderabad - 500 082*

Edited, Printed and Published by Dr. Jayaprakash Narayan, National Coordinator, Loksatta for and behalf of Foundation for Democratic Reforms, Tulips Apartments, 6-3-655, Flat.No. 407, Behind civil supplies office, Somajiguda, Hyderabad - 500 082. Printed at Kala Jyothi Process Pvt Ltd, 1-1-60/5, RTC "X" Roads, Hyderabad 500 020